ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

17-4-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 75 పేజీలు: 10+4 వెల: 6.50


4 నెలల్లోనే 85 వేల వీసాలు జారీచేసిన చైనా!

5లో

వక్ఫ్‌చట్టంపై దాఖలయిన పిటిషన్ల విచారణ షురూ!

# 15% ఆర్థిక వృద్ధి లక్ష్యం

## 'సుప్రీం' చీఫ్‌జస్టిస్‌గా బిఆర్ గవాయి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి దేశ అత్యున్నత న్యాయస్థానానికి ప్రధాన న్యాయమూర్తిగా నియమితులవుతున్నారు. ప్రస్తుత న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా పదవీకాలం వచ్చేనెల 13వ తేదీతో పూర్తి కావస్తుండటంతో బిఆర్‌గవాయిపేరును ఖన్నా ప్రభుత్వానికి సిఫారసుచేసారు. దీనితో దేశ అత్యున్నత న్యాయస్థానానికి రెండవ దళిత ప్రధాన న్యాయమూర్తిగా గవాయి నియమితులవుతున్నారు. 1960 నవంబరు 24వ తేదీ జన్మించిన జస్టిస్ గవాయి కాంగ్రెస్ పార్టీతో అనుబంధం ఉన్న కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి రామకృష్ణ సూర్యభాన్ గవాయి అంబేద్కర్ భావజాలం ఉన్న రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు. మహారాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేసారు. 1964 నుంచి 1998వరకూ కూడా ఆయన ఆర్‌పిఐనుంచి లోక్‌సభకు అమ్రావతి నియోజకవర్గంనుంచి ఎన్నికయ్యారు.

బీహార్, సిక్కిం, కేరళ రాష్ట్రాల గవర్నర్‌గా కూడా పనిచేసారు. 2011లో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యుపిఎ అధికారంలోకి వచ్చింది. ఆయన సోదరుడు డాక్టర్ రాజేంద్ర గవాయి కూడా 2009లో రామ్‌దాస్ అథవాలేతో కలిసి పనిచేసారు. అయితే ఇద్దరిమధ్య తేడాలు రావడంతో గవాయి కూటమి ఒకటి తెరపైకి వచ్చింది. కాంగ్రెస్‌తో పొత్తులు కుదుర్చుకుంది. ఇక జస్టిస్ గవాయి పరంగాచూస్తే 1985లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. మహారాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వ ప్లీడర్‌గా కూడా పనిచేసారు. 2003 నవంబరు 14వ తేదీ బాంబే హైకోర్టు జడ్జిగా నియమితులయ్యారు. 16 ఏళ్లపాటు జడ్జిగా పనిచేసిన తర్వాత సుప్రీం కోర్టుకు పదోన్నతి పొందారు. ఆయన పేరును ఆనాటి సిజెఐ రంజన్ గగోయ్ ఆధ్వర్యంలోని కొల్లిజియం 2019లో ప్రతిపాదించారు. ఇపుడు కొత్తగా సిజెఐగా బాధ్యతలు స్వీకరించే గవాయి మే 14నుంచి 2025 నవంబరు 24వరకూ మాత్రమే పని >>2

### • 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్‌తో సిఎం చంద్రబాబు భేటీ • రాష్ట్రాభివృద్ధి కోసం కొత్తగా 19 పాలసీలు • రాష్ట్ర స్థితిగతులపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్



**విజయవాడ, ఏప్రిల్ 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం 15శాతం గ్రోత్‌రేట్ లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వం 10 నెలలుగా తీసుకున్న చర్యలు, అమలు చేసిన విధానాల ద్వారా మెరుగైన ఫలితాలు సాధించామని సిఎం అన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయని... దృఢమైన నిర్ణయాలతో, ఉత్తమ పాలసీలతో పాలన సాగిస్తూ సమస్యలను అధిగమిస్తున్నామని సిఎం అన్నారు. రాజధాని లేకపోవడం వల్ల రెవెన్యూ జనరేషన్‌కు అనేక సమస్యలు ఉన్నాయని సిఎం వివరించారు. ఈ కారణంగానే ప్రజల భాగస్వామ్యంతో ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం చేపట్టామని రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

2019 తరువాత నాటి ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా రాష్ట్ర ప్రజలకు, ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టాన్ని సీఎం వివరించారు. గత 10 నెలల కాలంలో చేపట్టిన కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు ప్రజెంటేషన్ ద్వారా సిఎం వివరించారు. గత 5 ఏళ్ల కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం అందించాలని కోరిన సిఎం..రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితులు దృష్ట్యా కేంద్రం కేటాయింపులు జరిపేలా సిఫారసులు చేయాలని విన్నవించారు. నేను ప్రస్తుతం నాలుగవ సారి సిఎంగా ఉన్నాను. కానీ ఇన్ని సవాళ్లు, ఇన్ని ఆర్థిక కష్టాలు ఎప్పుడూ చూడలేదు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అరాచకత్వానికి రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. అప్పుల కోసం గత ప్రభుత్వం తహసీల్దార్ ఆఫీస్‌లు కూడా తాకట్టు పెట్టింది. 25 ఏళ్లకు మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టింది. ఇలాంటి సమస్యల నుంచి బయటకు వచ్చి రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు గట్టి సంకల్పంతో పనిచేస్తున్నాం.

సంక్షేమ, అభివృద్ధి బ్యాలెన్స్ చేసుకుంటూ, సుపరిపాలన అందిస్తున్నాం. ఇలాంటి సమయంలో...ఈ రోజు మేం నిలబడేందుకు, ముందుకు వెళ్లేందుకు మీరు సాయం చేస్తే...రేపు పుంజుకుని మాకున్న బలంద్వారా అనూహ్య విజయాలు సాధిస్తాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడంలో మా వంతు పాత్ర పోషిస్తాం. తద్వారా దేశ నిర్మాణంలో ముఖ్యమైన రాష్ట్రంగా నిలుస్తాం. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు, ఉద్యోగ కల్పనకు అవసరమైన పెట్టుబడులు సాధించేందుకు మేం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. జాబ్ ఫస్ట్ అనే నినాదంతో స్పీడ్ ఆఫ్ >>2

## మెగా సిటీగా అమరావతి

### గుంటూరు, మంగళగిరి, తాడేపల్లి, విజయవాడ విలీనం



**విజయవాడ,ఏప్రిల్16,ప్రభాతవార్తప్రతినిధి:** భవిష్యత్తులో అమరావతి, గుంటూరు, మంగళగిరి, తాడేపల్లి, విజయవాడ అన్నీ కలిపి మెగాసిటీగా సిఎం చంద్రబాబు మాస్టర్ ప్లాన్ రూపొందించారని పురపాలక శాఖమంత్రి పి. నారాయణ వెల్లడించారు. మెగాసిటీకి ఒక అంతర్జాతీయ విమానాశ్రయం అవసరమన్నారు. దాని నిర్మాణానికి 5 వేల ఎకరాలు కావాలని, ఆ మేరకు భూమి పరిశీలించాలని చంద్రబాబు ఆదేశించినట్లు తెలిపారు. రాజధాని అమరావతిపై కొంతమంది లేనిపోని అపోహాలు సృష్టిస్తున్నారని మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి అనుమానాలు వద్దన్నారు. రైతుల భూముల ధర నిలవాలన్నా, పెరగాలన్నా స్మార్ట్ ఇండస్ట్రీస్ రావాలని చెప్పారు. విదేశాల నుంచి వచ్చి పరిశ్రమలు పెట్టాలంటే ఫ్లైట్ కనెక్టివిటి ఉండాలని, అందుకే అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం కట్టాలనేది సిఎం చంద్రబాబు ఆలోచన అని తెలిపారు. స్మార్ట్ ఇండస్ట్రీస్ వస్తేనే యువతకు ఉద్యోగాలు వస్తాయి, >>2

## దోచుకున్న సొమ్ముతో సినిమా

### లిక్కర్ స్కాంలో సిట్ దర్యాప్తు

**విజయవాడ,ఏప్రిల్16,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వంలో మద్యం కుంభకోణంలో భారీగా నిధులు దుర్వినియోగమైనట్లు అభియోగాలున్నాయి. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ దర్యాప్తును ముమ్మరం చేసింది. కీలక నిందితునిగా ఉన్న కసిరెడ్డి రాజశేఖరరెడ్డిపై సిట్ విచారణలోను, ఆయన ఇళ్లపై జరిగిన దాడుల్లో పలు సంచలన విషయాలు వెల్లడవుతు >>2

## యేటా పెరుగుతున్న రెవెన్యూ లోటు

### పనగారియాతో సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ,ఏప్రిల్16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు రూ.77, 249 కోట్లు అవసరం కాగా... వరల్డ్ బ్యాంక్, హడ్కో, కేఎఫ్‌డబ్ల్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ ద్వారా ఫండింగ్ రూ.31,000 కోట్లు సమకూరాయి. ఇంకా కావాల్సిన నిధులు రూ.47,000 కోట్లు అవసరమని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.బుధవారం రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఫైనాన్స్ కమిషన్‌కు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌తో కలిసి స్వాగతంపలికారు. అనంతరం సచివాలయం మొదటి బ్లాక్‌లో ప్రభుత్వం >>2




# 15% ఆర్థిక వృద్ధి లక్ష్యం



16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ పనగారియాను సత్కరిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో డి.సిఎం పవన్

>> డూయింగ్ బిజినెస్ అనే విధానంతో మేం పని చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియా ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి. ఆయన దేశానికి చేస్తున్న సేవలు ఎంతో విలువైనవి. పనగారియా నీతి ఆయోగ్‌లో పని చేసిన సమయంలోనే పోలవరం ప్రాజెక్టును రాష్ట్రానికి అప్పగించారు. దేశంలో ఉన్న ఇతర జాతీయ ప్రాజెక్టుల పురోగతి మందగించడంతో పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలంటే రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాలని సిఫారసు చేశారు. వచ్చే పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి మీరు కూడా రావాలని కోరుతున్నాను" అని సిఎం అన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం వికసిత్ భారత్ వైపు ప్రయాణిస్తోంది. ఒకప్పుడు దేశ వృద్ధి రేటు చూసి ప్రపంచం హేళన చేసేది. కానీ నేడు ప్రపంచం గర్వించే స్థాయిలో భారత్ వృద్ధి సాధిస్తోంది. నేడు మనం ప్రపంచంలో 5వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నాం... 2028 నాటికి మూడవ స్థానానికి చేరుకుంటాం. 2047 నాటికి ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం అభివృద్ధి చెందుతాం. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు సాధిస్తున్న విజయాలు స్ఫూర్తివంతంగా ఉంటున్నాయి. సంస్కరణలు దేశ ముఖచిత్రాన్ని మార్చే ఫలితాలను ఇస్తున్నాయి. ఉమ్మడి ఎపిలో తెచ్చిన అనేక సంస్కరణలు అనేక మార్పులు తెచ్చాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఐటీని ప్రోత్సహించాం. మంచి ఫలితాలు వచ్చాయి. నేడు ఏఐ గురించి మాట్లాడుతున్నాం. జనాభా విషయంలో కూడా మేం ఒక పాలసీ తీసుకున్నాం. జనాభా నియంత్రణ నుంచి జనాభా నిర్వహణ వైపు ఆలోచిస్తున్నాం. ఇది భారత దేశానికి కీలకమైన దశ. అమృత్ కాల్ అని చెప్పాలి. దేశం అతి గొప్ప విజయాలు సాధించేలా ఫైనాన్స్ కమిషన్ కీలక భూమిక పోషించాలి అని కోరుకుంటున్నా" అని సిఎం అన్నారు. వివిధ అంశాలపై ఆర్థిక సంఘం తమ అభిప్రాయాలు చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ పై ఛైర్మన్ తో పాటు కమిషన్ సభ్యులు ప్రశంసలు తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకువెళ్లారా అని సీఎంను పనగరియా అడిగారు... ఇంకా లేదని, వచ్చే నెలలో ప్రధానితో భేటీ సందర్భంగా ఆయనకు ఈ ప్రాజెక్ట్‌పై వివరిస్తామని సిఎం తెలిపారు. ప్రభుత్వ సేవలకు కార్యాలయాలకు వెళ్లే అవసరం లేకుండా ప్రతి ఒక్కరూ వాట్సాప్ ద్వారా సేవలు పొందే పరిస్థితి తీసుకువస్తున్నామని రానున్న రోజుల్లో 1000 సేవలు అందిస్తామని సిఎం ఈ సందర్భంగా చెప్పారు. ఒక ముఖ్యమంత్రి స్వయంగా ఆర్థిక అంశాలపై ప్రజెంటేషన్ ఇవ్వడం తమను ఎంతో ఆశ్చర్య పరిచిందని, వృద్ధి గణాంకాలపై ఇంత లోతుగా విశ్లేషించడం, కేంద్ర సాయం పొందేందుకు చేస్తున్న ప్రయత్నాలను పనగారియా ప్రశంసించారు. మరోవైపు 30 ఏళ్ల క్రితం తాను హైదరాబాద్ వెళ్లిన నాటికి... నేటికీ ఎంతో అభివృద్ధి చెందిందని.. ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ వల్లే సాధ్యమైందని ఆర్థిక సంఘం సభ్యురాలు అన్నెజార్జ్ మాథ్యూ అన్నారు. అమరావతి కూడా అదే స్థాయిలో చంద్రబాబు అభివృద్ధి చేస్తారనే నమ్మకం ఉందన్నారు. 16వ ఆర్థిక సంఘానికి రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజంటేషన్ సమావేశంలో వివరించారు. ఎపి వృద్ధికి అనుకూలతలు గురించి వివరించారు. అతిపెద్ద తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ తూర్పు దేశాలకు గేట్‌వేగా ఉంది. 3 పారిశ్రామిక కారిడార్లు, విశాఖచెన్నయ్, చెన్నయ్-బెంగళూరు, బెంగళూరు-హైదరాబాద్ కారిడార్లు ఉన్నాయి. 6పోర్టులు, 7ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దేశ ఎగుమతుల్లో 5.8 శాతం రాష్ట్రం నుంచేఅవుతున్నాయి. బ్లూ ఎకానమి, ఐటీ, నాలెడ్జ్ ఎకానమి, క్వాంటమ్ వ్యాలీ, డ్రోన్, ఐవోటీ, బ్లాక్ చెయిన్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో రాష్ట్రం ముందుంది. గ్రీన్ హైడ్రోజన్, సోలార్, అమోనియా... ఇలా గ్రీన్ ఎనర్జీకి ఏపీ హబ్‌గా ఉంది. అటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నయ్ వంటి నగరాలు అమరావతికి చేరువలో ఉన్నాయి. ఈ నాలుగు నగరాలను కలుపుతూ దక్షిణ భారత దేశం మరింత అభివృద్ధి చెందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తే వికసిత్ భారత్ లక్ష్యంలో భాగం అవుతుంది. భారతదేశాన్ని 2047 కల్లా వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు విజన్ రూపొందించుకున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. స్వర్ణాంధ్ర2047 విజన్‌తో పది సూత్రాల ప్రణాళిక అమలు చేస్తున్నాం. ప్రతి కుటుంబానికి కనీస అవసరాలు తీర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ప్రతి ఒక్క కుటుంబానికి సొంతిళ్లు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, కుళాయి కనెక్షన్, వంటగ్యాస్, సమృద్ధిగా విద్యుత్ సరఫరా, హైస్పీడ్ ఇంటర్నెట్ అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అటు గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు, విద్యుత్ ఆదా చేసే వీధి లైట్లు, పాఠశాలలు, ఆరోగ్యకేంద్రాలు బలోపేతం చేసేలా చర్యలు చేపట్టాం.జీరో పావర్టీ లక్ష్యంగా సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను అత్యున్నత స్థానంలో ఉన్న 10 శాతం మంది సంపన్నులు ఆదుకేనే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. సమాజంలో అసమానతలు తొలిగేలా చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం.

**స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు**

ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధించి 2047 కల్లా 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఆంధ్రప్రదేశ్ అవతరించేలా కృషి చేస్తున్నాం. తలసరి ఆదాయం 42,000 వేల డాలర్లకు చేరడంతో పాటు ఎగుమతులు 450 బిలియన్ డాలర్లు, సగటు జీవిత కాలం 85 ఏళ్లు, అక్షరాస్యత 100 శాతం సాధించడం, నిరుద్యోగ రేటు 2 శాతానికి మించకుండా అభివృద్ధి చెందేలా చూస్తున్నాం. రాష్ట్రానికి రూ.40 లక్షల కోట్ల పెట్టుబడులు అవసరమన్నారు.ప్రస్తుతం జీఎస్డీపీ రూ.18.25 లక్షల కోట్లు ఉండగా, 202829 నాటికి రూ.29.29 లక్షల కోట్లకు చేరుకోవాలనేది లక్ష్యమన్నారు. 2014లో రాష్ట్ర విభజనతో ఆదాయ వనరులు అన్నీ తెలంగాణకు వెళ్లాయి. కేవలం ప్రాథమికరంగంపైన మాత్రమే ఆంధ్రప్రదేశ్ ఎక్కువ ఆధారపడాల్సి వచ్చింది. 2014లో ఏపీకి 31శాతం ఆదాయం ప్రధానంగా వ్యవసాయ రంగం నుంచి వస్తే, తెలంగాణ రాష్ట్రానికి 16 శాతం మాత్రమే ఆదాయం వచ్చింది. అలాగే పరిశ్రమల రంగం నుంచి ఏపీకి 25 శాతం, తెలంగాణకు 22 శాతం, సేవల రంగం నుంచి ఏపీకి 44 శాతం, తెలంగాణ 61 శాతం వాటా ఉంది.2023- 24 నాటికి ఏపీ ఆదాయంలో వ్యవసాయరంగం వాటా 34 శాతం ఉంటే, భారతదేశానికి 20 శాతం, తెలంగాణకు 15 శాతం ఉంది. ఏపీలో పరిశ్రమల రంగం వాటా 24 శాతం ఉంటే, భారతదేశంలో 26శాతం, తెలంగాణలో 18 శాతం ఉంది. ఏపీలో సేవలరంగం వాటా 42 శాతంఉంటే, భారత దేశంలో 54శాతం, తెలంగాణలో 67శాతం ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి హైదరాబాద్ ప్రధాన ఆదాయ వనరుగా ఉండేది. రాష్ట్ర విభజనతో హైదరాబాద్ ఆదాయం ఏపీ కోల్పోయింది. దీంతో తెలంగాణకు ఆదాయంలో 75 శాతం హైదరాబాద్ నుంచే వస్తోంది. ఇది తెలంగాణ వృద్ధికి, తలసరి ఆదాయం పెరుగుదలకు, ఏపీ వెనకబాటు తనానికి కారణమైంది. 2014 - 2019 మధ్య 13.49 శాతం సరాసరి వృద్ధి వుంటే.2019-2024 మధ్య సరాసరి వృద్ధి బాగా తగ్గిందన్నారు.

## చీఫ్‌జస్టిస్‌గా బిఆర్ గవాయి

>> చేస్తారు. తన పదవీకాలంలో జస్టిస్ గవాయి కీలకమైన తీర్పులు వెలువరించారు. రాజ్యాంగ ధర్మాసనంలో కూడా ప్రాతినిధ్యం వహించారు. 370వ అధికరణం రద్దు, జమ్ము కాశ్మీర్‌కు ప్రత్యేక హోదా రద్దు వంటి వాటి తీర్పుల్లో భాగస్వామి అయ్యారు. 2023లో ఇడి డైరెక్టర్ సంజయ్‌కుమార్ మిశ్రాకు మూడో సారి పొడిగింపుపై ఇచ్చిన తీర్పు సలచలనం అయింది. 2023 జులై 31వ తేదీనాటికి దిగి పోవాలని ఖచ్చితమైన ఉత్తర్వులు జారీ చేసారు. అలాగే పెద్దనోట్ల రద్దుపైనా దాఖలయిన తీర్పు అప్పట్లో సంచలనం కలిగించింది. తమిళనాడులో రాజీవ్‌గాంధీ హత్యకేసు నిందితుల విడుదలపైనా, ఆ తర్వాత వన్నియార్ల విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను రాజ్యాంగ వ్యతిరేకమని, ఎంతమాత్రం చెల్లదని ఈ కులాన్ని అత్యంత వెనుకబడిన తరగతుల కేటగిరీలో చేర్చడం రాజ్యాంగ ఉల్లంఘన కిందకు వస్తుందని చెప్పిన తీర్పులో సభ్య న్యాయమూర్తుల్లో గవాయి కూడా ఒకరు.

## 30 ఎఎంసిలకు ఛైర్మన్ల నియామకం

### టిడిపికి 25, జెఎస్పీకి 4, బిజెపికి1

**విజయవాడ,ఏప్రిల్ 16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో 30 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం ప్రకటన జారీ చేసింది.కూటమిలోని టిడిపి, జనసేన, బిజెపిలకు చెందిన వారిని ఈ పదవులకు నామినేట్ చేసారు. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత టిడిపి 25, జనసేన4, బిజెపి 1 నామినేటెడ్ ఎఎంసి ఛైర్మన్ పదవులు కేటాయించారు.త్వరలో మిగతా మార్కెట్ కమిటీల ఛైర్మన్లను ప్రకటిస్తారు. సింహాద్రిపురం ఎఎంసి ఛైర్మన్‌గా బండి రామాసురరెడ్డి. కాకినాడకు బచ్చు శేఖర్,ఆకివీడుకు బొల్లా వెంకటరావు, పత్తిపాడు బొందలపాటి అమరేశ్వరి(జెఎస్పీ), ఇచ్ఛాపురానికి బుదా మణిచంద్ర ప్రకాశ్, ఎర్రగొండపాలానికి చెకూరి సుబ్బారావు, అంబాజీపేటకు చిట్లూరి శ్రీనివాస్,అత్తిలి దాసం ప్రసాద్ (జెఎస్పీ),పాకాల కె,సుధాకరయ్య, సామాల కరణం శ్రీనివాసుల నాయుడు, బంగారు పాలెంకు క్రరావుల భాస్కరనాయుడడు,బనగాలపల్లికి కట్టారెడ్డి మల్లిఖార్జునరెడ్డి, కంచికచర్లకు కొగంటి వెంకట నారాయణ(బాబు), అవనిగడ్డకు కొల్లూరు వెంకటేశ్వరరావు,ఉయ్యూరుకు కొండా ప్రవీణ్‌కుమార్,పాడేరుకు మాచాల మంగతల్లి(బిజెపి),రాజమండ్రికి మర్ని వాసుదేవ్, కొవ్వూరుకు నాదెళ్ళ శ్రీరామ చౌదరి, విజయవాడకు నర్రా వాసు, బంటుమిల్లికి ఒడుగు తులసీరావు.కోడూరు(రైల్వే) పగడాల వరలక్ష్మి(జెఎస్పీ),అనకాపల్లికి పి రాము,మైలవరానికి పోనకళ్ళనవ్యశ్రీ, మాడుగులకు పుప్పాలఅప్పలరాజు, మచిలీపట్టణంకు ఎస్వీఎస్వీ వెంకట దుర్గా ప్రసాద్, చంద్రగిరికి ఎస్.గౌస్‌భాషా,భీమడోలుకు శేషపు శేషగిరిరావు, జమ్మలమడుగు సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి,మార్కాపురానికి ఇమాం సాహెబ్, పిడుగురాళ్ళకు తురకా వీరాస్వామి నియమితులయ్యారు.




నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ పేర్లను చేర్చడంపై బుధవారం న్యూఢిల్లీలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న కాంగ్రెస్ కేడర్

## రాజధానిలో టవర్ల నిర్మాణానికి టెండర్లు

**విజయవాడ,ఏప్రిల్16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణంలో అత్యంత కీలకమైన సచివాలయ టవర్ల నిర్మాణానికి సిఆర్‌డిఏ టెండర్లను పిలిచింది. సచివాలయానికి 4 టవర్లు, హెచ్‌వోడీ కార్యాలయానికి ఒక టవర్ నిర్మాణానికి టెండర్లు పిలిచింది సిఆర్‌డిఏ. హెచ్‌వోడీ టవర్ నిర్మాణానికి రూ.1,126 కోట్లకు టెండర్‌లను ఆహ్వానించింది. అలాగే సచివాలయం 1,2 టవర్ల కోసం రూ.1,897 కోట్లకు, సచివాలయం 3, 4 టవర్ల కోసం రూ.1,664 కోట్లతో టెండర్లు జారీ చేసింది. మొత్తం 5 టవర్లను రూ.4,668 కోట్ల వ్యయంతో చేపట్టాలనీ ప్రభుత్వం నిర్ణయించింది. మే 1న సచివాలయ, హెచ్‌వోడీ టవర్లకు టెక్నికల్ బిడ్లను సిఆర్‌డిఏ తెరువనుంది. సచివాలయంలో ఉండే హెచ్‌వోడీలకు సంబంధించి 45 అంతస్థులతో ఒక టవర్ నిర్మాణం, మిగతా టవర్లు 40 అంతస్థులతో నిర్మాణం జరుగనుంది. ఈ సచివాలయం టవర్లన్నీ కూడా డయాగ్రిడ్ స్ట్రక్చర్‌తో నిర్మించాలని సిఆర్‌డిఏ టెండర్ షెడ్యూల్‌లో పేర్కొంది. ఈ టెండర్ రాజధాని నిర్మాణంలో సచివాలయ టవర్ల నిర్మాణమే అత్యంత కీలకమని చెప్పుకోవచ్చు. ఈ సచివాలయ టవర్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు రెండున్నర సంవత్సరాల గడువు విధించారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో వీటి నిర్మాణాలు పూర్తి చేయాలని అందులో పేర్కొన్నారు. ఇప్పటికే ప్రపంచ బ్యాంకుతో పాటు, ఎడిబి, హడ్కో, జర్మనీకి సంబంధించిన కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంక్ రాజధాని అమరావతిలో పలు నిర్మాణాల కోసం రూ.31వేల కోట్లు రుణాలుగా సమకూర్చాయి. ప్రపంచ బ్యాంకుకు సంబంధించి ఇప్పటికే రూ.480 కోట్లు మొదటి విడత రుణం కూడా మంజూరు అయ్యింది. ఈ మొదటివిడత రుణంతోనే సచివాలయటవర్ల నిర్మాణానికి టెండర్లను పిలిచింది.

## సిట్ విచారణకు ఒకరోజు ముందుగానే విజయసాయి

**విజయవాడ,ఏప్రిల్16,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి ఈ నెల 17వ తేదిన గురువారం ఉదయం 10 గంటలకు సిట్ ముందు విచారణకు హాజరు కాబోతున్నారు. ఈ మేరకు సిట్ అధికారులకు ఆయన సమాచారం అందించారు. విజయ సాయిని తొలుత ఈ నెల 18న విచారణకు రావాలని సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. అయితే అయితే తనకు ముందుగా నిర్ణయించిన కార్యక్రమం ఉండటంతో 17వ తేదీన విచారణకు వస్తున్నానని సిట్‌కు మాజీ ఎంపీ సమాచారం పంపారు. దీంతో 17వ తేదీన విచారణకు రావాలని, తాము రెడీ అంటూ విజయసాయికి సిట్ అధికారులు సమాచారం పంపారు.ఈ కేసుకు సంబంధించి కసిరెడ్డి రాజశేఖర రెడ్డికి సిట్ మరోసారి నోటీసులు ఇచ్చింది. ఈనెల 19వ తేదీన విచారణకు రావాలని ఆదేశాలు ఇచ్చారు. విజయవాడ సిపి కార్యాలయంలోని సిట్ కార్యాలయాని నోటీసుల్లో పేర్కొంది. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే మూడు సార్లు రాజ్ కసిరెడ్డికి సిట్ అధికారులు నోటీసులు ఇచ్చినప్పటికీ ఆయన హాజరు కాలేదు.

# అభివృద్ధికి సహకరిస్తాం

## రాజకీయ పార్టీలతో ఆర్థిక సంఘం ఛైర్మన్ పనగారియా

**విజయవాడ,ఏప్రిల్16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సహకరిస్తామని 16వ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్, డా. అరవింద్ పనగారియా స్పష్టం చేసారు.16వ ఫైనాన్స్ కమిషన్ సభ్యులతో కలిసి ఛైర్మన్, డా. అరవింద్ పనగారియా రాష్ట్ర పర్యటనకు వచ్చారు ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం తరువాత ఆర్థిక సంఘం ఛైర్మన్ సభ్యులు డా. మనోజ్ పాండా, అన్నే జార్జ్ మాథ్యూలతో కలసి వివిధ రాజకీయ పార్టీల నాయకుల అభిప్రాయాలను ముఖాముఖి సమావేశంలో అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతినిధులుగా శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ వి. చిరంజీవిరావు, మాజీ శాసనమండలి సభ్యులు పి. అశోక్ బాబులు మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం రాష్ట్రానికి నిధులు కేటాయించడంలో రాష్ట్ర రెవెన్యూలోటును పరిగణలోకి తీసుకుందన్నారు. 16వ ఆర్థిక సంఘం కూడా రెవెన్యూ లోటును పరిగణలోకి తీసుకోవాలన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఉన్న ఆర్థిక క్లిష్ట పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. సెక్టార్ల వారీగా గ్రాంట్స్‌ను విద్య, ఆరోగ్య రంగాలకు అందివ్వాలన్నారు. దేశంలో రాజధాని లేని రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అనే విషయం గుర్తించాలన్నారు. పాపులేషన్ లెక్కలను కూడా 1971 జనాభా లెక్కల ప్రకారంగా సిఫార్సులు ఉంటే రాష్ట్రానికి మంచి జరుగుతుందన్నారు. పాపులేషన్ గ్రోత్‌రేట్ ఆధారంగా నిధులు పంపకాలు ఉండాలన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ వాటా పెంచాలన్నారు. రాష్ట్రంలో వెనుకబడి ఉన్న ప్రాంతాలకు నిధులు పెంచాలన్నారు.

అదేవిధంగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు నిధులు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్య రంగాలకు ప్రత్యేక నిధులు అందించాలన్నారు. జనసేన పార్టీ ప్రతినిధులుగా శాసనసభ్యులు మండలి బుద్ద ప్రసాద్, బొలిశెట్టి శ్రీనివాసు లు మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాష్ట్రానికి వెనుకబడిన రాష్ట్రాలకు ఇచ్చే విధంగా ఆర్థిక సాయం అందించాలని కోరారు. వెనుకబడిన రాష్ట్రాల జాబితాలో రాష్ట్రాన్ని చేర్చి ఆర్థికంగా చేయూతను అందించాలన్నారు. స్థానిక సంస్థల బలోపేతానికి చేయూతను అందించాలన్నారు. రాష్ట్రంలో రోడ్లు చాలా వరకు ఇబ్బందికరంగా ఉన్నాయని వాటి అభివృద్ధికి నిధుల సాయం చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న 972 కిమీ కోస్టల్ లైన్ అభివృద్ధి చేయాలన్నారు.

రాష్ట్రానికి 90 శాతం గ్రాంటు గా నిధులు అందించాలన్నారు. త్రాగు నీరు, రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని నగర, గ్రామ పంచాయతీలను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. వాటర్ వర్క్స్ నిధులు, జలజీవన్ మిషన్ ఫండ్స్ రాష్ట్రానికి ఇవ్వాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వర్క్స్ కు నిధులు పెంచాలన్నారు. వైఎస్సార్సీ ప్రతినిధులుగా మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన,కృష్ణలు మాట్లాడుతూ గతంలో జనాభా, ప్రాంతాల అభివృద్ధి ఆధారంగా నిధులు అందించారన్నారు. రాష్ట్రంలో కోవిడ్ ఉన్నా కూడా వివిధ సంక్షేమ పథకాలు, కులాలకు, మతాలు, పార్టీలకు అతీతంగా ఇచ్చామన్నారు. రాష్ట్రాలకు పన్నుల వాటాలో 50 శాతం నిధులు అందించాలన్నారు. పన్నుల వాటాలో ప్రత్యేక బోనస్ కూడా ఇవ్వాలన్నారు.

## మెగా సిటీగా అమరావతి

>> జనాభా పెరుగుతుందని వెల్లడించారు. ఎయిర్‌పోర్ట్ కోసం భూసేకరణ లేదా భూ సమీకరణ అనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. ఇప్పటికే అమరావతిలో పనులు ప్రారంభం అయ్యాయని చెప్పారు. టెండర్లు అన్నీ దాదాపు పూర్తి అయిపోయాయి. ఈ నెలాఖరు నాటికి ఈ ప్రాంతంలో దాదాపు 15వేల మంది పనులు చేస్తూ ఉంటారు. ఒక సంవత్సరంలోపు అధికారుల భవనాలు పూర్తి చేస్తాం. ఏడాదిన్నర లోపు ట్రంక్ రోడ్లు పూర్తి చేస్తాం. లే ఔట్లలోపు రోడ్లు రెండు సంవత్సరాలలో, ఐకానిక్ టవర్లు మూడు సంవత్సరాలలో కంప్లీట్ చేస్తాము. అన్నీకూడాకచ్చితమైన ప్రణాళికతో ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌తో వందసంవత్సరాలు ముందుకి వెళ్లి ఆలోచిస్తారు. ఇప్పుడు సిటీ అభివృద్ధి చెందాలంటే మంచి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కావాలి, ఒక స్పోర్ట్స్ సిటీ కట్టాలి అనే ఆలోచన ఉంది. అయితే భూ సేకరణ అయితే 5 వేల ఎకరాలు చేయొచ్చు. అయితే భూ సేకరణ చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ విలువ కంటే రెండున్నర రెట్లువస్తుంది. దీని వలన రైతులు నష్టపోతారు. దానికంటే భూ సమీకరణకే ఇష్టపడుతున్నారని ఎమ్మెల్యేలు చెప్పడం జరిగింది. అయితే ఎయిర్ పోర్టుకు అయిదు వేల ఎకరాలు మిగలాలి అంటే కనీసం 30 నుంచి 40వేల ఎకరాలు తీసుకోవాలి. భూ సేకరణ, భూ సమీకరణ అనేది చర్చిస్తాము. త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటాము. భూములిచ్చిన రైతు సోదరులకు ఎలాంటి అపోహ వద్దని, ఇచ్చిన మాట ప్రకారం అన్నీ చేస్తామని హామీ ఇచ్చారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులు అపోహపడాల్సిన పనేం లేదు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుతం ఉన్న మాస్టర్ ప్లాన్‌తో మూడేళ్లలో అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేస్తాం. అధికారుల కోసం నిర్మించిన ప్రభుత్వ భవనాలను ఏడాదిలోపు పూర్తి చేస్తాం. ఏడాదిన్నరలో అమరావతిలో సుమారు 360 కి.మీ. ట్రంక్ రోడ్లు నిర్మిస్తాం. రెండున్నరేళ్లలో రైతుల రిటర్నబుల్ ప్లాట్ల లేఅవుట్లలోని రోడ్లు, మూడేళ్లలో ఐకానిక్ టవర్లు నిర్మిస్తాం. ఇప్పటికే అమరావతి పునర్నిర్మాణానికి అవసరమైన 68 పనులకు సంబంధించి రూ.42,360 కోట్ల విలువైన టెండర్లు పూర్తి చేశాం. రాజధానిలో రూ.64,912 కోట్లతో మొత్తం 92 పనులు చేపడతాం అని మంత్రి నారాయణ వివరించారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వం రాజధానిని కట్టనప్పుడు 2014-19 వరకు ఇచ్చిన టెండర్లను రద్దు చేసినా బాగుండేది. వాటికి డబ్బులు చెల్లించకుండా అలాగే ఉంచడంతో న్యాయపరమైన సమస్యలు తలెత్తాయి. వాటిని పరిష్కరించడానికి 7,8 నెలలు పట్టింది. మళ్లీ టెండర్లు పిలిచాం అని చెప్పారు. విమానాశ్రయంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో క్రీడానగరాన్ని నిర్మించాలనే ఆలోచనా ఉంది. దీనిని నిర్మిస్తే.. దేశవిదేశాల నుంచి క్రీడాకారులు, అభిమానులు వస్తారు. వారి వసతి కోసం హోటళ్లు ఏర్పాటవుతాయి. ఇలా ఆర్థిక కార్యాకలాపాలు అభివృద్ధి చెందుతాయి.

నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది. దానిని దృష్టిలో పెట్టుకుని పని చేస్తున్నాం అని మంత్రి నారాయణ చెప్పారు. అమరావతిలో నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్, కంకర సరఫరా చేయటానికి గనులశాఖ 5 జిల్లాల్లో 851 ఎకరాలను సీఆర్‌డీఏకు కేటాయించింది. వీటిలో ఏలూరు జిల్లాలో 355, కృష్ణాలో 428, పల్నాడులో 28, గుంటూరులో 21, ఎన్టీఆర్ జిల్లాలో 18 ఎకరాలు ఉన్నాయి. రాజధాని గ్రామం అనంతవరంలోని కొండ ప్రాంతాన్ని 2014-19లోనే సిఆర్‌డిఎకు ఇచ్చారు. వాటిలో గ్రౌండ్ లెవల్ కంటే 6 నుంచి 8 మీటర్ల లోతు వరకు భూమిని తవ్వారు. ఆ ప్రాంతాన్ని మొత్తం డ్రోన్లతో సర్వే చేయిస్తాం. అధికారులతో చర్చించిన అనంతరం గోతులు పూడ్చుతాం. ఆ భూమిని కూడా ఏదో ఒక అవసరాలకు వినియోగించాలనే ఉద్దేశంతోనే అనంతవరం వచ్చా అని తెలిపారు.

## యేటా పెరుగుతున్న రెవెన్యూ లోటు

>> ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివరించారు. ఈ సందర్భంగా ఆయన వారికి పలు అంశాలు వివరించారు. ఆంధ్రప్రదేశ్ అవసరాలును గమనిసే పోలవరం -బనకచర్ల అనుసంధానం,సాగనీటి ప్రాజెక్టులు అమరావతి, విశాఖపట్నం, అరకు, తిరుపతి, రాజమహేంద్రవరం, ఐఐటీ తిరుపతిలో ఇంక్యుబేషన్ సెంబర్, బుద్దిస్ట్ సర్క్యూట్, అమరావతిలో జాతీయ మ్యూజియం, విశాఖపట్నంలో వరల్డ్ క్లాస్ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు.నాలెడ్జ్ ఎకానమీలో భాగమైన క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టు, స్కిల్ డెవలప్మెంట్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, 100 శాతం అక్షరాస్యత, పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, మల్టీ మోడల్ లాజిస్టిక్‌పార్కులు, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, ఇన్‌ల్యాండ్ వాటర్ వేలు, రహదారులు అవసరమన్నారు. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి రీజనల్ గ్రోత్ సెంటర్లు..ఈ ప్రాజెక్టులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి గ్రాంట్లు ఇచ్చేలా సిఫారసులు చేయాలని ఆర్థిక సంఘాన్ని ముఖ్యమంత్రి కోరారు. ప్రతీ ఏటా ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ లోటు పెరిగిపోతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1,28,146 కోట్లుఉంటే, 2030-31 నాటికి రూ.1,43,640 కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నాం. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు వంటి అంశాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాష్ట్ర విభజన ప్రభావం, ఆర్థిక సవాళ్లు, 2014 తరువాత వృద్ధిరేటులో రాష్ట్రం సాధించిన ప్రగతి, ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆర్థిక సంఘానికి సీఎం వివరించారు.

వికసిత్ భారత్ సాధనలో రాష్ట్రాలు ముఖ్య పాత్ర పోషించాల్సి ఉంటుంది. దీనికి ఆర్థిక సంఘం వర్టికల్ డెవల్యూషన్ వాటా ప్రస్తుతం ఉన్న 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాలి. అటు, హారిజెంటల్ డెవల్యూషన్‌లోనూ దక్షిణాది రాష్ట్రాల వాటా తగ్గిపోతోంది. 10వ ఆర్థిక సంఘం సమయంలో దక్షిణాది రాష్ట్రాలకు హారిజెంటల్ డెవల్యూషన్ 24.30 శాతం ఉంటే, 15వ ఆర్థిక సంఘానికి వచ్చే సరికి 15.80 శాతానికి తగ్గింది. హారిజెంటల్ డెవల్యూషన్‌లో ఎపి వాటా పరిశీలిస్తే... దేశ జీడిపి, జాతీయ జనాభా వాటా కన్నా తక్కువగా ఉంది. ఇది ఆర్థికంగా ఎపికి నష్టంకలిగిస్తోంది. రాష్ట్రాల్లో గ్రామీణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు కేటాయించేటప్పుడు 70 శాతం వెయిటేజీ జనాభాకు, 20 శాతం వెయిటేజీ వ్యవసాయం, అనుబంధ రంగాలకు 10 శాతం వెయిటేజీ ప్రాంతానికి ఇవ్వాలని ప్రతిపాదన. గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు రూ.69,897 కోట్లు నిధులు అవసరం కాగా, రూ.7,381 కోట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మరో రూ.62,516 కోట్ల నిధులు కావాల్సి ఉంది.పట్టణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు అవసరం ఎక్కువగా ఉందన్నారు. పట్టణ, స్థానిక సంస్థల్లో తాగునీటి సరఫరా, పారిశుధ్యం, రహదారుల నిర్మాణం, అర్బన్ ట్రాన్స్‌పోర్ట్, వీధి లైట్లు, మురుగునీటి పారుదల వ్యవస్థల కోసం రూ.19,871 కోట్ల గ్రాంట్లు అవసరం అవుతుంది. అలాగే 2026-2031 మధ్య కాలానికి ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు రూ.16,181 కోట్లు కావాల్సి ఉంది. క్లీన్ ఎనర్జీకి రాష్ట్రంలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తీర్చిదిద్దాలని అనుకుంటున్నాం. 2030 నాటికి 160 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం. దీనికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు అవసరం ఉంది. 7.5 లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుందన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ,మంత్రులు అచ్చెన్నాయుడు, పి.నారాయణ, నిమ్మల తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 17-04-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.చవితి మ.3.21
అనూరాధ తె.5.55
వర్జ్యం మ.12.05-మ.1.50
దు.ఉ.10.03-10.53, 2) మ.3.04-3.54
శుభసమయం : ఉ.7.48-8.40
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు వుంటాయి. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**వృషభం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. పనులు నిదానంగా సాగుతాయి.

**మిథునం:** కుటుంబ సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**కర్కాటకం:** ఆర్థిక ఇబ్బంది ఎదురై చికాకులు పెడతాయి. ప్రయోగాలలో తొందరపాటువద్దు.

**సింహం:** అనుకోని అతిథుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. రుణాలు తీరతాయి.

**కన్య :** దీర్ఘకాలిక సమస్యల నుండి గట్టెక్కుతారు. భూవివాదాలు తీరి లబ్ధిపొందుతారు. ధనలాభం.

**తుల :** పాత మిత్రుల నుండి శుభవార్తలు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఖర్చులు పెరుగుతాయి. వాహనయోగం.

**ధనుస్సు:** అనుకోని అవకాశాలు లభిస్తాయి.వీటిని సద్వినియోగం చేసుకోండి. సన్నిహితుల నుండి శుభవార్తలు.

**మకరం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. విలువైన పత్రాలు జాగ్రత్త.

**కుంభం :** కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు. అనుకోని విధంగా ధన, వస్తు లాభాలు పొందుతారు.

**మీనం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## దోచుకున్న సొమ్ముతో సినిమా

>> న్నాయి.కసిరెడ్డి మద్యం కుంభకోణంలో వెనకేసుకున్న డబ్బుతో 'స్పై' అనే చలనచిత్రాన్ని నిర్మించినట్లు సిట్ అధికారులు చెబుతున్నారు.మద్యం కుంభకోణం కేసు దర్యాప్తులో భాగంగా సిట్ బృందాలు ఇటీవల ఇడి ఎంటర్‌టైన్‌మెంట్స్ రిజిస్టర్ చిరునామా అయిన హైదరాబాద్ మణికొండ ప్రశాంతి హిల్స్‌లోని ప్లాట్ నంబర్ 26, 27లో డోర్ నంబర్ 766/2/26, 27కు వెళ్లి తనిఖీలు జరిపాయి. అక్కడ ప్రస్తుతం ఇడి ఎంటర్‌టైన్‌మెంట్స్‌కు సంబంధించి ఎలాంటి కార్యకలాపాలు కొనసాగట్లేదని గుర్తించాయి. ఇదే చిరునామాలో రీసోర్స్ వన్ ఐటీ సొల్యూషన్స్ అనే ఐటీ కంపెనీ కూడా ఉంది. దీనికి రాజ్ కసిరెడ్డి సతీమణి సోదరి పైరెడ్డి మేఘనా ప్రియదర్శినిరెడ్డి ఎండీగా, ఆమె తల్లి పైరెడ్డి సుజాతరెడ్డి డైరెక్టర్‌గా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ కంపెనీకి, ఇడి ఎంటర్‌టైన్‌మెంట్స్‌కు మధ్య లావాదేవీలు ఏమైనా సాగాయా అన్నదానిపై కూడా సిట్ బృందాలు ఆరా తీస్తున్నాయి. రాజశేఖరరెడ్డి దోచుకున్న నల్లధనాన్ని వైట్‌లోకి మార్చుకునేందుకు ఏకంగా సినిమాల నిర్మాణం చేపట్టారు. ఇడి ఎంటర్‌టైన్‌మెంట్స్ అనే సంస్థను నెలకొల్పి నిఖిల్ సిద్ధార్థ్ (కార్తికేయ2 ఫేమ్) హీరోగా 'స్పై' అనే పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మించారు. దీన్ని తెలుగు, హిందీ, మలయాళం, తమిళం, కన్నడ భాషల్లో 2023 జూన్ 29న ఈ సినిమాను విడుదల చేశారు. ఈ సినిమాకి కథ కూడా రాజ్ కసిరెడ్డే సమకూర్చినట్లు టైటిల్స్‌లో వేసుకున్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ అదృశ్యం వెనకున్న రహస్యాన్ని స్పృశిస్తూ ఓ గూఢచారి ఇతివృత్తంతో రూపొందించిన ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మించారు. అయితే ఈ సినిమా ఫ్లాప్ అయ్యింది. ఇడి ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థకు ఉప్పలపాటి చరణ్‌తేజ్ అనే ఓ డైరెక్టర్, రచయితను సిఇఒగా పెట్టుకున్నారు. ఒకేసారి భారీగా సినిమాలు నిర్మించడం కోసం పలువురు యువ డైరెక్టర్లు, రచయితలకూ అడ్వాన్సులిచ్చారు. ఆ మధ్యకాలంలో మిడ్ రేంజ్, కొత్త హీరోలతో హిట్ సినిమాలు తీసిన నలుగురైదుగురు డైరెక్టర్లతో కథలపై చర్చించి సినిమాల నిర్మాణానికి ప్రయత్నించారు.ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మద్యంకుంభకోణంపై దర్యాప్తు తీవ్రతరం కావడంతో ఆ కొత్త ప్రాజెక్టులన్నింటినీ నిలిపేసి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. స్పై సినిమాను ఎంత బడ్జెట్‌లో నిర్మించారు. దానికి వాస్తవంగా చేసిన వ్యయంఎంత? ఈసొత్తు ఎక్కడినుంచి సమకూరింది? ఏయే రూపాల్లో చెల్లించారు? ఈసినిమాకు జరిగిన వ్యాపారమెంత? తదితర విషయాలన్నీ ఇప్పటికే సిట్ సేకరించింది. కొంతమందికి నగదు రూపంలో చెల్లించినట్లు గుర్తించింది. ఇంకా ఏయే సినిమాలు లైన్‌లో పెట్టారు? వాటి కోసం ఎంత వెచ్చించినట్లు లెక్కలు కూడా చూపించారు. అలాగే ఇందుకు మనీ రూటింగ్ ఎలా చేశారు? అనే దానిపై సిట్ దర్యాప్తులో పలు కీలక అంశాలు వెలుగుచూశాయి. నగదు రూటింగ్ చేసే క్రమంలో భాగంగా ఏయే స్థాయిల్లో ఎవరెవరు ఏ పాత్ర పోషించారనేదానిపైనా సిట్ వివరాలు తీసుకుంది.

# తులాభారంలో భారీ స్కాం!



**తిరుమల,ఏప్రిల్ 16ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు... ఆపదమొక్కులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు ప్రియంగా సమర్పించే మొక్కుల్లో తులాభారం ఒకటి. ఇక్కడ తులాభారం రూపంలో వచ్చిన కానుకలను రోజువారీగా టిటిడి ఖాతాలో జమచేయాల్సి ఉంటుంది. అయితే గత వైఎస్సార్సిపి పాలనలో, గత ట్రస్ట్‌బోర్డుల హయాంలో తులాభారం కానుకలను కోట్లాదిరూపాయలు స్వాహా చేశారని ,అక్రమాలు జరిగినట్లు టిటిడి విజిలెన్స్ నివేదిక ఇచ్చినా చర్యలు తీసుకోలేదని టిటిడి బోర్డు సభ్యుడు జి.భానుప్రకాష్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. బుధవారం ఉదయం తిరుమల ఆలయం ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. గత వైసిపి హయాంలో శ్రీవారి ఆలయంలో తులాభారంలో భారీస్కాం జరిగిందని వెల్లడించారు. అంతేకాదు ఈ అక్రమాల్లో సూత్రధారులు ఎవరెవరో తేల్చి ఉద్యోగం నుండి తొలగించాల్సిన పాలకమండలి, గత అధికారులు తాత్కాలిక ఉద్యోగులను తొలగించి మిన్నకుండిపోయారని ఆరోపించారు. వడ్డీకాసులవాడైన వేంకటేశ్వరస్వామికి భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా నిలువుదోపిడీలు, తులాభారం

**- టిటిడిలో కోట్లాది రూపాయలు స్వాహా అంటూ బోర్డు సభ్యుడు భాను సంచలన వ్యాఖ్యలు**

కానుకలను సమర్పించుకుంటారు. భక్తులు తాము అనుకున్న కోరికలు నెరవేరితే తులాభారం వేస్తామని, లేదా దంపతులు పిల్లలు పుడితే తులాభారం వేయిస్తామని మొక్కుకుంటుంటారు. అలా వారి కోరికలు నెరవేరితే తిరుమలకొచ్చి తులాభారం కానుకలుగా చిల్లరనాణేలు,కరెన్సీ, బెల్లం, బియ్యం, పప్పులు ఇలా వారివారి స్థాయిలో సమర్పిస్తారు. రోజువారీగా 10లక్షలు రూపాయలు తులాభారం ద్వారా ఆదాయం వచ్చేది. గత ఐదేళ్లలో కోట్లాదిరూపాయల తులాభారం కానుకలను ఇంటి దొంగలు కాజేశారని బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. తులాభారం కానుకలను స్వాహాచేశారన్నారు. తులాభారంలో అక్రమాలు జరిగాయని విజిలెన్స్ నివేదిక అందిస్తే అప్పటి అధికారులు మిన్నకుండి పోయారని విమర్శించారు. తులాభారంలో అక్రమాలపై విజిలెన్స్ విచారణకు డిమాండ్ చేస్తున్నా మన్నారు. శ్రీవారి ఆలయం పరిసరాల్లో డ్రోన్‌కెమెరా ఎగురవేసిన పరిసరాలు ఛిత్రీకరించడంపై బోర్డు సభ్యుడుగా భానుప్రకాష్‌రెడ్డి వివరణ ఇచ్చారు. డ్రోన్ ఎగరడం నిఘా వైఫల్యంగా భావిస్తున్నామన్నారు. భద్రత సిబ్బంది కొరత ఉందని, సిబ్బందిని కూడా పెంచుతామని ఆయన తెలిపారు. త్వరలోనే తిరుమలలో యాంటీడ్రోన్ టెక్నాలజీని తీసుకొస్తామని తెలిపారు. డ్రోన్ కెమెరా ఎగురవేసిన యూట్యూబర్ నుండి మెమరీకార్డును పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి

**- బిసి సంక్షేమ మంత్రి సవిత**

**సచివాలయం,ఏప్రిల్ 16,ప్రభాతవార్త :** కందుకూరి వీరేశలింగం పంతులు సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి అని,సమాజంలోని దురాచారాలు,మూఢ విశ్వాసాలపై పోరాడిన విప్లవ యోధుడని రాష్ట్ర బిసి,ఈడబ్ల్యుఎస్ సంక్షేమ,చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు.స్త్రీ అభ్యున్నతికి, మహిళా విద్యకు విశేష కృషి చేశారన్నారు. అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడు వీరేశలింగం పంతులు అన్నారు.రాజమండ్రిలో 1848 ఏప్రిల్ 16న జన్మించిన కందుకూరి వీరేశలింగం గొప్ప సంఘ సంస్కర్త,బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. స్త్రీ విద్యకు అధిక ప్రాధాన్య మిచ్చారని,బాలికలకు పాఠశాలలను ప్రారంభించారని తెలిపారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడారు,వితంతు పునర్వివాహాలను జరిపించారన్నారు. తెలుగు సాహిత్యానికి కందుకూరి వీరేశలింగం పంతులు ఎనలేని సేవ చేశారని మంత్రి కొనియాడారు. యువజన సంఘాల స్థాపన కూడా వీరేశలింగంతోనే మొదలైందన్నారు.సమాజ సేవ కోసం హితకారిణి అనే ధర్మ సంస్థను స్థాపించి, తన యావదాస్థిని ఆ సంస్థకు రాసిచ్చారన్నారు.కందుకూరి వీరేశలింగం పంతులు 130కిపైగా గ్రంధాలు రాశారన్నారు. వాటిలో రాజశేఖర చరిత్ర,సత్యరాజా పూర్వ దేశయాత్రలు ఎంతో ముఖ్యమైనవన్నారు. తెలుగు జాతి నవయుగ వైతాళికుడిగా కందుకూరి వీరేశలింగం పంతులు పేరుగాంచారన్నారు. క ందుకూరి ఆశయ సాధనే లక్ష్యంగా అందరమూ కృషిచేద్దామన్నారు.నేటి యువతకు కందుకూరి వీరేశలింగం పంతులు మార్గదర్శులని,ఆయన ఆశయాలే వారికి లక్ష్యం కావాలని మంత్రి సవిత తెలిపారు.

# తిరుమల సమాచారం

## తనిఖీల్లో నిర్లక్ష్యంగా ఉండొద్దు!

**- ఆకస్మిక తనిఖీల్లో సివిఎస్ఓ హర్షవర్ధన్‌రాజు**



**తిరుమల,ఏప్రిల్ 16ప్రభాతవార్తప్రతినిధి:** యాత్రికుల వాహనాలు రద్దీ సమయంలో, తనిఖీ కోసం భారీగా వాహనాలు ఆగిపోయినా నిశితంగా పరిశీలించిన తరువాతే అనుమతించాలని, వాహనాల తనిఖీల్లో నిర్లక్ష్యం గా ఉండొద్దని తిరుపతి జిల్లాఎస్పీ, టిటిడి సివిఎస్ఓ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశించారు. స్కానర్ మానిటర్ వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ప్రతి ఇమేజ్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అనుమానంగా ఉన్న వస్తువులను సిబ్బంది ఫిజికల్‌గా తనిఖీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఇటీవల తిరుమలలో భద్రత లోపం, మద్యం,నిషేధిత పదార్థాల వివరాలు డ్రోన్‌కెమెరా ఎగరడం వంటి ఘటనలతో అలిపిరి తనిఖీ కేంద్రంలో భద్రతా సిబ్బంది పనితీరుపై బుధవారం సాయంత్రం సివిఎస్ఓ హర్షవర్ధన్‌రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో టిటిడి సెక్యూరిటీ సిబ్బంది, ఎస్‌పిఎఫ్ సిబ్బంది, విజిలెన్స్ సిబ్బంది పనితీరుపై ఆయన స్వయంగా పర్యవేక్షించారు. తనిఖీ కేంద్రంలో ద్విచక్రవాహనాలు, ఆర్టీసీ బస్సుల లేన్లతోపాటు యాత్రికుల వాహనాల ప్రవేశం, విఐపి గేట్‌లో వాహనాల అనుమతి వంటివాటి వివరాలు గమనించారు. వాహనాలను, లగేజీలను తనిఖీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. తిరుమలకు వచ్చే యాత్రికుల వాహనాల తనిఖీల్లో ఎక్కడా ఆలస్యం కాకుండా చూడాలని ఆదేశించారు. ఇక్కడ వాహనాలను అనుమతించే విషయంలో పలు సూచనలు చేశారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే ఆ వాహనాలను నిలుపుదలచేయాలన్నారు. ఈ తనిఖీల్లో అలిపిరి ఏవిఎస్ఓ ప్రభు, రమేశ్, ఎస్‌పిఎఫ్ భాస్కర్, ఎస్‌పిఎఫ్ ఎస్ఐ మణిసిద్దార్థ్, విజిలెన్స్‌సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వారితో స్వయంగా సమావేశమై అభిప్రాయాలు తెలుసుకుని సూచనలు చేశారు.

# మైనింగ్ వ్యవస్థలో మార్పులు అవసరం: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ.ఏప్రిల్ 16,ప్రభాతవార్తప్రతినిధి:** మైనింగ్ రంగంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించి సరైన ప్రణాళికతో ముందుకు వెళ్తే అద్భుతాలు సృష్టించే అవకాశం ఉంటుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నిన్న కేబినెట్ సమావేశం సందర్భంగా మైనింగ్ రంగంలో ఉండే అవకాశాలను మంత్రి వర్గం ముందుంచారు. మైనింగ్ అనేది వ్యాపార వర్గాలకే అనుకోవడం సరికాదని, రాష్ట్ర జీడీపీలో మైనింగ్ రంగం అత్యంత కీలకమైనదన్నారు. రాష్ట్ర జీడీపీలో ప్రస్తుతం 3 నుండి 4 శాతం మాత్రమే ఉన్నప్పటికీ.. 15 నుండి 20 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పిస్తోంది. గ్రామీణ ప్రాంతాల ఆర్థిక స్వావలంబనకు అండగా నిలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో మైనింగ్ శాఖలో తీసుకున్న అసంబద్ధ నిర్ణయాల కారణంగా గందరగోళ పరిస్థితులు నెలకున్నాయి. మైనింగ్ వ్యవస్థ మొత్తం దోపిడీకి గురైంది. ఫలితంగా మైనింగ్ అంటేనే ప్రజల్లో, ప్రభుత్వ పెద్దల్లో చెడు అభిప్రాయం కలిగింది. ఇలాంటి సమయంలో మైనింగ్ ఇండస్ట్రీ మొత్తాన్ని పటిష్టం చేయాల్సిన అవసరం ఉంది. తద్వారా మెరుగైన మైనింగ్ పాలసీని ప్రజలకు అందించబోతున్నాం. మైనింగ్ లీజు అప్లికేషన్స్ ఫస్ట్ ఇన్ ఫస్ట్ సర్వ్ విధానం ప్రారంభించాం. ఈ విధానం ఏడాది వరకు అమలులో ఉంటుంది. లీజు గ్రాంట్స్, రెన్యువల్ మరియు లీజు ట్రాన్స్ ఫర్ కోసం 10 రెట్లుగా ఉన్న డెడ్ రెంట్‌ను 5 రెట్లకు తగ్గించాం. మైనింగ్ లీజుల కాల పరిమితిని 20 సంవత్సరాల నుండి 30 సంవత్సరాలకు పెంచడం ద్వారా అండగా నిలుస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా క్రిటికల్ మినరల్స్ పాలసీని రూపొందించబోతున్నాం. వినూత్న ఆలోచనలతో మైనింగ్ వ్యవస్థలో అద్భుతాలు సృష్టించవచ్చని, యువ పారిశ్రామిక వేత్తలను తయారు చేయొచ్చు. మన రాష్ట్రంలో ఉండే మేజర్, మైనర్ మరియు క్రిటికల్ మినరల్స్‌తో విలువ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించుకోవచ్చు. కనుక విలువ ఆధారిత పరిశ్రమల ఏర్పాటు చేసుకునేందుకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది. భారతదేశ పారిశ్రామికాబివృద్ధికి క్రిటికల్ మినరల్స్ సేకరణ, అభివృద్ధి ఉపయోగపడేలా మన రాష్ట్రంలో క్రిటికల్ మినరల్స్ పాలసీ రూపొందించడానికి మైనింగ్ శాఖ సన్నాహాలు చేస్తోంది. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా కీలక ఖనిజాలపై దృష్టి సారించలేదు. అందుబాటులో ఉండే వనరుల్ని తవ్వుకుని అమ్ముకునే ధోరణి మారాలి. విలువ ఆధారిత పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పించడంతో పాటుగా, మన వద్దనున్న వనరులను ఇక్కడే ప్రాసెస్ చేయడం ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌ను అందిపుచ్చుకునే అవకాశం లభిస్తుంది.

మైనింగ్ రంగంలో ఉ త్సాహిక పారిశ్రామిక వేత్తలు, లీజు హోల్డర్లు ప్రభుత్వం అనుసరిస్తున్న ఇండస్ట్రీ ఫ్రెండ్లీ పరిస్థితిని ఉపయోగించుకుని విలువ ఆధారిత పరిశరమల ఏర్పాటు చేసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

# రాష్ట్ర ఫైబర్ నెట్ ఉద్యోగులపై ప్రభుత్వం కీలక నిర్ణయం

**సచివాలయం,ఏప్రిల్ 16,ప్రభాతవార్త :** ఫైబర్ నెట్ లో దాదాపు 500మంది ఉద్యోగులను సర్కార్ తొలగించింది.దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చర్చించిన అనంతరం ఉద్వాసన పలుకుతున్నట్లు సమాచారం.సూర్య ఎంటర్‌ప్రైజెస్ ద్వారా నియమించిన వారందరూ కూడా ఈ నెలాఖరుకు ఫైబర్‌నెట్ నుంచి ఔట్ అవనున్నారు.ఇకముందు ఎటువంటి పొడిగింపు

ఉండబోదని సంస్థ యాజమాన్యం స ్పష్టం చేసింది.ఈఉద్యోగులంతా కూడా ఫైబర్ నెట్ కార్యాలయానికి రాకుండా జీతాలు తీసుకున్న పరిస్థితి.దీనిపై దృష్టిసారించిన కూటమి ప్రభుత్వం దాదాపు 500మందిని ఫైబర్‌నెట్ నుంచి తొలగించింది.

# జులైనెల ఆర్జితసేవా టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల

**తిరుమల,ఏప్రిల్ 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి రోజువారీగా,వారాంతపుసేవలుగా నిర్వహించే సేవాటిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం 19వతేదీ శనివారం ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. రానున్న జులైనెలకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. సామాన్యభక్తులు దేవదేవుని దర్శనార్థం సేవా టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు వీలుగా ఈనెల 19వతేదీ శనివారం ఉదయం 10గంటలకు ఎలక్ట్రానిక్ డిప్‌ద్వారా అందుబాటులో ఉంటాయి. తిరుమల ఆలయంలో శ్రీవారికి జరిగే సుప్రభాతం,తోమాల,అర్చన,అష్టదళపాదపద్మారాధన, నిజపాదదర్శనం టిక్కెట్లను ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో కేటాయిస్తారు. ఈ సేవలను బుక్‌చేసుకునేందుకు 19వతేదీ ఉదయం 10గంటల నుంచి 21వతేదీ ఉదయం 10గంటలవరకు గృహస్థులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో గృహస్థులకు టిక్కెట్ల కేటాయింపు జరుగుతుంది. టిక్కెట్లు పొందినవారి జాబితాను వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు.

23వతేదీ మధ్యాహ్నం లోపు నగదు చెల్లించాలి. అలాగే గృహస్థులకు ఎస్ఎంఎస్,ఈ మెయిల్ ద్వారా తెలియజేస్తారు. టిక్కెట్లు పొందిన భక్తులు రెండు రోజుల్లో నగదు చెల్లించాల్సి వుంటుంది. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సహస్రదీపాలంకరణసేవ టిక్కెట్లను ముందు వచ్చిన వారికి ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకోవచ్చు.

22వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు 22న మధ్యాహ్నం 3గంటలకు విడుదలవుతాయి.

అంగప్రదక్షణ టోకెన్లు బుకింగ్‌కు 23వతేదీ ఉదయం 10గంటల నుండి అందుబాటులో ఉంటాయి. సీనియర్‌సిటిజన్లు, దివ్యాంగులు టిక్కెట్లు బుకింగ్‌కు 23వతేదీ మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తారు. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు 24న మధ్యాహ్నం 3గంటలకు అందుబాటులో ఉంటాయి.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడి అమరావతి పర్యటన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష

**విజయవాడ,ఏప్రిల్16,ప్రభాతవార్తప్రతినిధి:**ప్రధాన మంత్రి నరేంద్ర మోడి మే 2వ తేదీన అమరావతి రాజధాని పనులు పున:ప్రారంభించేందుకు రానున్నారని అందుకు సంబంధించి పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు.ఈమేరకు ప్రధాని పర్యటన ఏర్పాట్లపై బుధవారం రాష్ట్ర సచివాలయంలో అధికారులతో సమీక్షించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణకు రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్,కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్,నాదెండ్ల మనోహర్,పి.నారాయణలతో కూడిన మంత్రివర్గ ఉప సంఘాన్ని ప్రభుత్వం ఇప్పటికే నియమించిందని ఈకమిటీ సోమవారం ఉ.11.గంలకు అమరావతి సచివాలయంలో అధికారులతో సమావేశమై ఏర్పాట్లపై నిర్వహించనుందని పేర్కొన్నారు.రాష్ట్ర సచివాలయం వెనుకవైపున ఇటీవల పి4 కార్యక్రమం ప్రారంభించిన ప్రాంతంలోనే ప్రధాని కార్యక్రమ సభా వేదికను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధాని పర్యటన మే 2వ తేదీకి నిర్ధారణఅయిందన్నారు.అయితే ఆ కార్యక్రమం ఉదయం నిర్వహించాలా లేక సాయంత్రం నిర్వహించాలా అనేది ఖరారు కావాల్సి ఉందని అన్నారు.ప్రధాని పర్యటనకు సంబంధించి విస్తృతమైన కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాల్సి ఉందని అందుకు సంబంధించి ఆయా శాఖల అధికారులకు గురువారం తగిన ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఇటీవల కాలంలో విశాఖలో జరిగిన ప్రధాని పర్యటన కార్యక్రమంలో విధులు నిర్వహించిన అధికారులకు ఈసారి కూడా తగిన విధులు కేటాయించడం జరుగుతుందని ఆ అధికారుల జాబితాను సిద్ధం చేయాలని సిఎస్ విజయానంద్ అధికారులను ఆదేశించారు.ప్రస్తుత వేసవి దృష్ట్యా ప్రధాని పర్యటనకు వచ్చే ప్రజా ప్రతినిధులు,ప్రజలు తదితరు లెవరికీ ఎలాంటి అసౌకర్యం కలగని రీతిలో కనీస సౌకర్యాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తగిన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని సిఎస్ విజయానంద్ అధికారులకు స్పష్టం చేశారు.ముఖ్యంగా వివిధ గ్రామాల మీదగా ప్రముఖులు,సాధారణ ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకోవాల్సి ఉందని ఆయా రోడ్లన్నీ గ్రామీణ రహదారులై ఉన్నందున ఎక్కడా ట్రాఫిక్ సమస్యలు తలత్తకుండా తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందని చెప్పారు.మొత్తం పర్యటన ఏర్పాట్లపై అధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసేందుకు వైద్య ఆరోగ్య కుంటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వీరపాండ్యన్ ను నోడలు అధికారిగా నియమించడం జరిగిందని కావున అధికారులు అందరూ ఆయనతో సమన్వయం చేసుకుని తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని సిఎస్ విజయానంద్ అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో రాష్ట్ర సాధారణ పరిపాలన



శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ ప్రధాని పర్యటనలో పాల్గొనే విఐపిలు,ఇతర ప్రముఖుల వివరాలను పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు.సాధారణ పరిపాలన శాఖ ద్వారా ఆయా శాఖల అధికారులు చేయాల్సిన ఏర్పాట్లు ఇతర అంశాలకు సంబంధించి తగిన మార్గదర్శకాలను జారీ చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణ నోడలు అధికారిగా నియమించబడిన వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండ్యన్ మాట్లాడుతూ సచివాలయం వెనుక వైపున పి4 కార్యక్రమం జరిగిన ప్రాంతంలో ప్రధాని సభావేదిక ఏర్పాటు చేయడం జరుగుతుందని అక్కడి నుండే ప్రధాని మోడి పలు పనులకు ప్రారంభోత్సవాలు,శంఖుస్థాపనలు చేయను న్నారని వివరించారు.

# డిక్లరేషన్‌పై నాస్తికుడు విమర్శించడమా..

## కరుణాకర్‌రెడ్డిపై ఎమ్మెల్యే సుధీర్ ఆగ్రహం

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త** పవిత్రమైన హిందూ దేవాలయ ఛైర్మన్‌గా రెండుసార్లు పనిచేసిన మాజీ టిటిడి ఛైర్మన్, తిరుపతి మాజీ ఎంఎల్ఏ కరుణాకర్‌రెడ్డి డిక్లరేషన్‌పై సంతకం చేయమంటే నిరాకరించారు. ఆయన హయాంలోని తప్పులను తప్పిదాలను కప్పిపుచ్చుకునుటకు కూటమి ప్రభుత్వంపై బుదర చల్లడానికి ప్రయత్నించడం శోచనీయమని శాసనసభ్యుడు బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి నిప్పులు చెరిగారు. బుధవారం ఇక్కడి పంచాయతీరాజ్ అతిధిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి చెందిన కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని అపవిత్రం చేయడానికి ప్రయత్నించడం బాధాకరం అన్నారు.నాడు గోశాలపై ఉన్న దయ నేడు ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను అడ్డదారి పట్టించేందుకే కరుణాకర్‌రెడ్డి ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో కాలం చెల్లిన మందులను గోవులకు పెట్టడం వల్లే అవి మృతిచెందాయని పేర్కొన్నారు. మాజీ టిటిడి బోర్డు ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి, మాజీ సిఎం జగన్‌లు నాస్తికులని ఏనాడు వారు కుటుంబసభ్యులతో తిరుమలకు రాలేదని పేర్కొన్నారు. లడ్డు వ్యవహారంలో కల్తీనెయ్యి వివాదంలో తలెత్తినపుడు చెప్పని మాటలు నేడు ఎందుకు మాట్లాడుతున్నారో ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నారన్నారు. రాజకీయ లబ్ధికోసమే గోవుల వ్యవహారం తెరపైకి తెచ్చారన్నారు. జగన్ హయాంలో ఏనాడు గోశాలను విజిలెన్స్, వెటర్నటీ వారు ఎన్నిసార్లు తనిఖీచేశారో వారికే తెలియాలన్నారు. కడపలో గోశాలను ఏర్పాటు చేస్తున్నామని కేంద్రంకు చెప్పి రూ.780కోట్లు స్వాహాచేసింది నిజం కాదా? ఇక్కడి గోశాల ఏర్పాటులో ఎంతమంది ఉద్యోగులు పనిచేశారో కూడా తెలియజేయాలన్నారు. గోశాలలో గడ్డిస్కాం, పాలు,వెటర్నటీ స్కాంలతో పాటు చివరికి తలనీలాల్లో కూడా స్కాం జరిగినట్లు తెలిసిందని దీనిపై సమగ్ర విచారణ చేయాలని ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఏప్రిల్ 22నుంచి 23 వరకు టిటిడి గోశాలలో 27గోవులు మృతిచెందాయని పలమనేరులో టిటిడి గోశాలలో 26 మృతిచెందాయన్నారు. మంచితనాన్ని తమ చేతకాని తనం అనుకుంటే పొరపాటని తమ అధినాయకుని సూచనలతో మౌనంగా ఉన్నామన్నారు. సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారాలు చేసేవారిని శిక్షించేందుకు కొత్తచట్టాలను తీసుకువస్తున్నామన్నారు. తిరుమల కొండపై జరిగే పాపాలు ఏది నిజమో ఏది అబద్దమో తెలుసుకుంటామని తమ 14మంది ఎంఎల్‌ఏలను తీసుకుని తిరుమలకు వస్తాం..వచ్చి నిజాలు చెప్పారా కరుణాకర్‌రెడ్డి గారూ..అంటూ సవాల్ విసిరారు. మార్ఫింగ్ చేసిన ఫోటోలును సోషల్‌మీడియా, పత్రికల్లో ప్రచురించుకుని రాజకీయాలను వక్కదారి పట్టిస్తున్నారన్నారు. నేడు కూటమి ప్రభుత్వం చేస్తున్న పనులు చూసి వారు విస్తుపోతున్నారని ప్రజలందరు సంతోషిస్తున్నారన్నారు. అవినీతికి మారుపేరు తొట్టంబేడు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం అని ఎంఎల్‌ఏ తెలిపారు. ఇప్పటికే రిజిస్ట్రార్‌పై తనకు 35పైగా పిర్యాదులు వచ్చాయని అయితే మార్టిగేజ్‌ను విడిపించుకు నేందుకు ఒకరైతు గత 16రోజులుగా తిరుగుతుంటే తిప్పించుకుంటున్నారని తనకు తెలియగానే వెంటనే రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకుని సబ్‌రిజిస్ట్రార్‌ను నిలదీశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి

# ఏపిలో రాజ్యసభ ఉప ఎన్నికకు ఇసి షెడ్యూల్ ఖరారు

**విజయవాడ ఏప్రిల్ 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఖాళీ అయిన రాజ్యసభ స్థానంలో ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. వైకాంగ్రెస్‌పార్టీ రాజ్యసభ సభ్యుడు(ఎంపీ)గా ఉన్న విజయసాయిరెడ్డి రాజీనామాతో ఈ స్థానం ఖాళీ అయింది. వైకాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరించిన విజయసాయిరెడ్డి సార్వత్రిక ఎన్నికల అనంతర పరిణామాలల్లో ఆ పార్టీకి రాజీనామా చేసారు.అంతేకాకుండా ఎంపీ పదవికి రాజీనామా చేసారు.ఈ క్రమంలో ఆ స్దానానికి ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేసింది.ఈ నెల 29 వరకు నామినేషన్ల స్వీకరించనున్నారు. 30న నామినేషన్ల పరిశీలన చేపడతారు. మే 2 వరకు ఉపసంహారణకు గడువు ఇచ్చారు. మే 9న ఎన్నిక నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతారు.

# రాష్ట్రం నుంచి హజ్ కు 1630 మంది యాత్రికులు

## న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**- 29 నుండి ప్రయాణాలు ప్రారంభం**

**- ప్రభుత్వం తరపున ప్రత్యేక వసతి ఏర్పాట్లు**

**విజయవాడ.ఏప్రిల్ 16,ప్రభాతవార్తప్రతినిధి:**హజ్ 2025 యాత్ర కు ఆంధ్రప్రదేశ్ నుండి యాత్రికుల ప్రయాణాలు ఈనెల 29వ తేదీ నుంచి ప్రారంభం అవుతున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో హజ్ యాత్ర ప్రయాణాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ నుండి మొత్తం 1630 మంది ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్తున్నట్లు తెలిపారు. ఇందులో 1170 మంది యాత్రికులు హైదరాబాద్ ఎంబార్కేషన్ నుండి బయలుదేరుతున్నారని తెలిపారు. వివిధ దశల్లో హజ్ యాత్ర ప్రయాణ ప్రణాళిక ఖరారు అయిందని తెలిపారు. ఇందులో భాగంగామొదటి విడతలోమొత్తం 236 మంది ఈనెల 29వ తేదీ నుండి మే 11 తేదీ వరకు హైదరాబాద్ నుండి మదీనా మునవ్వరా కు బయలుదేరుతారని పేర్కొన్నారు.రెండవ విడతలో 934 మంది మే 19 వ తేదీ నుండి 27 తేదీ వరకు హైదరాబాద్ నుండి జెడ్డా కు యాత్రికులు బయలుదేరనున్నట్లు వెల్లడించారు.అలాగే బెంగళూరు ఎంబార్కేషన్ నుండి 452 మంది హజ్ యాత్రికులు ఈ నెల 30 తేదీ నుండి మే 15 వ తేదీ వరకు బెంగళూరు నుండి మదీనా మునవ్వరాకు బయలుదేరుతారని తెలిపారు.హైదరాబాద్ ఎంబార్కేషన్, బెంగళూరు ఎంబార్కేషన్ ల నుండి హజ్ యాత్ర కు బయలుదేరుతున్న ఆంధ్రప్రదేశ్ హజ్ యత్రికులకు వసతీ సౌకర్యాలు కల్పించే విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలిపారు.తమ ఆరోగ్యరీత్యా హజ్ నిబంధనల మేరకు ప్రభుత్వం తరపున యాత్రికులు తప్పనిసరిగా టీకాలు వేయించు కోవాలని సూచించారు.హజ్ యాత్రకు బయలుదేరుతున్న వారందరికీ మైనారిటీ శాఖా మంత్రి ఫరూక్ శుభాకాంక్షలు తెలిపారు.

# జగన్ టూర్ లో దెబ్బతిన్న హెలికాప్టర్ పైలెట్, కో పైలెట్ ను విచారించిన సికేపల్లి పోలీసులు

**అనంతపురం, ఏప్రిల్ 16, (ప్రభాతవార్త బ్యూరో)** వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి టూర్లో హెలికాప్టర్ దెబ్బతిన్న సంఘటన సంబంధించి పోలీసు బృందాలు విచారణకు రంగంలో దిగాయి. ఆ హెలికాప్టర్ కి సంబంధించిన పైలెట్, కో పైలట్ లను శ్రీ సత్యసాయి జిల్లా రాప్తా నియోజకవర్గం సికేపల్లి మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్లో బుధవారం పోలీసులు నాలుగు గంటల పాటు విచారించారు. మీడియా ప్రతినిధులను పోలీస్ స్టేషన్ ప్రాంతానికి అనుమతించకుండా జగన్ టూర్ లో దెబ్బతిన్న హెలికాప్టర్ కు సంబంధించి, ఎలిపాడ్ లో జరిగిన సంఘటన సంబంధించి ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, సికేపల్లి పోలీస్ స్టేషన్ సిఐ శ్రీధర్ నేతృత్వంలో సికేపల్లిపోలీసులు ప్రత్యేకంగా పైలట్, కో పైలట్ లను దాదాపు 28 ప్రశ్నలు వేసి వివరాలు తెలుసుకున్నట్లు తెలియ వచ్చింది. హెలికాప్టర్లో ఏ ఏ విభాగాలు దెబ్బ తిన్నాయి? హెలికాప్టర్లో వైఎస్ జగన్ ఎందుకు వెళ్ళలేదు? హెలికాప్టర్ దెబ్బతిన్నప్పుడు మీరు ఎలా వెళ్లారు? డెస్టినేషన్ పాయింట్ కు వెళ్లారా లేదా? కుంటిమద్ది ఎలిపాడ్ లో నాయకులు, కార్యకర్తలు హెలికాప్టర్ పై దాడి చేశారా ? ఇలాంటి పలు ప్రశ్నలను పోలీసులు వేసినట్లు తెలిసింది.. పైలెట్లు పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారని ఇచ్చారని, అయితే విచారణ సంబంధించి పూర్తి వివరాలు బహిర్గతం చేయలేదు. విచారం తర్వాత పోలీసుల దగ్గరుండి పైలెట్ , కో పైలట్లను ఎస్కార్ట్ వాహనంలో ఎక్కించి బెంగళూరుకు పంపినట్లు తెలియ వచ్చింది.. దీంతో ఇటు పోలీసులు గానీ , అటు పైలెట్లు గాని మీడియా ముందుకు రాకపోవడం గమనించదగ్గ విషయం.. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల ఎనిమిదో తేదీన ప్రయాణించిన హెలికాప్టర్ దెబ్బతిన్న ఘటనపై శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు చేపట్టిన విచారణ బుధవారం సాయంత్రం ముగిసింది. బెంగళూరులోని చిప్సన్ ఏవియేషన్ హెలీకాప్టర్ పైలెట్, కో పైలెట్ లను సుమారు నాలుగున్నర గంటల పాటు పోలీసులు విచారిస్తారు.

వార్త

జాతీయ ప్రగతి అంటే వ్యక్తుల శ్రమ, శక్తి, నిజాయతీ. జాతీయ పతనం అంటే వ్యక్తుల సోమరితనం, స్వార్థం, దుర్గుణం.

-మార్షల్


# ముందే తెలిసింది

ఈ మధ్య తరచూ ఎండాకాలం ముందే వచ్చిందని తెగ విసవిసలుపోయిన జనానికి భారత వాతావరణ శాఖ అధిక ఎండలే కాదు, ఈ ఏడాది అధిక వర్షపాతం కూడా చూస్తామని ముందే హెచ్చరించింది. ఇది రైతాంగానికి తీపి కబురే. వ్యవసాయానికి పండగే ! ఎండా వానా కుక్కల నక్కల పెళ్లి అంటూ చిన్నతనంలో ఎండ కాసినప్పుడు ఉన్నట్టుండి వాన చినుకులు పడితే ఎగిరి గంతేసే వాళ్ళు. అది చిన్నప్పటి ముచ్చట. కాగా ఇప్పుడు కూడా అలాంటి ఆనందోత్సాహాలు వెల్లివిరిసినా రైతుకు ఎలా ఫీల్ అవ్వాలో ఓ నవ్వు నవ్వుకుని తేలికపడాల్సి వస్తోంది. దక్షిణాదిన ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురుస్తాయి. నైరుతి రుతుపవనాల సీజన్‌లో అధిక వర్షాలు కురియడం శుభసూచికం. కళ్ళెదుట అకాల వర్షాలను చూస్తూ పంటల నష్టాలను ముందుంచుకొని రైతు వాపోతున్న సందర్భాలు చూస్తున్నాం. ఎప్పుడు వర్షాలు పడతాయో, ఎప్పుడు వడగాల్పులు వీస్తాయో, ఊహించలేని పరిస్థితి. అందువల్లనే అశేష ప్రజానీకం ఆకాశం కేసి చూసి మరీ తమ దైనందిన కార్యక్రమాలను నిర్ణయించుకుంటున్నారు. ప్రకృతి బీభత్సాలను తిట్టుకుంటూ కూర్చోవడం రైతు వంతయ్యింది. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల రైతాంగం ఈ అకాల వర్షాలకు, పిడుగు పాటులకు, మేఘాల అలజడికి బిక్కుబిక్కుమని కూర్చుంటున్నారు. తాజాగా ఐఎండీ వ్యవసాయదారులకు ఆశాజనక పరిస్థితులున్నాయన్న చల్లని కబురు చెప్పింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణ వర్షపాతం కంటే ఎక్కువగానే వర్షపాతం నమోదవుతుందని అంచనా వేశారు. ఈ సీజన్లో ఎల్‌నినో పరిస్థితులు ఎక్కువగా ఉండకపోవచ్చునని చెప్పింది. ఈ నాలుగు నెలల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదు అవుతుంది. దీర్ఘకాలిక సగటులో వర్షపాతం 105 శాతం నమోదవుతుందని ఐఎండిచీఫ్ మృత్యుంజయ మహాపాత్ర వెల్లడించారు. న్యూఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 1971-2020 మధ్యకాలంలో దీర్ఘకాల సగటు 87 సెంటీమీటర్లు మాత్రమే ఉండేదని పేర్కొన్నారు. భారత ఉపఖండంలో సాధారణం కన్నా అతి తక్కువ వర్షపాతం ఏర్పడే ఎల్‌నినో పరిస్థితులు ఈసారి దాదాపు తక్కువే. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు రాష్ట్రాలలో అధిక వర్షాలు వస్తాయని అంచనా. మహారాష్ట్ర ఒడిశా, ఛత్తీస్‌గఢ్ కర్ణాటకలో ఇలాంటి పరిస్థితులే ఉంటాయని దక్షిణాది రైతుకి మంచి రోజులు వచ్చాయని, ఐఎండి రైతులకు ఎంతో ఉపశమనం కలిగించే వాతావరణ వివరాలు అందించింది. దేశ జనాభాలో దాదాపు 42.3 శాతం మందికి ఈనాటి వ్యవసాయం జీవనోపాధి కల్పిస్తోంది. ఇదే సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ ఆధారిత స్థూల జాతీయోత్పత్తి 18.2 శాతం మేరకు అభివృద్ధికి దోహదపడే కాలంగా పరిగణిస్తున్నారు. దక్షిణ భారతదేశంలో సమృద్ధిగా వర్షాలు పడటంఖాయం. విశేషంగా చెప్పుకోదగినది ఏమంటే వడగాడ్పులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక విపత్తుగా పరిగణిస్తూ నిర్ణయించి, ఎవరైనా వడదెబ్బకు గురై మరణిస్తే బాధిత కుటుంబానికి రూ.4 లక్షల పరిహారం ఇస్తామని ప్రకటించింది. ఇంత క్రితం వడదెబ్బ బాధితులకు ఆపద్బంధు పథకంకింద రూ. 50వేలు మాత్రమే ఉండేది. ఇక రైతుకు భీమా సౌకర్యం విషయానికొస్తే ఇన్సూరెన్స్ ప్రీమియం సొమ్మును కట్టించుకున్నా, మండలం ఒక యూనిట్‌గా భీమా విధానం ఉండడం వలన ఆ మండలం అంతా దెబ్బతింటే తప్ప దెబ్బ తిన్న రైతుకు వ్యక్తిగతంగా ఒనగూరే ప్రయోజనం ఏమీ ఉండదు. ఏదిఏమైనా వడగాల్పులు, అకాల వర్షాలు రైతుకు ఆందోళన కారణమే. దేశంలోనే రుతుపవన వేగాన్ని ప్రభావితం చేసే ఎల్‌నినో తాకిడి లేకపోవడం సర్వశుభకరం. ఇదిలా ఉంటే సాధారణ జనానికి ప్రస్తుతం పెరుగుతున్న ఎండలు చీకాకు తెప్పిస్తున్నాయి. దానికి తోడు ఎన్నో అవస్థలు ఇబ్బంది పెడుతున్నాయి. మొక్కలు నాటాలన్న స్పృహ లేనిప్రజల నిర్లక్ష్యపు చేష్టలతో పర్యావరణ విధ్వంసంపై దృష్టి పెట్టక పోవడంతో భానుడు చెలరేగిపోతున్నాడు. ఎండ వేడిమి, వడగాడ్పులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉత్తర భారతం క్రమంగా నిప్పుల కొలిమిలా తయారవుతోంది. గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ యేడాది చలికాలంవణికిస్తే.. ఎండాకాలం ఉడికిస్తోంది. ఇలాంటి విపరీత వాతావరణ పరిస్థితులకు కారణం పర్యావరణ విధ్వంసమే. పాలకులతో పాటు, ప్రజలు కూడా ఇందుకు బాధ్యులే. కొన్ని రోజులుగా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గిపోతోంది. మేఘాలు తొలగి పొడి వాతావరణంతో వేడిమి వలన రేడియేషన్ పెరిగి భూమి బాగావేడెక్కి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మే వరకు ఇదే పరిస్థితి కొనసాగనుందని వాతావరణ శాఖ నిపుణుల విశ్లేషణ. ఏయేటి కాయేడు దేశంలో ఎండలు మండిపోతున్నాయి. ఇకపోతే ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగాచెప్పుకోవాలి. భూగర్భజలాలను తోడేయడం, ఇనుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు ఇందుకు కారణమయ్యాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా మంచినీటి సమస్య కూడా తీవ్రమైంది. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణానికి, పచ్చదనానికి మధ్య అవినాభావ సంబంధం ఉంది. తెలుగురాష్ట్రాలు ఎండవేడిమికి అతలాకుతలమవుతున్నాయి. ఉష్ణోగతలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. మండే ఎండలకు తోడు రెండు రాష్ట్రాల్లోను తాగు నీటికి కటకట ప్రారంభమైంది. వాతావరణ మార్పులు రైతు జీవితాలను గందరగోళ పరుస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రైతును ఆదుకోవడంలో ప్రభుత్వాల బాధ్యత చెప్పుకోదగినది.

ఒక మనిషి అభివృద్ధికి, దిగజారడానికి స్వయంకృతమే కారణం అవుతుంది.


అబ్రహాంలింకన్

చేయగలిగే శక్తి ఉన్నవాడికంటే, చేయాలనే కోరిక ఉన్నవాడు ఎక్కువ చేయగలుగుతాడు.


జి.ముర్రే

# ప్రజావాక్కు



## టిఐఎస్‌లో తప్పులు సరిచేయాలి

టిచర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌లో చాలాపొరపాట్లు ఉన్నాయి. వాటిని సరిచేయడానికి ఉపాధ్యాయులకు డిడిఓ స్థాయిలో అవకాశం కల్పించాలి. తప్పులను సరిచేసేపని డిడిఓలకు అప్పగించాలి. డిసెంబర్ నెలనుంచి అప్డేట్ కోసం అవకాశం ఇస్తున్నామని ప్రస్తుతం సరిచేసుకోవడం సరికాదని అందువల్ల ఇప్పుడుజిల్లా విద్యాశాఖాధికారి వద్ద మాత్రమే అవకాశం ఇస్తున్నామని విద్యా శాఖ తెలుపుతోంది. టిచర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ నందు అప్లోడ్ చేసినప్పుడు ఉన్న సమాచారం, దాన్ని డిస్ప్లే అవుతున్న సమాచారానికి తేడా ఉంటున్నదని ఉపాధ్యాయ వర్గాలు తెలుపుతున్నాయి. టిచర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ నందు సాంకేతిక సమస్య వల్ల తప్పులు వస్తున్నాయి అనేది ఉపాధ్యాయులు చెబుతున్న సమాచారం. వీటిని సరిచేసుకునే అవకాశము ఉపాధ్యాయులకుఇవ్వకుండానే ఫెసియల్అటెండెన్స్ యాప్ నందు వివరాలు సరిగా ఉన్నాయని కన్ఫర్మేషన్ చేయమని ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయడం తగదు.

-వాసిలి సురేష్,నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

## టెట్ నిబంధనలు మార్చాలి

టెట్ నిర్వహణలో ఉమ్మడిరాష్ట్రంలో ఉన్ననిబంధనలు ఇప్పటికీ అలాగే ఉన్నాయి. వాటిలో కొన్ని లోపాలు ఉన్నాయి. జాతీయ ఉపాధ్యాయ శిక్షణ మండలి రూల్స్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు టెట్‌పరీక్ష నిర్వహణ చేస్తున్నాము అని చెప్పునప్పటికి కొన్ని రకాల వ్యత్యాసాలు ఉన్నాయి. డిగ్రీ, డి.ఎడ్ చేసిన వారికి టెట్‌పేపర్ 2లోపరిధిలో జరిగే కేంద్ర టెట్‌లో అనుమతిఇస్తున్నారు. ఉమ్మడిఆంధ్రప్రదేశ్‌లో కూడా నాలుగు సార్లు అనుమతి ఇచ్చి తెలంగాణలో తొలగించారు. రిజర్వేషన్ అంశాలుకూడా కేంద్ర రాష్ట్ర టెట్‌లో వేర్వేరు ఉన్నాయి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

## భూభారతికి వందనం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన సంస్కరణలో భాగంగా భూభారతి అనే కొత్తపథకం తీసుకురావడం సంతోషకరం. ఈ పథకం ద్వారా వ్యవసాయ భూములు ఇండ్ల స్థలాలకు సంబంధించిన సమస్యలు కూడా పరిష్కారం కావాలి. భూ కబ్జాలు కొంతవరకు నివారణ అవుతాయి. ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన భూములు ఈ చట్టంలో ప్రత్యేకంగా పొందుపరచాలి. భూసమస్యలు, భూ వివాదాలుపరిష్కరించాలి.

-పి. నర్సింహా రెడ్డి, నల్లగొండ జిల్లా

## వ్యవసాయంపై మక్కువ పెంచుకోవాలి

భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్‌పార్టీ మీద అసహ్యంతో జాతిపిత మహాత్మా గాంధీ గారి గురించి నవభారత నిర్మాత పండిట్ నెహ్రు గారి గురించి వక్ర చరిత్ర చెబుతూ, వీలైనప్పుడల్లా వాళ్ళను తక్కువ చేస్తూ పనికిమాలిన పటేల్ను పొగిడేస్తూ ముచ్చటగా మూడోసారి మోడీజీని ప్రధానిగా ఎన్నుకున్నందుకు మనకు తగిన శాస్తిజరిగింది. పేదవారికి, పెద్దవారితో చెలిమిఎప్పుడూ ప్రమాదమే. ఆనాటిరోజుల్లో నెహ్రూ కమ్యూనిస్టులతోనూ, రష్యాతో సరదాకి చెలిమి చేయలేదు. కమ్యూనిస్టులకి సమానత్వ భావం ఉంటుంది. పెట్టుబడిదారులు పేదవారిని ఉపయోగించుకుంటారు వారిని పొగుడుతూ ఉంటారు కేవలం పనిచేయించుకోవడానికే. ఊడిగం చేయించుకోవడానికే. మోడీగారు అమెరికాతో స్నేహానికి అర్రులు చాచుతూ ఉన్నారు. ట్రంప్ కంపు మన సరదా మనకు తీర్చేసింది. వ్యవసాయానికి పెద్దపీట వేయాలి. వ్యవసాయం చేయడానికి ప్రజలకు సాయం ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాధి నేతలు చేయాలి.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## చట్టాన్ని నిర్వీర్యం చేయడమే

కేంద్రం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల ఉపాధి హామీ లక్ష్యంనెరవేరడం కష్టంగా మారింది. భూమిని అభివృద్ధి చేసి సాగు యోగ్యంగా మార్చడం అనే పనిని చేయగలిగే పనుల నుండి కేంద్రం తీసివేయడం ఒక అనాలోచిత చర్య. అయితే దీనివల్ల నిరూపయోగం అయిన భూమిని చదును చేసి సాగు యోగ్యంగా మార్చడం మూలంగా ఎక్కువ మందికి ఒకే ప్లేస్ లో ఉపాధి దొరికే అవకాశం ఉంటుంది. అంత మాత్రమే కాదు ఎక్కువ మొత్తంలో సగటు కూలి లభిస్తుంది. ఇలా బహు విధాలుగా వ్యవసాయ కూలీలు బాగుపడే అవకాశం ఉంటుంది. ఇలాంటి పనిని తీసివేయడం దుర్మార్గమైన చర్య.

-భారత అవినాష్, జనగామ

## సర్వే ఫలితాలు నిరాశాజనకం

ఇటీవల రాష్ట్రంలో వివిధ పాఠశాల విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్ష చేసే సర్వేజరిగింది. ఫలితాలు నిరాశాజనకంగా ఉన్నాయి. విద్యార్థులు ఏకాగ్రత, ఉత్సాహంగా పాఠాన్ని, ఇంటి చదువునీ పట్టించక వృధా నష్టంకలిగించే వాటిలో నిమగ్నమవుతున్నారు. 15 ఏళ్ల వరకు ఉన్న వారిని పుస్తక పఠనం పై మంచి ఆసక్తి కలుగుతుంది. ఈ ప్రక్రియ సాధ్యమైన చోట్ల విద్యాభిమానులు, యువత, సంఘాల ప్రతినిధులతో చేస్తే చాలా మంచిది.

-బొల్లోజు మేఘానాథం, విశాఖపట్నం

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సంక్షోభంలో రొయ్యల సాగు!

**ఏ పంటఅయినా దేశ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి జరిగినప్పుడే ఆపంట సాగుచేసే రైతుల సేద్యం ఒడిదుడుకులు లేకుండా సాగుతుంది. అందుకు భిన్నంగా ఉన్నపంటలన్నీనేడు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. నేటి ఆక్వాసంక్షోభం అందులో భాగమే. దేశప్రజల కోసం కాకుండా, వ్యాపార లాభాల కోసం విదేశాలకు ఎగుమతే లక్ష్యంగా నేడు దేశంలో విచ్చలవిడిగా ఆక్వాసాగు జరుగుతున్నది. ఫలితంగా కొన్ని పంటల దిగుబడులు గణనీయంగా తగ్గి విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. అంతేకాకుండా ఆక్వాసాగువల్ల అనేక పర్యావరణ సమస్యలు ఏర్పడుతున్నాయి. దేశప్రజలకు ఆహారాన్ని అందించే విధంగా దేశంలో ఆక్వాసాగు పరిమితం కావాలి. దాణాఖర్చులు తగ్గేవిధంగా రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవటం లేదా సబ్సిడీ ఇవ్వటం చేయాలి. యూనిట్‌కు రెండున్నర రూపాయలకే అందించాలి. దేశీయంగానే ఎక్కువగా రొయ్యల విక్రయం జరగాలి. అప్పుడే ఆక్వాసాగు సంక్షోభం నుండి బయటపడుతుంది.**

బొల్లిముంత సాంబశివరావు

రొయ్యల సాగులో భారతదేశం ప్రపంచంలో రెండవ స్థానంలో ఉంది. చేపల ఉత్పత్తిలో మూడవ స్థానంలో ఉంది. 2021-22లో చేపల ఉత్పత్తి 16.24 మిలియన్ టన్నులు. ఇందులో ఆక్వాకల్చర్ నుండి 12.12 మిలియన్ టన్నులు. ప్రపంచ మత్స్యఉత్పత్తిలో భారతదేశం 10శాతం పైగా ఉంది. ఆక్వారంగం ప్రాథమిక స్థాయిలో 2.8 కోట్లకు పైగా మత్స్యకారులు ఉపాధిని పొందుతున్నారు. కోట్లాది రూపాయల విదేశీమారక ద్రవ్యం భారత ప్రభుత్వానికి లభిస్తున్నది. ఆంధ్రప్రదేశ్లో 3.9 లక్షల ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుతున్నది. ఇందులో 1.8 లక్షల ఎకరాల్లో రొయ్యల సాగు చేస్తున్నారు. మరో రెండు లక్షల ఎకరాల్లో చేపల సేద్యం జరుగుతున్నది. ఈసేద్యం కోసం 63,334 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. మొత్తం లక్షా 35 వేలమంది ఆక్వా కల్చర్ సాగు చేస్తున్నట్లు ఈక్రాపింగ్ ద్వారా తెలుస్తున్నది. వీరిలో 2.5 ఎకరాలలోపు సాగుచేస్తున్న రైతులు 95,277 మందికాగా, 2.5 నుంచి 5ఎకరాలలోపు సాగు చేస్తున్న వారు 22,358 మంది ఉన్నారు. 5 నుంచి 10 ఎకరాలు సాగు చేస్తున్నవారు 11,809 మంది ఉంటే, 10 ఎకరాల కన్నా ఎక్కువ సాగు చేస్తున్నవారు 6,398 మంది ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాలు తెలుపుతున్నాయి. ప్రతిసంవత్సరం రాష్ట్రానికి 18లక్షల టన్నుల ఆక్వాఉత్పత్తుల ద్వారా 66వేల కోట్ల ఆదాయం వస్తుంది. భారతదేశం నుంచి జరిగే ఆక్వా ఎగుమతుల్లో 40శాతం ఏపి నుంచే జరుగుతున్నది. రాష్ట్రం నుంచి ఎక్కువగా చైనా, అమెరికా, ఐరోపా దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. రొయ్యల చెరువుల ఫలితంగా తీరప్రాంత గ్రామాల భూములు ఉప్పునీటి భూములుగా మారటంతో తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు తాగునీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. తాగునీటి సమస్యతో పాటు రొయ్యల చెరువులు తీరప్రాంత ప్రజల జీవితాలను అల్లకల్లోలంగా మార్చింది. నష్టాలపాలైన చాలామంది చిన్న, సన్నకారు రైతులు ఉన్న ఆస్తులు అమ్ముకోవాల్సి వచ్చింది. మరొకవైపున కొద్దిమంది ఆక్వాసాగులో గుత్తాధిపత్యం వహించారు. సాంకేతిక పరికరాలతో అధిక రొయ్యల ఉత్పత్తి సాధించారు. ఆక్వా సాగు ఖర్చులు వేగంగా పెరిగాయి. అందుకు దాణా ధరల పెరుగుదల, కరెంట్ ఛార్జీలే కారణం. ఈ పెరుగుదల చిన్న సాగుదార్లకు భారంగా మారినా రొయ్యల ధర అనుకూలంగా ఉండటం వలన సాగును కొనసాగించారు. రొయ్యల సాగు ఎగుమతులపై ఆధారపడి ఉంది. మొత్తం సాగులో 90 శాతం ఎగుమతి జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్లో 27 ప్రాసెసింగ్ యూనిట్లు రొయ్యలను ఎగుమతి చేస్తున్నాయి. దేశీయ సాగుదార్లకు నాణ్యమైన వనామీ రొయ్యపిల్లలు లభ్యం కావటంలేదు. ఈ విషయంలో ఈక్వెడార్, ఇండోనేషియా, భారత్ కన్నా చాలాముందు ఉన్నాయి. అందువల్ల భారతదేశం కన్నా దిగుబడి ఎక్కువ ఉంది. ఫలితంగా భారత్ కన్నా ఆక్వా ఉత్పత్తులను తక్కువ ధరలకు ఎగుమతి చేస్తున్నాయి. ఈ దేశాల నుంచి మనదేశ సాగుదార్లు పోటీ ఎదుర్కొంటున్నారు. 2023-24లో రొయ్యల ఎగుమతి ద్వారా భారతదేశానికి 5.2 బిలియన్ల అమెరికా డాలర్ల ఆదాయం పొందింది. రాష్ట్ర జిడిపిలో ఆక్వారంగం కీలకపాత్ర ఉంది. 2023-24 ఆర్థికసంవత్సరంలో దేశంలో కోటి 84వేల టన్నుల మత్స్యఉత్పత్తులు జరగగా, 51.58 లక్షల టన్నుల ఉత్పత్తితో ఆంధ్రప్రదేశ్ దేశంలో మొదటి స్థానంలో ఉంది. రొయ్యల ఉత్పత్తిలో 76శాతం, చేపల ఉత్పత్తిలో 28శాతం,ఏపీలోనే జరుగుతున్నది. 2023-24 ఆర్థిక సంవత్సరంలోనే భారతదేశం నుంచి అమెరికాకు 2.55 బిలియన్ డాలర్ల సముద్ర ఆహార ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. అందులో 92శాతం రొయ్యలే. వ్యవసాయ



అనుబంధ రంగాల స్థూల ఆదాయ నిష్పత్తిలో 9.15శాతం ఆక్వారంగం నుంచే వస్తున్నది. రొయ్యల దాణా రేట్లు నిరంతరం పెరుగుతూ ఉంటే, గత మూడు సంవత్సరాలుగా రొయ్యల ధర తగ్గుతూ ఉంది. 2022లో 30కౌంట్రొయ్య ధర 600 నుండి 400లకు పడిపోయింది. 60 కౌంటధర 400 నుంచి 250రూపాయలకు, 80 కౌంట్ 310నుంచి 220 రూపాయలకు ధరతగ్గింది. ఫలితంగా రొయ్యసాగుదార్లు తీవ్రంగా నష్టపోయారు. ధరలు తగ్గి నష్టపోతున్న తమను ఆదుకోవాలని రొయ్యసాగు రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వం రొయ్యలకు మద్దతుధర ప్రకటించి రైతులకు మేలుచేసినట్లు చెప్పుకుంది. వంద కౌంట్ కిలోరొయ్యల సాగుకి 270 సాగు ఖర్చుగా ఉంటే, వైసీపీ ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర 210 రూపాయలు మాత్రమే. ఈ మద్దతు ధర రైతులకు ఏ మాత్రం ప్రయోజనకరంగా లేదు. వైసీపీ ప్రభుత్వం రొయ్యలసాగు రైతులకు విద్యుత్ యూనిట్‌కు 1.50 రూపాయలకే ఇస్తున్నట్లు ప్రకటించి దాన్ని ఆక్వాసాగు రైతులందరికీ సరఫరా చేసింది. ఏడాది గడిచిన తర్వాత చిన్నరైతులకే దాన్ని పరిమితం చేసి మిగతా రైతుల నుంచి యూనిట్‌కు 3.50 రూపాయలు వసూలు చేసింది. ఒక ఎకరాచెరువుకు నెలకు 7,700 యూనిట్లు అవసరం. యూనిట్‌కి 3.50 రూపాయల వలన ఆ నెలకు 26 వేలు చెల్లించాలి. ఇది ఆక్వారైతులకు చాలా భారంగా మారింది. అసలే సంక్షోభంలో ఉన్న ఆక్వా సాగుదారులను ట్రంప్ విధించిన సుంకాలు మరింత సంక్షోభంలోకి నెట్టింది. భారతదేశం నుంచి దిగుమతి చేసుకునే రొయ్యలపై 27శాతం సుంకాన్ని విధించాడు. ఇదికాక భారతదేశ రొయ్యలపై అమెరికా యాంటిడంపింగ్ డ్యూటీతోపాటు 5.7శాతం కౌంటర్వైలింగ్ సుంకం వసూలు చేస్తున్నది. ఈసుంకాలన్నీ కలిపి 35శాతంపైగా ఉన్నాయి. మొత్తం సుంకాలను కలుపుకుంటే లక్షరూపాయల విలువ చేసే రొయ్యలపై 35 వేల దాకా సుంకం కట్టాలి. దీనికి ప్యాకింగ్ ఖర్చులు అదనం. భారతదేశ నుంచి దిగుమతి చేసుకునే రొయ్యలపై 27 శాతం సుంకం విధించిన అమెరికా ఈక్వెడార్ వంటి ఎగుమతిదారులపై 10శాతం సుంకం మాత్రమే విధించింది. వియత్నాం, థాయిలాండ్, జపాన్ దేశాలు, భారతదేశం నుంచి షీపుడాస్ కొనుగోలు చేసివాటిని ప్రాసెస్చేసి అమెరికాకు ఎగుమతి చేస్తాయి. ఇప్పుడు అమెరికా విధించిన సుంకంవల్ల ఆదేశాలు భారత్ నుంచి ఆర్డర్లు రద్దు చేసుకున్నాయి. మరొక వైపున రైతుల నుంచి సేకరణను ఎగుమతి దారులు రద్దు చేసుకున్నారు. యూరోపియన్ యూనియన్లో భారత ఎగుమతిదారులు 50శాతం తనిఖీ రేట్లు, 4నుండి 7శాతం దిగుమతి సుంకంతో సహా నానా టారిఫ్ అడ్డంకులు ఎదుర్కొంటున్నారు. వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ దేశాలతో ఫ్రీట్రేడ్ అగ్రిమెంట్ కింద జీరో డ్యూటీని పొందాయి. దీనివల్ల వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ మార్కెట్‌ను ఆక్రమించాయి. అమెరికా సుంకం పేరుతో భారత వ్యాపారులందరూ సిండికేట్‌గా ఏర్పడి రొయ్యల కొనుగోలు ధరలు తగ్గించారు. ఫలితంగా రొయ్యసాగుదార్లు తీవ్రనష్టాలను ఎదుర్కొంటున్నారు. నష్టాలతో ఆక్వాసాగుచేయలేమని పశ్చిమగోదావరి జిల్లాలో ఆక్వా సాగుకి పంటవిరామం ప్రకటించారు. ఆక్వా సంక్షోభంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కమిటీవేసి, కేంద్రానికిలేఖ రాసి చేతులు దులుపుకున్నారు. ఏ పంటఅయినా దేశ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి జరిగినప్పుడే, ఆపంట సాగు చేసే రైతుల సేద్యం ఒడిదుడుకులు లేకుండా సాగుతుంది. అందుకు భిన్నంగా ఉన్నపంటలన్నీ నేడు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. నేటి ఆక్వా సంక్షోభం అందులో భాగమే. దేశప్రజల కోసం కాకుండా, వ్యాపార లాభాల కోసం విదేశాలకు ఎగుమతే లక్ష్యంగా నేడు దేశంలో విచ్చలవిడి ఆక్వా సాగు జరుగుతున్నది. ఫలితంగా కొన్ని పంటల దిగుబడులు గణనీయంగా తగ్గి విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాము. అంతేకాకుండా ఆక్వా సాగువల్ల అనేక పర్యావరణ సమస్యలు ఏర్పడుతున్నాయి. దేశ ప్రజలకు ఆహారాన్ని అందించే విధంగా దేశంలో ఆక్వాసాగు పరిమితం కావాలి. దాణా ఖర్చులు తగ్గేవిధంగా రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవటం లేదా సబ్సిడీ ఇవ్వటం చేయాలి. యూనిట్‌కు రెండున్నర రూపాయలకే అందించాలి. దేశీయంగానే ఎక్కువగా రొయ్యల విక్రయం జరగాలి. అప్పుడే ఆక్వాసాగు సంక్షోభం నుండి బయటపడుతుంది. ●

# ఆత్మవిశ్వాసంతో విజయపథంలోకి!

మామిండ్ల శ్రీనివాస్

పరీక్షలు విద్యార్థుల జీవితంలో ఒక భాగం. అవి మనం నేర్చుకున్నవి ఎంత వరకు అర్థమైందో అంచనా వేయడానికి ఉపయోగపడతాయి. కానీ, పరీక్షలే జీవితం అన్న భావన పూర్తిగా తప్పు. జీవితం అనేక అవకాశాలు, అనేక అనుభవాలతో కూడి ఉంటుంది. ఒక పరీక్షలో విఫలమయితే జీవితం మొత్తం అంధకారంగా మారిపోదు. ప్రతి పరీక్ష ఓ అంచనా మాత్రమే, కానీ అది విజయం లేదా వైఫల్యాన్ని నిర్దేశించే చివరి అంకం కాదు. ఈ రోజుల్లో విద్యార్థులు పరీక్షల ఒత్తిడికి గురవుతున్నారు. మంచి ర్యాంకులు, అత్యుత్తమ మార్కుల కోసం శ్రమిస్తూ మానసికంగా ఒత్తిడికి లోనవుతున్నారు. కొందరు విద్యార్థులు పరీక్షలలో విఫలమైతే ఆత్మవిశ్వాసాన్ని కోల్పోతున్నారు. మరికొందరు తీవ్ర మానసిక సంఘర్షణకు గురై కుంగిపోతున్నారు. ఇది వారి భవిష్యత్తును ప్రభావితం చేసే ప్రమాదం ఉంది. వాస్తవానికి, ఒక పరీక్షలో వచ్చిన మార్కులు వారి జీవితాన్ని నిర్ణయించలేవు. ప్రతివ్యక్తికీ ప్రత్యేకమైన సామర్థ్యాలు ఉంటాయి. కొంతమందికి గణితం బలంగా ఉండవచ్చు, మరికొందరికి భాషలు, సైన్స్, కళలు, క్రీడలు బలంగా ఉండవచ్చు. మార్కులు మాత్రమే కాదు, మన నైపుణ్యాలు, సృజనాత్మకత, ఆలోచనా విధానం కూడా మన విజయంలో కీలక పాత్ర వహిస్తాయి. విజయానికి మార్గాలు అనేకం పరీక్షలలో విఫలమైన వారు జీవితంలో గొప్ప విజయాలు సాధించిన అనేక ఉదాహరణలు ఉన్నాయి. అల్బర్ట్ ఐన్‌స్టీన్ చిన్నప్పుడు మంచి విద్యార్థి కాలేదు, కానీ ఆయన ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త అయ్యారు. థామస్ అల్వా ఎడిసన్ అనేకసార్లు విఫలమయ్యారు, కానీ ప్రపంచాన్ని మార్చిన పరిశోధనలు చేశారు. ఇవే కాకుండా, జీవితంలో విజయం అనేక మార్గాల్లో సాధించవచ్చు. ఒక రంగంలో విఫలమైనప్పుడే, ఇంకో రంగంలో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుంది. మనకు ఆసక్తి ఉన్న విషయాలను అర్థంచేసుకుని, వాటిని అభివృద్ధి చేసుకుంటే, మరింత మంచి భవిష్యత్తును సృష్టించుకోవచ్చు. పరీక్షలు అనేవి ఒకఅంచనా మాత్రమే పరీక్షలు అవసరమే, కానీ అవి మన వ్యక్తిత్వాన్ని నిర్ణయించలేవు. విద్య అనేది మార్కులకే పరిమితంకాదు. మంచి వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, పరిశీలనా శక్తి, క్రమశిక్షణ కూడా విజయానికి కీలకం. విద్యార్థులు పరీక్షలపై భయపడకుండా, వాటిని ఒక అవకాశంగా భావించాలి. ఒక పరీక్షలో సరిగ్గా రాయకపోయినా, తదుపరి అవకాశాలను వినియోగించుకోవచ్చు. ప్రతిసారి కొత్తగా నేర్చుకోవడానికి ప్రయత్నించాలి. విఫలమైనా మనలో ఉన్నశక్తిని గుర్తించి, ముందుకుసాగాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భూమిక తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై ఎక్కువ ఒత్తిడి తేవకూడదు. పరీక్షలు ముఖ్యమైనవే, కానీ అవి జీవితాన్ని నిర్ణయించే అంశాలు కావు. పిల్లలకు ప్రోత్సాహం ఇవ్వాలి, వారి ఆసక్తులను గుర్తించాలి. వాళ్లను మార్కుల కోసం ఒత్తిడికి గురిచేయకుండా, వారి నైపుణ్యాలను మెరుగుపరిచేలా ప్రేరేపించాలి. పరీక్షలు కేవలం ఒక అంచనా వేసే పద్ధతి మాత్రమే. అవి జీవితాన్ని నిర్ణయించలేవు. ఒకసారి మార్కులు తక్కువ వచ్చినా, అది జీవితాంతం ప్రభావం చూపదు. కష్టపడి పని చేస్తే, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే, విజయం తప్పక వస్తుంది. కాబట్టి, విద్యార్థులు పరీక్షలకు భయపడాల్సిన అవసరం లేదు. పరీక్షలు జీవితంలో ఒక భాగం మాత్రమే, గమ్యం కాదు. విజయానికి అనేక మార్గాలు ఉన్నాయి. పట్టుదలతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే, నిజమైన విజయం సాధించవచ్చు. ●

# రాయల్ డిసీజ్ పై అవగాహనే ప్రధానం

డి. జె మోహన రావు

ప్రపంచ రక్తస్రావ రుగ్మతల సంఘం (వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ హిమోఫీలియా డబ్ల్యుఎఫ్హెచ్) స్థాపకులు ఫ్రాంక్ ష్నాబెల్ పుట్టినరోజును పురస్కరించుకుని విశ్వవ్యాప్తంగా ప్రపంచ హిమోఫిలియా దినోత్సవాన్ని 1989 నుండి ప్రతీ ఏడాది ఏప్రిల్17న హిమోఫిలియాతో పాటుగా ఇతర జన్యు రక్తస్రావ రుగ్మత వ్యక్తుల జీవితాలను మెరుగుపరిచేందుకు అంకితమైన లాభాపేక్షలేని అంతర్జాతీయసంస్థ ప్రపంచ రక్తస్రావ రుగ్మతల సంఘం ఆధ్వర్యంలో జరుపుతారు. ఈ సంస్థని 1963లో ఫ్రాంక్ ష్నాబెల్ స్థాపించారు. ఈయన తీవ్రమైన హిమోఫిలియాతో జన్మించారు. ఈసంస్థ ప్రధాన కార్యాలయం కెనడాలోని మాంట్రియల్‌లో ఉంది. ఇది 147 దేశాలలో సభ్య సంస్థలను కలిగిఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థనుండి అధికారిక గుర్తింపు పొందింది. ఈ రోజున రక్తస్రావం రుగ్మతలతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్యచికిత్స కోసం అవగాహన కలిగిస్తారు. ఈ సంవత్సరం థీమ్ అందరికీ అందుబాటులోఉంది. రక్తస్రావ రుగ్మతలు ఉంటూ నిర్ధారణ చేయబడిన మహిళలు, బాలికలు ఇప్పటికీ ఉన్నారని, ఒక వేళ వ్యాధి మూలాలు ఉన్నవారికి తక్కువ సేవలు అందుతున్నాయని, వీటిని మార్చవలసిన బాధ్యత సమాజానికి ఉందని ఈ ఇతివృత్త సారాంశం. ఇతివృత్తం కేవలం అవగాహన గురించి మాత్రమే కాదు. లింగంతో సంబంధం లేకుండా అందరూ వారికి అవసరమైన రోగ నిర్ధారణ, చికిత్స, సంరక్షణను పొందేలా చూసుకోవాలని, ఈ సంవత్సరం ఇతివృత్తం ఆరోగ్య సంరక్షణలో సమానత్వ ప్రాముఖ్యతను, రక్తస్రావం రుగ్మతలు ఉన్న మహిళలు, బాలికల అవసరాలకు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు కలుపుకొని ప్రతిస్పందించేలా ఉండవలసిన అవసరాన్ని నొక్కి చెబుతుంది. ప్రపంచ హిమోఫిలియా దినోత్సవం 2025 అనేది రక్తస్రావం రుగ్మతలు వివక్ష చూపవని, మన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు కూడా వివక్ష చూపకూడదని గుర్తుచేస్తుంది. హిమోఫిలియా, ఇతర రక్తస్రావ రుగ్మతల గురించి అవగాహన పెంచడం. ఈ పరిస్థితుల వల్ల బాధపడే వ్యక్తులకు మద్దతును అందించడం. రోగ నిర్ధారణ చికిత్సకు మెరుగైన ప్రాప్యత కలిగించడం ప్రధాన లక్ష్యాలు. హిమోఫిలియా వ్యాధి మొదటిగా పురాతన ఈజిప్టులో కనిపించింది. అయితే 19వ శతాబ్దంలో ఇంగ్లాండ్‌కు చెందిన విక్టోరియా రాణి ద్వారా ఈ వ్యాధి ఆమె వారసులకు వ్యాపించింది. అలాగే 19, 20వ శతాబ్దాలలో ఇంగ్లండ్, జర్మనీ, రష్యా, స్పెయిన్ రాజకుటుంబాలను ప్రభావితం చేసినందున ఈ వ్యాధిని కొన్నిసార్లు రాయల్ డిసీజ్ లేదా రాజరిక వ్యాధి అని పిలుస్తారు. హిమోఫిలియా అరుదైన జన్యుపరమైన వంశపారంపర్య రక్తస్రావ రుగ్మత. దీనిలో రక్తం సాధారణంగా గడ్డకట్టదు. రక్త ప్రసరణ వ్యవస్థలో రక్తం గడ్డకట్టడానికి కొన్ని రసాయనాలు ఉంటాయి. వాటిని గడ్డకట్టే కారకాలని అంటారు. ఇవి రక్తం గడ్డకట్టడానికి సహాయపడతాయి. ఒక




వ్యక్తి రక్తంలో ఈ కారకాలు సాధారణ మొత్తంలో లేనప్పుడు లేదా రక్తం గడ్డకట్టడానికి అవసరమైన గడ్డకట్టే కారకం ప్రోటీన్‌లను తయారుచేయడానికి సూచనలను అందించే జన్యువులలో పరివర్తన (మ్యుటేషన్) లేదా మార్పువల్ల హిమోఫిలియా సంభవిస్తుంది. ఈవ్యాధిఉన్న వారికి చిన్నగాయాల నుండికూడా దీర్ఘకాలిక రక్తస్రావం జరుగుతుంది. ఈ వ్యక్తులు గాయపడినప్పుడు, శస్త్రచికిత్స చేయించుకున్నప్పుడు ఎక్కువసేపు రక్తస్రావం అవుతుంది. కొన్ని సందర్భల్లో కీళ్ల లో, మెదడులో కూడా అంతర్గత రక్తస్రావం సంభవించవచ్చు. ఫ్యాక్టర్ 8ప్రోటీన్ లోపం హిమోఫిలియా-ఎ, ఫ్యాక్టర్ 9 ప్రోటీన్ లోపం హిమోఫిలియా -బి, ఫ్యాక్టర్ 9 ప్రోటీన్ లోపం హిమోఫిలియా -సి వ్యాధులను కలుగజేస్తాయి. దీనికి కారణమయ్యే జన్యువు 'ఎక్స్' క్రోమోజోములో ఉంటుంది. అందువలన పురుషులు ఎక్కువగా ప్రభావి తమవుతారు. ఈ జన్యువును కలిగిన తల్లి ఒక వేల మగ బిడ్డను ప్రసవిస్తే ఆ అబ్బాయి కూడా ఈ వ్యాధి బారినపడే అవకాశం యాభై శాతం, అదే ఆడ పిల్లకు జన్మనిస్తే ఆ పాప క్యారియర్‌గా ఉండే ప్రమాదం యాభై శాతం ఉంది. అందువల్ల హిమోఫిలియా పురుషులలో ఎక్కువగా కనిపిస్తుంది. అయినప్పటికీ ఇది స్త్రీలను ప్రభావితం చేస్తుంది. దీనివల్ల అమ్మాయిలలో ఋతుస్రావం, ప్రసవానికి ఇబ్బందులు ఏర్పడతాయి. ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యాధిగలవారు సుమారు నాలుగు లక్షల మంది ఉన్నారు. వాస్తవంగా ప్రపంచవ్యాప్తంగా హిమోఫిలియాతో నివసిస్తున్న వారిలో 75శాతం కంటే ఎక్కువ మందిని ఇంకా గుర్తించలేదు. అన్ని దేశాల జాతుల మధ్య సమానంగా పంపిణీచేయబడింది. ఇది పదివేలసజీవ జననాలలో ఒకరికి ఈ వ్యాధిసోకే అవకాశం ఉంది. మొత్తం హిమోఫిలియా జనాభాలో 80శాతం నుండి85శాతం వరకు హిమోఫిలియా 'ఎ' రకం వారు ఉన్నారు. భారతదేశంలో సుమారు 1,36,000 మంది బాధితులు ఉన్నారు. ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉండవచ్చు. ఎందుకంటే ఈ వ్యాధి నిర్ధారణ కానివారు చాలామంది ఉండవచ్చు. ప్రపంచంలో మనదేశం రెండవ స్థానంలో ఉంది. వ్యాధి ఉన్న వారి మోకాలు, మోచేతులు, చీలమండలు, కణజాలం, కండరాలలో కూడా భారీ అంతర్గత రక్తస్రావం ఏర్పడుతుంది. ప్రభావిత ప్రాంతాల్లో వాపు, నొప్పివంటి పరిణామాలకు దారితీస్తుంది. ప్రభావితమైన శరీర భాగాలకు శాశ్వత నష్టం కలుగుతుంది. ముఖ్యంగా మెదడులో రక్తస్రావం జరిగినప్పుడు అది ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంది. తేలికపాటి లేదా మితమైన హిమోఫిలియా బాల్యం లేదా కౌమారదశలో కనిపిస్తుంది. వీరిలో ఆకస్మిక రక్తస్రావం అసాధారణం. తీవ్రమైన హిమోఫిలియా సాధారణంగా జీవితంలోనిమొదటి కొన్ని నెలల్లో కనబడుతుంది. వీళ్ళల్లో తరచుగా అంతర్గత రక్తస్రావం జరుగుతుంది. ఇది బహుళ అవయవాలపై ప్రభావం చూపుతుంది. కీళ్ళల్లో రక్తస్రావం తరచుగా పునరావృతమైతే కీళ్ళ హిమోఫిలియాకు దారితీస్తుంది. హిమోఫిలియా అనేది వంశపారంపర్యంగా వచ్చేవ్యాధి కావున దీనిని నివారించలేం. వీరు శస్త్రచికిత్సలు, దంత చికిత్సలకు ముందు వైద్యులకు తెలియజేయాలి. సమతుల్య ఆహారం, సరైన పోషకాహారం హిమోఫిలియా ఉన్నవారుసాధారణ జీవితాన్ని గడపడానికి సహాయపడతాయి. సరైనచికిత్స, జాగ్రత్తలతో హిమోఫిలియా ఉన్నవారు సాధారణ జీవితం గడపగలరు. ●

# 4 నెలల్లో 85 వేల వీసాలు జారీచేసిన చైనా!



## భారత్‌పట్ల అంతకంతకూ పెరుగుతున్న బంధం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** అమెరికాతో వాణిజ్య యుద్ధం చేస్తున్న చైనా, ఇప్పుడు అనివార్యంగా భారతదేశానికి తన స్నేహ హస్తం చాస్తోంది. ఇప్పటికే ట్రంప్ చైనా ఉత్పత్తులపై సుంకాలను 245శాతానికి పెంచేసారు. అయినా కూడా చైనా వెనకడుగు వేయడంలేదు. సరికదా తనకు పొరుగునే ఉన్న భారత్‌తో కలిసి పనిచేసేందుకు తహతహలాడుతోంది. ఇందుకు సూచనగా భారత్‌లోని చైనా రాయబార కార్యాలయం, ఈ ఏడాది జనవరి 1 నుంచి ఏప్రిల్ 9 మధ్య భారతీయ పౌరులకు 85,000 కంటే ఎక్కువ వీసాలను జారీ చేసింది. ఇరుదేశాల ప్రజల మధ్య ఉన్న సంబంధాలను మరింత పెంపొందించడానికి చైనా చేస్తున్న ప్రయత్నంగా దీనిని చెప్పుకోవచ్చు. గతంలో ఎన్నడూ లేని విధంగా చైనా ఇప్పుడు భారతీయులకు అధికంగా వీసాలు ఇస్తోంది. చైనా 2023 సంవత్సరం మొత్తానికి 1,80,000 ఇస్తే, ఈ ఏడాది మొదటి 4 నెలల్లోనే 85,000కు పైగా వీసాలు జారీ చేసింది. దీనికి ప్రధాన కారణం, గతేడాది చైనా వీసా దరఖాస్తు విధానాన్ని మార్చింది. అనేక సడలింపులు కూడా ఇచ్చింది.

ఈ నయా వీసా నిబంధనల ప్రకారం, భారతీయ దరఖాస్తుదారు ఇకపై చైనా వీసా కోసం దరఖాస్తు సమర్పించే ముందు ఆన్‌లైన్‌లో అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోవాల్సిన అవసరం లేదు. నేరుగా వీసా కేంద్రాల్లోనే ఆ పని పూర్తి చేయవచ్చు. 180 రోజుల కంటే తక్కువ కాలం చైనాలో బస చేయడానికి వీసా కావాలన్నా, స్వల్పకాలిక, సింగిల్, డబుల్ ఎంట్రీ వీసాలు కావాలన్నా గతంలో వేలిముద్రలు, బయోమెట్రిక్ డేటాను అందించాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు ఆ అవసరంలేదు. అంతేకాదు చైనా రాయబార కార్యాలయం వీసా దరఖాస్తు రుసుములను కూడా తగ్గించింది. అమెరికా అధ్యక్షుడు పలు దేశాలపై ప్రతీకార సుంకాలు విధించి వాణిజ్య యుద్ధం ప్రారంభించారు. దీనితో ప్రపంచ మార్కెట్లు భారీగా నష్టపోయాయి. దీనితో కాస్త వెనక్కు తగ్గిన ట్రంప్, చైనా మినహా మిగతా దేశాలకు 90రోజులపాటు టారిఫ్‌రిలీఫ్ ఇచ్చారు. కానీ చైనాపై సుంకాల మోతమోగించారు. ఏకంగా 245శాతానికి సుంకాలు పెంచారు. దీనితో అమెరికాపై 125 శాతం మేర సుంకాలు విధించి చైనా ప్రతీకారం తీర్చుకుంది. దీనితో ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ఆర్థికశక్తుల మధ్య వాణిజ్యయుద్ధం తారస్థాయికి చేరింది. ఈ నేపథ్యంలోనే అమెరికాతో జరుగుతున్న వాణిజ్య యుద్ధంలో,తమకు మద్దతుగానిలవాలని భారత్, సహాపలుదేశాలను చైనాకోరింది. భారత్‌లోని చైనా రాయబారకార్యాలయ ప్రతినిధి యు జింగ్ గతవారం మాట్లాడుతూ, చైనా,భారత్ ఆర్థిక, వాణిజ్య సంబంధం పరస్పర ప్రయోజనంపై ఆధారపడి ఉంటుంది. అందుకే రెండు అతిపెద్ద అభివృద్ధి చెందుతున్న దేశాలుగా ఇండియా, చైనాలు ఐక్యంగాఉండి, అమెరికా వాణిజ్య యుద్ధానికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు.




## సిఇసి, ఇసిల నియామకంపై
# మే 14న విచారణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** సిఇసి, ఇసిల నియామక చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించేందుకు సుప్రీంకోర్టు తేదీని నిర్ణయించింది. అన్ని పిటిషన్లపై మే 14న విచారించనున్నట్లు సర్వోన్నత న్యాయస్థానం తెలిపింది. ఓ పిటిషన్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్.. ఈవిషయంలో త్వరగా విచారణ జరపాలని సర్వోన్నత న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం వచ్చే నెలలో విచారణకు తేదీని నిర్ణయించింది. భూసేకరణతో పాటు అనేక ఇతర కీలకమైన కేసులను ఈ రోజు ధర్మాసనం విచారిస్తుందని జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. అయితే, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగిస్తూ 2023లో కేంద్రం చట్టాన్ని తీసుకువచ్చింది. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టగా ఆమోదం పొందింది. అయితే, కమిటీ నుంచి సుప్రీంకోర్టు సిజెఐని తొలగించి కేంద్ర న్యాయశాఖ మంత్రికి చోటు కల్పించడంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. కొత్త చట్టాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్జీవో అయిన అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) తరఫున ప్రశాంత్ భూషణ్ సుప్రీం కోర్టులో హాజరయ్యారు. ఎన్నికల కమిషనర్లను ప్రధాని, ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన స్వతంత్ర కమిటీ నియమించాలని ఆయన గతంలో కోర్టును కోరారు. అలాకాకుండా ప్రభుత్వమే నియమిస్తే ప్రజాస్వామ్యానికి ప్రమాదమని సుప్రీంకోర్టు 2023లో ఇచ్చిన తీర్పు హెచ్చరించిందని.. కానీ, ఆ కమిటీలో ప్రధాన న్యాయమూర్తిని తొలగిస్తూ మంత్రికి చోటిస్తూ కేంద్రం కొత్త చట్టం తెచ్చిందన్నారు. చట్టాన్ని సవాల్ చేస్తూ కాంగ్రెస్ నేత జయా ఠాకూర్‌తో పాటు పలువురు సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు.




## లాకమిషన్ చైర్మన్‌గా
# దినేశ్ మహేశ్వరి బాధ్యతల స్వీకరణ

**న్యూఢిల్లీ:** సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ దినేశ్ మహేశ్వరి 23వ లా కమీషన్ చైర్ పర్సన్‌గా నియమితులయ్యారు. లా కమీషన్ చైర్మెన్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు న్యాయవాది హితేశ్ జైన్, ప్రొఫెసర్ డీపీ వర్మలు కమీషన్‌లో సభ్యులుగా నియమితులయ్యారు. ఏప్రిల్ 15,2025 నాడు వాళ్లు ఛార్జ్ తీసుకున్నారు. ఆగస్టు 31, 2027న వాళ్ల పదవీ కాలం పూర్తి అవుతుంది. కేంద్ర న్యాయ మంత్రిత్వాశాఖ దినేశ్ మహేశ్వరి నియామకంపై ట్వీట్ చేసింది.

రాజస్థాన్‌లో సుమారు రెండు దశాబ్దాల పాటు లాయర్‌గా జస్టిస్ మహేశ్వరి ప్రాక్టీసు చేశారు. ఆ తర్వాత 2004లో ఆయన రాజస్థాన్ హైకోర్టు బెంచ్‌కు పదోన్నతి పొందారు. అలహాబాద్ హైకోర్టులో జడ్జిగా చేశారు. మేఘాలయా హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా, కర్నాటక హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా కూడా చేశారు. 2019 జనవరిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఆయన పదోన్నతి పొందారు. 2023 మేలో రిటైర్ అయ్యే వరకు ఆయన సుప్రీంకోర్టులో జడ్జిగా చేశారు. లా కమీషన్ సభ్యుడిగా నియమితులైన హితేశ్ జైన్ పరినం లా అసోసియేట్స్‌లో మేనేజింగ్ పార్టనర్‌గా ఉన్నారు. ముంబై ప్రదేశ్ బిజెపిలో వైస్ ప్రెసిడెంట్‌గా చేస్తున్నారు. రెండు దశాబ్ధాల నుంచి ఆయన లాయర్‌గా ప్రాక్టీస్ చేస్తున్నాడు. సివిల్, క్రిమినల్, కమర్షియల్, రాజ్యాంగ అంశాల్లో అనుభవం ఉన్నది. మహారాష్ట్ర తరపున ముంబై హైకోర్టులో, సుప్రీంకోర్టులో స్పెషల్ కౌన్సిల్‌గా హాజరయ్యారు. 22వ భారత లా కమీషన్‌లో ప్రొఫెసర్ వర్మ పూర్తి స్థాయి సభ్యుడిగా చేశారు. న్యాయ విద్య బోధనలో ఆయనకు నాలుగు దశాబ్ధాల అనుభవం ఉన్నది. పబ్లిక్ ఇంటర్నేషనల్ లా, మానవ హక్కుల చట్టాల్లో ఆయన విశేష అనుభవం ఉన్నది. నేషనల్ జుడిషియల్ అకాడమీలో 2017 నుంచి 2020 వరకు అదనపు డైరెక్టర్‌గా చేశారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో లా కమీషన్ నాన్ స్టాట్యుటరీ బాడీగా పనిచేస్తుంది. దేశ చట్టాలపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తుంది. సవరించాల్సిన చట్టాలను, రద్దు చేయాల్సిన చట్టాల గురించి లాకమీషన్ తననిర్ణయాలను వెల్లడిస్తుంటుంది. న్యాయం అందరికి అందేరీతిలో, న్యాయ విభాగంలో పరిపాలన సక్రమంగా సాగే రీతిలో లా కమీషన్ వ్యవహరిస్తుంది.

# వక్ఫ్‌చట్టంపై దాఖలయిన పిటిషన్ల విచారణ షురూ!




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** వక్ఫ్ (సవరణ)చట్టం2025 చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం ప్రారంభించింది. సిజెఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కెవి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం పిటిషన్లపై విచారణ చేపట్టింది. కేంద్రం తెచ్చిన వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ ఇప్పటి వరకు సర్వోన్నత న్యాయస్థానంలో దాదాపు పది పిటిషన్ల దాఖలయ్యాయి. ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎంపీలు మహమ్మద్ జావేద్, మహువా మొయిత్రా, జియా ఉర్ రెహమాన్, మనోజ్ కుమార్ ఝా, అమనాతుల్లా ఖాన్‌తో పాటు మణిపూర్ ఎమ్మెల్యే షేక్ నూరుల్ హాసన్‌తో పాటు పలు పార్టీలు, ముస్లిం సంఘాలు పిటిషన్లు దాఖలు చేశాయి. అయితే, ఈ పిటిషన్లను విచారించే ముందు తమ వాదనలు వినాలని అసోం, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, హర్యానా, మహారాష్ట్ర ప్రభుత్వాలు సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరాయి. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం సైతం కేవియెట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. విచారణకు ముందు సుప్రీం కోర్టు తమ ఎదుట రెండు ప్రశ్నలు ఉన్నాయని పేర్కొంది. మొదటిది కేసును విచారించాలా? లేదంటే హైకోర్టుకు అప్పగించాలా? అని.. రెండోది న్యాయవాదులు వాదించాలనుకుంటున్న అంశాలపై తెలిపింది. ఓ పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. పార్లమెంట్ చట్టం ద్వారా మత విశ్వాసంలో కీలకమైన అంతర్భాగ అంశాల్లో తల దూర్చడమేనంటూ వాదనలు ప్రారంభించారు. ఆర్టికల్ 25, 26లకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం ఉందని సుప్రీంకోర్టుకు తెలిపారు. 'చట్టం ప్రకారం' అనే పదాలు అనే పదాలు ముస్లిం మతానికి సంబంధించిన ముఖ్యమైన ఆచారాన్ని ప్రభావితం చేస్తాయని, ఈ పదబంధం ఇస్లాం మతానికి సంబంధించి మౌలికమైన ఆచారాలను దూరం చేస్తుందనిపేర్కొన్నారు. వక్ఫ్‌అలల్ ఔలాద్‌ను సృష్టించినప్పుడు మహిళల వారసత్వ హక్కులను నిరాకరించరాదని..దీనిపై ప్రభుత్వం ఎలా నిర్ణయం తీసుకోగలదన్నారు.

ఎవరైనా వక్ఫ్‌ను స్థాపించాలనుకుంటే.. అతను ఐదేళ్లు ఇస్లాంను పాటిస్తున్నాడని నిరూపించుకోవాల్సి ఉందని.. ఆస్తుల సర్వే బాధ్యత కలెక్టర్‌కు ఇచ్చారని.. ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. గతంలో ముస్లింలు మాత్రమే వక్ఫ్ కౌన్సిల్, బోర్డులో భాగమని.. సవరణ తర్వాత హిందువులు కూడా భాగంకావొచ్చని.. ఇది పార్లమెంటరీ చట్టం ప్రాథమిక హక్కులను ప్రత్యక్షంగా ఉల్లంఘించడమేనన్నారు.

ఈ సందర్భంగా హిందువు లకు సంబంధించిన వారసత్వ విషయాల్లోనూ ప్రభుత్వం చట్టం చేసిందని, ముస్లిం సమాజం కోసం సైతం పార్లమెంట్ చట్టం చేసిన విషయాన్ని గుర్తు చేసిన సీజేఐ సంజీవ్ ఖన్నా.. ఇందులో తప్పేముందని ఇందులో తప్పేముం దని ప్రశ్నించారు. ఆర్టికల్ 26 అనేది సెక్యులర్ అని.. ఇది అన్ని మతాలకు వర్తిస్తుందన్నారు. ఈ సందర్భంగా జామా మసీదు అంశాన్ని సైతం ధర్మాసనం ఎదుట కపిల్ సిబల్ లేవనెత్తారు. అయితే, జామా మసీదుతో పాటు అన్ని పురా తన స్మారక చిహ్నాలును కాపాడబడుతాయని సీజేఐ పేర్కొన్నారు.

## వెంటిలేటర్‌పై ఉన్న ఎయిర్‌హోస్టెస్‌పై లైంగికదాడి

**గురుగ్రామ్, ఏప్రిల్ 16:** అస్వస్థతకు గురై వెంటిలేటర్‌పై ఉన్న ఓ ఎయిర్ హోస్టెస్‌పై హర్యానాలోని గురుగ్రామ్‌లో ఉన్న ఒక ఆస్పత్రి సిబ్బంది ఒకరు లైంగిక దాడికి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం పోలీసులు సిసిటివి ఫుటేజీని పరిశీలిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, ఎయిర్ హోస్టెస్‌గా పనిచేస్తున్న మహిళ (46) కంపెనీ తరఫున శిక్షణ కోసం గురుగ్రామ్ వచ్చి, ఓ హోటల్‌లో బస చేశారు. ఈనెల 5న హోటల్‌లో ఉన్న ఈత కొలనులో స్విమ్మింగ్ చేస్తుండగా కింద పడి అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను వెంటనే సమీపంలోని ప్రముఖ ఆసుపత్రిలో చేర్పించారు. అత్యవసర చికిత్స నిమిత్తం ఐసీయూలోని వెంటిలేటర్‌పై ఉంచారు. ఆ మరుసటి రోజే తనను ఆసుపత్రినుంచి డిశ్చార్జ్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొంది. ఏప్రిల్ 6న వెంటిలేటర్‌పై ఉన్నప్పుడు తనపై ఆసుపత్రి సిబ్బంది ఒకరు లైంగిక దాడికి పాల్పడ్డారని తెలిపింది. ఈ విషయాన్ని ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాక భర్తకు చెప్పింది.

దీంతో ఇద్దరూ కలిసి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఎయిర్ హోస్టెస్ ఫిర్యాదు మేరకు ఆస్పత్రిలోని గుర్తు తెలియని సిబ్బందిగా పేర్కొంటూ ఎఫ్ఐఆర్‌ను పోలీసులు నమోదు చేశారు. బాధితురాలి వాంగ్మూలాన్ని కోర్టులో న్యాయమూర్తి ఎదుట నమోదు చేశారు. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని పోలీ సులు తెలిపారు. ఆస్పత్రిలోని సిసిటివి కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

# ముందస్తు ప్రణాళికతోనే ముర్షీదాబాద్ అల్లర్లు

## బిజెపిపై మమతా బెనర్జీ ధ్వజం



**కోల్‌కత్తా, ఏప్రిల్ 16:** వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ముర్షిదాబాద్‌లో అల్లర్లు ముందస్తు ప్రణాళికతోనే జరిగాయని బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. అందులో బిజెపి, బిఎస్ఎఫ్, ఇతర కేంద్ర ఏజెన్సీల హస్తం ఉందని విమర్శించారు. కోల్‌కతాలో జరిగిన ఇమామ్‌ల సమావేశంలో పాల్గొన్న బెంగాల్ సిఎం మమతా ఈ వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్‌లో కల్లోల పరిస్థితులు నెలకొన్న వేళ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టం తేవటంతోపాటు అక్రమ చొరబాట్లకు అనుమతి ఇవ్వటం బెంగాల్‌లో అశాంతికి కారణమైనట్లు ఉందన్నారు. వక్ఫ్ చట్టం మూలంగా ముర్షీదాబాద్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఘర్షణలు జరిగాయి. ఇందులో బంగ్లాదేశ్ పాత్ర ఉన్నట్లు హోం శాఖ చెబుతోంది. ఒకవేళ ఇదే నిజం అయితే, దీనికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి. సరిహద్దు బాధ్యత బిఎస్ఎఫ్ చూసుకోవాలి రాష్ట్రం కాదు. బయట నుంచి వచ్చి అల్లర్లు సృష్టించడానికి బిజెపి వాళ్లు ఎందుకు అనుమతిని ఇచ్చారు. నేను అన్ని మతాల గురించి మాట్లాడుతాను. కాళీమాత ఆలయాన్ని అభివృద్ధి చేసినప్పుడు బిజెపి వాళ్లు ఎక్కడికి వెళ్లారు. మేం దుర్గా పూజ, సరస్వతి పూజ నిర్వహించేటప్పుడు ఇక్కడ చేయనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ అన్ని మతాలను గౌరవించాలి. అదే మన సంప్రదాయం. కేంద్రం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచింది. కానీ గోడీ మీడియా మాత్రం అవేవీ పట్టించుకోకుండా బంగాల్‌కు వ్యతిరేకంగా, నా గురించి మాట్లాడుతున్నాయి. ఏమైనా చెప్పాలనుకుంటే నాకు ఎదురుగా వచ్చి మాట్లాడండి. ఫేక్ న్యూస్ పబ్లిష్ చేయకండి. మమతా బెనర్జీ, బంగాల్ ముఖ్యమంత్రి వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ జరిగిన అల్లర్ల కారణంగా మరణించిన కుటుంబాలకు రూ. 10లక్షల చొప్పున పరిహారం అందజేయనున్నట్లు ప్రకటించారు. హింస జరగటానికి బీఎస్ఎఫ్‌లోని ఓ వర్గం, కేంద్ర హోంశాఖ పరిధిలోని ఏజెన్సీల పాత్ర ఉందని దుయ్యబట్టారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని అమలు చేయొద్దని ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు. అమిత్ షా సారథ్యంలోని హోంశాఖను నియంత్రించాలని కోరారు. రాజకీయ అజెండా కోసం అమిత్ షా దేశానికి హాని చేస్తున్నారని మమతా బెనర్జీ ఆరోపించారు.

## రాజకీయ కుట్రలతోనే సోనియా, రాహుల్ పేర్లు

### ఇడి ఛార్జిషీటుపై ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే ధ్వజం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16:** బిజెపి సారథ్యంలోని నిరంకుశ కేంద్ర ప్రభుత్వం రాజకీయ దురుద్దేశంతోనే తమ పార్టీని, గాంధీ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుంటోందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. మోడీ సర్కారు తన పాపాలను కప్పిపుచ్చుకోవడానికే, నేషనల్ హెరాల్డ్ కేసును తెరపైకి తెస్తోందని విమర్శించారు. వీటన్నింటికి కాంగ్రెస్ పార్టీ బెదిరే ప్రసక్తే ఉండదని తేల్చి చెప్పారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను వెలుగులోకి తెస్తూనే ఉంటామని ఖర్గే పేర్కొన్నారు. స్పష్టమైన విజన్ లేకుండా దేశ సమస్యలకు పరిష్కారాలను చూపించలేని పరిస్థితుల్లో మోడీ సర్కారు ఉంది. బిజెపి పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ గాడి తప్పింది. అందుకే ప్రజల దృష్టిని మళ్లించే పన్నాగాలను అమలు చేస్తోంది అని ఖర్గే 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. బిజెపి సర్కారు వైఫల్యం వల్ల మన దేశ ద్రవ్యలోటు మూడేళ్ల గరిష్ఠానికి చేరింది. దిగుమతి సుంకాలు, ట్రేడ్ వార్ గురించి ఈ ప్రభుత్వంలో ఆలోచించే నాథుడే లేడు. మాటలే తప్ప చేతలు లేవు. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో 2024 డిసెంబరు వరకు పెట్రోలు, డీజిల్‌పై వివిధ పన్నుల ద్వారా కేంద్ర సర్కారు రూ.39 లక్షల కోట్లు వసూలు చేసింది. ఎల్‌పిజి ధరలను మరో రూ.50 పెంచారు.

కనీసం ఆర్థిక బలహీనవర్గాలకు రాయితీలు ఇవ్వడం లేదు. గ్రాడ్యుయేషన్ చేసి కూడా నిరుద్యోగులుగా మిగిలిపోతున్న వారు దేశంలో 13 శాతం మంది ఉన్నారు. నిరుద్యోగ రేటు 10.2 శాతానికి చేరుకుంది. దేశంలోని 23 ఐఐటీల్లో 22, 25 ట్రిపుల్ ఐటీల్లో 23 జాబ్ ప్లేస్‌మెంట్లలో డౌన్ అయ్యాయి. నీట్స్‌లోనూ ప్లేస్‌మెంట్స్ 11 శాతం తగ్గాయి. కాగా, నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం ఉదయం ఢిల్లీలోని అక్బర్‌రోడ్‌లో ఉన్న ఎఐసిసి కార్యాలయం వద్ద నిరసనకు దిగారు.

# ఔరంగజేబు సమాధికి రక్షణ కల్పించాలి

## ముఘల్ వారసుడు యాకూబ్ హబీబుద్దీన్ డిమాండ్

**ముంబయి, ఏప్రిల్ 16:** మహారాష్ట్రలోని శాంభాజీ నగర్ జిల్లాలో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధి ఉన్న విషయం తెలిసిందే. అయితే ఆ సమాధిని తొలగించాలని ఇటీవల ఆ రాష్ట్రంలో హింసాత్మక నిరసనలు చోటుచేసుకున్నాయి. నాగపూర్‌లో భీకర స్థాయిలో విధ్వంసం జరిగింది. ఈ నేపథ్యంలో మొఘల్ సామ్రాజ్య చివరి చక్రవర్తి బహదూర్ షా జాఫర్ వారసుడు యాకూబ్ హబీబుద్దిన్ ఐక్యరాజ్యసమితి జనరల్ సెక్రటరీ ఆంటోనియో గుటెర్రస్‌కు లేఖ రాశారు. వక్ఫ్ ఆస్తులకు కేర్‌టేకర్‌గాఉన్న ముతావలి ప్రిన్స్ యాకూబ్ తన లేఖలో ఔరంగబేబు సమాధికి రక్షణ కల్పించాలనికోరారు. వాస్తవానికి ఆ సమాధిని జాతీయ ప్రాముఖ్యత కలిగిన కట్టడంగా ప్రకటించారని, ప్రస్తుతం పురావస్తుశాఖ ఆధీనంలో ఆ సమాధి ఉన్నట్లు చెప్పారు. అయితే 1958 నాటి ప్రాచీన కట్టడాలు, ఆర్కియాలజీ సైట్ల పరిక్షణ చట్టం ప్రకారం ఔరంగజేబు సమాధివద్ద ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని డిమాండ్ చేశారు. తవ్వడం, కూల్చడం, మార్పులు కూడా చేయకూడదన్నారు.

## సైన్‌బోర్డులకు 'ఉర్దూ' వినియోగాన్ని
# సమర్థించిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ:** సైన్‌బోర్డులకు ఉర్దూ భాషను వాడడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. మహారాష్ట్రలోని ఓ మున్సిపల్ కౌన్సిల్‌కు ఉర్దూ భాషలో రాసిన సైన్ బోర్డు ఉండడాన్ని కోర్టు అంగీకరించింది. జస్టిస్ సుధాన్షు దూలియా, కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఇవాళ కీలక తీర్పు ఇచ్చింది. ఉర్దూ, మరాఠీ భాషకు రాజ్యాంగం ప్రకారం ఒకే రకమైన హోదా ఉన్నట్లు కోర్టు పేర్కొన్నది. కేవలం మరాఠీ మాత్రమే వాడాలన్న వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. వర్షతై సంజయ్ బగడే అనే వ్యక్తి దాఖలు చేసిన పిటీషన్‌ను కోర్టు కొట్టివేసింది. పాటూరు పట్టణంలో ఆయన మాజీ కౌన్సిలర్.

పాటూరు మున్సిపల్ కౌన్సిల్ నేమ్‌బోర్డును ఉర్దూలో రాయడాన్ని ఆయన కోర్టులో సవాల్ చేశారు. ఉర్దూ భాష పుట్టింది ఇండియాలోనే అని, కానీ ఆ భాష ముస్లింలకు సొంతమైందని కోర్టు పేర్కొన్నది. హిందువులకు హిందీ భాషను, ముస్లింలకు ఉర్దూ భాషను బ్రిటీష్ పాలకులు అంటగట్టారని కోర్టు తెలిపింది. అయితే ఉర్దూ భాష గురించి చర్చించే సందర్భం ఇది కాదు అని, కానీ హిందీ, ఉర్దూ భాషలు మిక్స్ అయ్యాయని, హిందీ భాషఎక్కువ శాతం సంస్కృత భాషగా.. ఉర్దూ భాష పర్షియన్ భాషగా గుర్తింపు తెచ్చుకున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. కానీ బ్రిటీష్ పాలకులు మతం ఆధారంగా రెండు భాషలను విభజించినట్లు అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్నది. ఇప్పుడు హిందీ భాషను హిందువుల భాషగా, ఉర్దూ భాషను ముస్లింల భాషగా అర్థం చేసుకుంటున్నారని కోర్టు తెలిపింది. చాలా దయనీయమైన పరిస్థితి ఎదురైందని, వాస్తవానికి ఐకమత్యం నుంచి విభజన ఏర్పడిందని కోర్టు పేర్కొన్నది. ఉర్దూ భాషకు ఇండియాలో ఆనవాళ్లుఉన్నాయని, ఒక మతానికి ఆ భాషను ఆపాదించలేమని కోర్టు తెలిపింది.

ఉర్దూ భాషను ఓ ఏలియన్‌గా భారతీయులు చూస్తున్నారని, కానీ ఇది నిజం కాదు అని, మరాఠీ.. హిందీ భాషల తరహాలోనే ఉర్దూ భాష కూడా ఇండోఆర్యన్ లాంగ్వేజే అని కోర్టు తెలిపింది. ఉర్దూ భాష ఈ నేలపైనే పుట్టినట్లు కోర్టు చెప్పింది. ఆ భాష ఇక్కడే అభివృద్ధి చెంది, వర్థిల్లినట్లు కోర్టు పేర్కొన్నది. శతాబ్ధాల నుంచి ఆ భాష మరింత పదునెక్కిందని, ఎంతో మంది కవులకు చాలా ఇష్టమైన భాషగా మారినట్లు కోర్టు వెల్లడించింది.

మహారాష్ట్ర లోకల్ అథారిటీ లాంగ్వేజ్ యాక్టు 2022 ప్రకారం ఉర్దూ భాషను వాడరాదు అని పిటీషనర్ కోర్టులో వాదించారు. కానీ ఆ చట్టం ప్రకారం ఉర్దూను నిషేధిత భాషగా చూడలేమని సుప్రీంకోర్టు చెప్పింది. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ ప్రకారం మరాఠీ, ఉర్దూ భాషలు ఒక్కటే అని కోర్టు పేర్కొన్నది.

## ఇక రైళ్లలోను ఎటిఎంలు

**ముంబయి, ఏప్రిల్ 16:** ప్రయాణికుల కోసం ఎటిఎం సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా సెంట్రల్ రైల్వే మొదటిసారిగా ముంబయి -మన్మాడ్ పంచవటి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయోగాత్మకంగా ఓఎటిఎంను ఏర్పాటు చేసింది. త్వరలోనే మిగతా రైళ్లలోనూ ఇలాంటి కదిలే ఎటిఎంలు వచ్చే అవకాశంఉంది. పంచవటి ఎక్స్‌ప్రెస్ ప్రతీ రోజూ నడుస్తుంది. అందుకే దీనిలో ప్రయాణించేవారి కోసం ఓ ప్రైవేట్ బ్యాంక్‌కు చెందిన ఎటిఎంను ఎసిచైర్‌కార్ కోచ్‌లో ఏర్పాటు చేశాం. ప్రస్తుతానికి దీనిని ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసినప్పటికీ, త్వరలోనే పూర్తి స్థాయిలో ఈ ఎటిఎం సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తాం. పంచవటి ఎక్స్‌ప్రెస్‌లోని ఎసి చైర్‌కార్‌లో గతంలో ప్యాంట్రీ ఉండేది. ఆ స్థలంలోనే ఇపుడు ఈ కొత్త ఎటిఎంను ఏర్పాటు చేస్తున్నామని సెంట్రల్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ స్వప్నిల్ నీలా తెలిపారు. రైలు కదులుతున్నప్పుడు భద్రతాపరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండడానికి దీనికి ఓ షట్టర్ డోర్‌ను కూడా అమర్చాం. అలాగే కోచ్‌లో ఎటిఎం ఏర్పాటుకు అవసరమైన మార్పులను మన్మాడ్ వర్క్‌షాప్‌లో చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

# ప్రియుడికోసం భర్తను హత్యచేసిన యూట్యూబర్

**భివాండి, ఏప్రిల్ 14:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని మీరట్‌లో ప్రియుడితో కలిసి భర్తను చంపిన ఘటన మరువకముందే హరియాణాలో మళ్లీ అలాంటి దారుణమే జరిగింది. రవీనా అనే మహిళ తన ప్రియుడుతో కలిసి భర్తను అతి కిరాతకంగా హత్య చేసింది. ఈ కేసులో నిందితులిద్దర్ని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, భివానీకి చెందిన ప్రవీణ్, రేవాడిలోని జూడి గ్రామస్థురాలైన రవీనాకు కొన్నేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఆరేళ్ల కుమారుడు ముకుల్ ఉన్నాడు. రవీనా సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండేది. ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో 34 వేలకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. అందులో వీడియోలు పోస్టు చేస్తుండేది. యూట్యూబ్‌లోనూ షార్ట్స్ అప్లోడ్ చేసేది. రవీనాకు ఇన్‌స్టా అంటే చాలా ఇష్టం. అందులో వీడియోలు చేసేందుకు కుటుంబ సభ్యులు నిరాకరించినప్పటికీ, ఆమె తగ్గేది కాదు. ఇదే విషయంపై పలుమార్లు భర్తతో గొడవ పడేది. సోషల్ మీడియాపై ఇష్టంతో ఉన్న రవీనాకు హిసార్‌లోని ప్రేమ్ నగర్ నివాసి అయిన యూట్యూబర్ సురేశ్ ఏడాదిన్నర క్రితం పరిచయం అయ్యాడు. ఆ తర్వాత వీరిద్దరూ కలిసి షార్ట్ వీడియోస్ చేసేవారు. ఆ పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారితీసింది.

రవీనా భర్తకు వీరి ప్రవర్తనపై అనుమానం కలిగింది. ఈ క్రమంలోనే మార్చి 25న సురేశ్, రవీనాను కలిసిఉండటంచూశాడు ప్రవీణ్. దీంతో రవీనాతో ప్రవీణ్ గొడవకు దిగాడు. వెంటనే తన ప్రియుడు సురేశ్‌తో కలిసి మంచం కింద ఉన్న దుప్పటితో ప్రవీణ్ గొంతును నులిమేసింది రవీనా. ప్రవీణ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అదే రోజు సాయంత్రం కుటుంబ సభ్యులు ప్రవీణ్ గురించి అడిగినప్పుడు ఆమె ఏమీ తెలియదన్నట్లు నటించింది. ఆరోజు రాత్రి అందరూ నిద్రలోకి జారుకున్న తర్వాత అర్ధరాత్రి 2:30 గంటలకు భర్త మృతదేహాన్ని ప్రియుడితో కలిసి బైక్ పై తీసుకెళ్లి 6కి.మీ దూరంలో ఉన్న దిన్నోడ్ కాలువ వద్ద పడేసింది.

**కుళ్లిన స్థితిలో మృతదేహం లభ్యం**

మార్చి 28న పోలీసులు దిన్నోడ్ రోడ్డులోని కాలువ వద్ద కుళ్లిన స్థితిలో ప్రవీణ్ మృతదేహాన్ని కనుగొన్నారు. దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టారు. ప్రవీణ్ ఇంటి సమీపంలో ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించారు. హెల్మెట్ ధరించిన అనుమానితుడికి చెందిన బైక్ ప్రవీణ్ ఇంటి సమీపంలో కనిపించింది.

రవీనా కూడా బైక్ వెనుక కూర్చుని ముఖం మీద గుడ్డ కప్పుకుని ఉంది. ప్రవీణ్ మృతదేహం మధ్యలో ఉంది. అర్ధరాత్రి హెల్మెట్ ధరించి ఉన్న వ్యక్తి ప్రవీణ్ ఇంటికి తిరిగొచ్చాడు. అతడి బైక్‌పై ఓమహిళ మాత్రమే ఉంది. మధ్యలో ఎవరూ లేరు.

ఈ నేపథ్యంలో రవీనా, ఆమె లవర్ సురేశ్‌ను తమదైన శైలిలో విచారించగా అసలు విషయం బయటపడింది. తామిద్దరే ప్రవీణ్‌ను హత్య చేశామని పోలీసుల ఎదుట ఒప్పుకున్నారు. దీంతో పోలీసులు ఇద్దర్ని జైలుకు పంపారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త



# కూటి కోసం కూలి కోసం....

## ఉపాధి కూలీలను మింగేసిన మృత్యువు. ఇద్దరు మహిళలు మృతి , పలువురికి గాయాలు.



**మొగల్తూరు , నరసాపురం, ప్రభాతవార్త :** రెండు , మూడు గంటలు పనిచేసుకుంటే మూడు వందల రూపాయలలోపు కూలీ వస్తుందని తద్వారా కుటుంబానికి ఆర్థిక ఆసరాగా ఉంటున్న ఉపాధి హామీ కూలీలను మినీ వ్యాన్ రూపంలో మృత్యువు కాటేసింది. రోడ్డుకు 50 మీటర్ల దూరంలో బోదిలో పనిచేసుకుంటున్న కూలీలలపై మిని వ్యాన్ దూసుకుపోయి వారిపై బోల్తాపడడం నిజంగా ఆ కుటుంబాల దురదృష్టం కాకపోతే మరొకటి కాదు. ప్రమాద సంఘటన జరిగిన వెంటనే జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి , ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ బొమ్మిడి నాయకర్ , టిటిపి నియోజకవర్గ కన్వీనర్ పొత్తూరి రామరాజు హుటాహుటిన ప్రమాద స్థలానికి వెళ్ళి మృతదేహాలను గాయపడ్డవారిని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి అవసరమైన చర్యలు తీసుకున్నారు. ప్రమాదం మొగల్తూరు ముత్యాలపల్లి రోడ్డులో లాకులు – నల్లంవారితోట వద్ద మద్య దొడ్డితిప్ప ఏరియాలో జరిగింది. బోదె మరమ్మత్తును కూలీలు చేపట్టారు. బుధవారం ఉదయం 8 – 9 గంటల మధ్య పనులు చేపట్టగా ముత్యాలపల్లి నుంచి మొగల్తూరు వైపు వస్తున్న మినీ వ్యాన్ సైకిలిస్ట్‌ని తప్పించబోయి వేగంగా వెళ్ళి బోదిలో తిరగబడింది. వ్యాన్‌లో ఆయిల్ లోడ్ ఉండడంతో ప్రమాద తీవ్రత ఎక్కువైంది. అప్పటికే పనులలో నిమగ్నమై ఉన్న కూలీలకు మృత్యువు ఆ రూపంలో వస్తుందని ఎలా తెలుస్తుంది. ఈ ప్రమాదంలో గుబ్బల మంగాదేవి (50) కదలి పావని (40) అనే మహిళలు ప్రమాద స్థలిలోనే కన్నుమూసారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గుడాల వీర వెంకట సత్యనారాయణ, గుబ్బల మాణిక్యాలరావులకు తీవ్రమైన గాయాలు తగలడంతో మెరుగైన వైద్యం కోసం కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు. బాధిత కుటుంబాలకు తగిన ఆర్థిక సహకారం అందిస్తామని నాయకర్ తెలిపారు. క్రేన్ సహాయంతో వ్యాన్‌ను బయటకు లాగారు.





# రైతు గుండెల్లో కారు మబ్బులు



**ప్రభాతవార్త నరసాపురం :** కారు మబ్బులు రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. డెల్టాలో ఇంకా 70 శాతం పైగా కోతలు పూర్తి కావాల్సి ఉంది. డెల్టా ఎగువ ప్రాంతంలో కోతలు జరిగినా దిగువ మండలాల్లో ఇంతవరకు కోతలు చేపట్టలేదు. ఎకరాకు 50 నుండి 55 బస్తాలు దిగుబడి వస్తుందని రైతులు ఆశించారు. గత వారం రోజులుగా వాతావరణం మారడంతో దాల్వా ధాన్యం అసలు చేతికి వస్తుందా రాదా అనే అనుమానంతో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు.

# ఎరువుల నియంత్రణకు ప్రత్యేక ప్రయోగశాల

## రూ 27 లక్షలతో తాడేపల్లిగూడెంలో ఏర్పాటు

**తాడేపల్లిగూడెం: ప్రభాతవార్త :** రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు అందించే లక్ష్యంతో ఖచ్చితమైన ప్రయోగ ఫలితలను అందజేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. బుధవారం తాడేపల్లిగూడెంలోని ఎరువుల నియంత్రణ ఉత్తర్వుల ప్రయోగశాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సందర్శించి, రాష్ట్రంలోనే మొట్టమొదటిగా తాడేపల్లిగూడెం ప్రయోగశాల నందు రూ. 27 లక్షలతో ఏర్పాటుచేసిన అటోమిక్ అబ్సెర్షన్ స్పెక్ట్రో ఫోటోమీటర్ ను, రూ. 21 లక్షలతో ఏర్పాటు చేసిన గ్యాస్ లిక్విడ్ చోరోమెటోగ్రఫీ మిషనరీని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రయోగ పరీక్షలు నిర్వహించే విధానాన్ని శిక్షణ పొందిన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ యంత్రాల ద్వారా ఎరువులు, పురుగు మందులలో సూక్ష్మ, స్థూల పోషకాలను పరీక్షించేందుకు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రయోగశాలలో సంవత్సరానికి 3 వేలు ఎరువులు, 2 వేలు పురుగుమందుల శాంపిల్స్ ను తనిఖీ చేసి నివేదికలను అందజేయడం జరుగుతుందని, అలాగే విత్తనాలు, భూసార పరీక్షలు కూడా నిర్వహించడం జరుగుతుందని వారు వివరించారు. జిల్లా కలెక్టర్ అక్కడ పనిచేస్తున్న వ్యవసాయ శాఖ ఏడిఏ, వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ బాధ్యతగా పని చేసి




ప్రయోగశాలకు మంచి పేరును తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రయోగశాలకు మధునాతన ప్రయోగ యంత్రాలను అందించడం జరిగిందన్నారు. ఈ యంత్రం ద్వారా ఎరువులలో జింకు, కాపర్, మెగ్నీషియం తదితర సూక్ష్మ పోషకాలు లభ్యత తెలుసుకోవటానికి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే నాణ్యమైన ఎరువులను పరిశీలించి రైతులకు అందుబాటులోనికి తేవటానికి ఈ యంత్రాలు ఉపయోగపడతాయని అన్నారు పురుగుమందుల ల్యాబ్ రేటరీ జి ఎల్ ఎస్ విశ్లేషణలో బాగా వస్తుందని అన్నారు. దేశ రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా తాడేపల్లిగూడెంలోనే రీజనల్ కోడింగ్ సెంటర్, ప్రయోగశాల ఉండటం చాలా గొప్ప విషయం అన్నారు.

# అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవాలు

**ద్వారకా తిరుమల ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే ప్రముఖ దేవాలయాల్లో ఒకటిగా జిల్లాలోనే ప్రఖ్యాతి గాంచినగా ద్వారకా తిరుమల చిన్న వెంకన్న ఆలయం విరాజిల్లుతుంది. నిత్యం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించి తరిస్తున్నారు. భక్తులకు తగినట్లుగా ఆలయ దినదినాభివృద్ధి చెందుతుంది. వైఖానస ఆగమం అనుసరించి దీక్షతో స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా రెండుసార్లు ఇక్కడ సాంప్రదాయంగా వస్తుంది. ఈ క్రమంలోనే మే నెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు స్వామి వారి వైశాఖమాన తిరు కళ్యాణ మహోత్సవములు జరుగుతున్నాయని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ వి





ఎస్ ఎన్ మూర్తి తెలిపారు. ఉత్సవాలు స్వామివారి కళ్యాణము 11వ తేదీ ఆదివారం రాత్రి 8 గంటలకు మరియు స్వామివారి రథోత్సవము 12వ తేదీ సాయంత్రం 7 గంటల 30 నిమిషాలకు జరుపబడుచున్నందున విద్యార్థి కళ్యాణములు మరియు అన్ని అధ్యత సేవలు జరుపడవని ఈవో మూర్తి తెలిపారు. క్షేత్ర పురాణ కథ ఇది ద్వారకా మహర్షి తపో ఫలితంగా ఉద్భవించిన ఈ క్షేత్రం తిరుమల గా పిలువబడుతుంది. ఎక్కడ స్వయం వ్యక్తిగా కొలువైన చిన్న వెంకన్న పుట్టలో విడిచారు. దీంతో స్వామివారి



పాదుకలు ఫోటోలో ఉండడంతో శ్రీవారికి పాదపూజ లేదు అందుచేత పెద్ద తిరుపతి నుంచి స్వామివారిని తెచ్చి స్వయం వ్యక్తిని వెనక ప్రతిష్ఠించారు. దీంతో ఒకే అంతరాలయంలో స్వామి ఇద్దరు మూర్తులుగా కొలువై ఉండటం వల్ల ఏటా వైశాఖ, ఆశ్వయుజ, మాసాలలో కల్యాణ మహోత్సవాలు జరుగుతాయి. తిరుమల తిరుపతి స్వామి వారు ఇక్కడ ఉన్నారు. కనుక శ్రీవారికి భక్తులు ఇక్కడ తీర్చుకునే సంప్రదాయం ఉంది కానీ ఇక్కడ మాత్రం పెద్ద తిరుపతి లో తీసుకోకూడదు పెద్ద వెంకన్న ఉన్న తిరుమల తిరుపతి ఎగువ తిరుపతి అని చిన్న వెంకన్న ఉన్న ద్వారకాతిరుమల అని తిరుపతి అని పిలుస్తారు.

# ఇసుక లభ్యత పై ఇంచార్జి కలెక్టర్ సమీక్ష


**ఏలూరు, ఏప్రిల్, 16 : ప్రభాతవార్త :** జిల్లా అవసరాలకు అనుగుణంగా ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక లభ్యత ఉండేలా పటిష్టమైన ప్రణాలికను రూపొందించాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి గనుల శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం ఇంచార్జి కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ధాత్రిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉచిత ఇసుక విధానం ద్వారా ప్రజల అవసరాలకు, వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి, నిర్మాణ పనులను అవసరమైన ఇసుక ను అందుబాటులో ఉంచేవిధంగా ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద నిల్వ ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. డీస్లిటేషన్ పాయింట్, స్టాక్ పాయింట్ల నుండి వినియోగదారుల వద్దకు చేర్చేందుకు రవాణా చార్జీలు ఖరారు చేయాలనీ రవాణా శాఖాధికారులను ఆదేశించారు. డీస్లిటేషన్ పాయింట్, స్టాక్ పాయింట్ల వద్ద సిసి కెమెరాలతో పటిష్టమైన నిఘా పెట్టి ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. స్టాక్ పాయింట్ నుండి వినియోగదారులకు సరఫరాకు వినియోగించే వాహనాలకు తప్పనిసరిగా జిపిఎస్ విధానం ఉండాలని, వాహనాల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉ



ఒడాలన్నారు. వేసవి దృష్ట్యా గోదావరి నదిలో నీటి ప్రవాహం తక్కువగా ఉంది ఇసుక లభ్యత ఎక్కువగా ఉంటుందని, జిల్లాలో రాబోయే వర్షాకాలం సీజన్లో ఇసుక అవసరాలను దృష్టిలో ఉంచుకుని అందుకు అనుగుణంగా స్టాక్ పాయింట్ల వద్ద ఇసుకను నిల్వ చేయాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఉప రవాణా కమీషనర్ షేక్ కరీం, ఆర్టీఓ లు కృష్ణారావు, మదానీ, గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ బి. రవికుమార్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ త్రినాధ్ బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర నిర్మాణానికి కృషి చేయాలి.

**తణుకు, ఏప్రిల్ 16 ( ప్రభాత వార్త ):** ప్రస్తుత వేసవిలో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా అధికారులు, ఆయా గ్రామ కార్యదర్శులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆదేశించారు. మంగళవారం తణుకు, అత్తిలి, ఇరగవరం మండలాలకు చెందిన అధికారులు, సంబంధిత కార్యదర్శులతో తణుకు కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతి నెలా మూడో శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర నిర్వహణలో భాగంగా



ప్లాస్టిక్ నిషేధానికి ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. పంచాయతీ సిబ్బంది ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా తీసుకోవాల్సిన కార్యాచరణపై చర్చించారు. ముఖ్యంగా డ్రైనేజీలు, పంట కాలువల్లో చెత్త పేరుకుపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వేసవి కాలంలో తాగునీటి కొరతను అధిగమించడానికి ప్రణాళికలు చేపట్టాలన్నారు. తణుకు నియోజకవర్గ పరిశీలకులు యర్రా వేణుగోపాల్‌రాయుడు, ఆయా గ్రామలకు చెందిన కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

**చింతలపూడి.. ప్రభాత వార్త :** చింతలపూడి పట్టణం డిగ్రీ కాలేజీ లో కళాశాల యాజమాన్యం, శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ప్రారంభించారు, ఈ జాబ్ మేళా కు నిరుద్యోగ యువత కు అవకాశం కల్పించడానికి సుమారు పదకొండు కంపెనీల సీఈఓ లు హాజరైనారు, నిరుద్యోగ యువత సుమారు నాలుగు వందల మంది కి పైగా హాజరైనారు, కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడు తూ నిరుద్యోగ యువత అందరికి ఇంటర్వ్యూ లు నిర్వహించి అర్హులైన అందరికి సుమారు రెండు వందల మందికి ఉద్యోగ కల్పనా దిశగా ముందుకెళ్తున్నామని ఈరోజు ఇంతమంది ఇక్కడకు రావడానికి ముఖ్య కారకులు శాసన సభ్యులు రోషన్ కుమార్ సహకారం ఎంతగానో ఉందని మాట్లాడారు, శాసన సభ్యులు మాట్లాడుతూ ఇంతకుముందు తన ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించి 42 మందికి జాబ్ లెటర్స్ ఇచ్చామని, ముఖ్యమంత్రి చేపట్టిన పి4 కార్యక్రమం లక్ష్యాదిశగా ముందుకెళ్తున్నామని తెలియజేసారు, సెలెక్ట్ అయినా వారికీ జాబ్ లెటర్స్ అందించారు, అనంతరం కాలేజీ యాజమాన్యం శాసన సభ్యుల వారిని ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమం లో చింతలపూడి మాజీ ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి పాల్గొన్నారు



# గ్రంథాలయ పునర్వికాస ఉద్యమం

## నేడు అల్లూరి ప్రాంగణంలో సభ

**ప్రభాతవార్త నరసాపురం :** గ్రంథాలయాలను పుస్తక ముద్రణను తిరిగి పూర్వ వైభవం వికాసం తెచ్చేందుకు ఉద్యమం ప్రారంభించారు. అరసం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కొప్పర్తి రాంబాబు నేతృత్వంలో గురువారం సాయంత్రం స్థానిక అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో సభా కార్యక్రమము ఏర్పాటు చేశారు. అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉద్యమ కన్వీనర్ వల్లూరి శివప్రసాద్ సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ తదితరు ప్రముఖులు పాల్గొంటారు.

# సుప్రీంకోర్టులో కొల్లేరు ప్రజలకు ఊరట

## ఫలించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే కామినేని,ఎంపీ పుట్టా ల వ్యూహం

**కైకలూరు ఏప్రిల్ 16 (ప్రభాతవార్త) :** కొల్లేరు అంశంపై బుధవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. విచారణలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ బోర్డు గైడ్లైన్స్ అనుసరిస్తూ జిరాయితీ రైతులు మరియు కొల్లేరు ప్రజల హక్కులు స్థితిగతులను తీసుకుంటూ కలెక్టర్ ద్వారా 12 వారాల లోపు కొల్లేరుపై రిపోర్ట్ తీసుకోమని సీఈసీ కమిటీని సుప్రీంకోర్టు ఆదేశించడంతో కొల్లేరు ప్రజలకు ఊరట లభించిందని మాజీ మంత్రి, కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. 1999 వ సంవత్సరం నుండి ఇప్పటివరకు ఎవరు కూడా ఇంప్లీడ్ పిటీషన్ వేయలేదని తెలిపారు. గత రెండు రోజులుగా కొల్లేరు విషయంపై ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్, ఉంగుటూరు శాసనసభ్యులు పి ధర్మరాజు, మరియు కొల్లేరు సంఘ నాయకులతో కలిసి ఢిల్లీలో పర్యటన చేసి కేంద్ర పర్యావరణ మరియు అటవీ వాతావరణం మార్పుల శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను వివరించి హామీ తీసుకోవడం జరిగింది. కొల్లేరుపై ఎంతమంది ఎన్ని విష ప్రచారాలు చేసినా ఎక్కడా తలొగ్గకుండా ఎన్నికలవేళ ఇచ్చిన మాటకు కట్టుబడి కొల్లేరు ప్రజల కోసం పోరాడుతున్న మాజీ మంత్రి, కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లను పలువురు అభినందిస్తున్నారు. దీంతో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాటల మనిషి కాదని ఇచ్చిన మాట కోసం ఎక్కడికైనా వెళ్లి ఏ పనైనా సాధించుకు రాగల వ్యక్తి అని ఈ విషయంతో పేట తెల్లమైందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. పర్యటనలో కొల్లేరు సంఘ నాయకులు



కొల్లి వరప్రసాద్ ( బాబి), బలే యేసు రాజు, తాడినాడ బాబు, నంబూరీ వాసు రాజు, సతీష్ రాజు లు ఉన్నారు.

# అన్నా క్యాంటీన్ తనిఖీ చేసిన కమిషనర్ అంజయ్య

**ప్రభాతవార్త నరసాపురం :** అన్నక్యాంటీన్లలో అందిస్తున్న ఆహార పదార్థాలు, సమయంపై ప్రజలు తమ అభిప్రాయాలను క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా తెలియచేయవచ్చని నరసాపురం మున్సిపల్ కమిషనర్ ఎం. అంజయ్య తెలిపారు ఈరోజు స్టిమర్ రోడ్డు నందు అన్న క్యాంటీన్ ని పరిశీలించి ఆహారం తీసుకుంటున్న వారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్న క్యాంటీన్లలో రూ. 5కే పేదలకు ఆహారం అందిస్తుంద న్నారు. క్యాంటీన్ల సమయం, ఆహారం పై ప్రజల అభిప్రాయా లకు అనుగుణంగా మార్పులు చేస్తున్నా రన్నారు. అన్నక్యాంటీన్లలో ప్రతి రోజు నిర్దేశిత సమయంలో ఆహారం అందించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే క్యాంటీన్లలో ఉదయం 7 గంటల నుండే ఆహారం అందించేలా సమయం మార్చారన్నారు. కనుక క్యాంటీన్ కు వచ్చే ప్రజలు



తమ అభిప్రాయాలను క్యాంటీన్ లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా తెలియచేయవచ్చని పేర్కొన్నారు ఈకార్యక్రమంలో డిఈ. రవిచంద్ర. ఏఈ. దుర్గా కిషోర్. సానిటరి ఇన్స్పెక్టర్ పాత్రుడు పాల్గొన్నారు

## శవం పార్సిల్ కేసులో అవార్డు అందుకున్న ఎస్.పి.అద్నన్ నయీమ్ అస్మి.

భీమవరం ఏప్రిల్ 16 ప్రభాతవార్త :ఉభయ రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన శవం పార్సిల్ కేసులో పశ్చిమగోదావరి జిల్లా భీమవరం సబ్ డివిజన్ పోలీసులకు రాష్ట్రంలో నేరపరిశోధనలో ఉత్తమ ప్రతిభ చూపించిన వారికి ఇచ్చేటటువంటి ఎ బి సి డి అవార్డులలో ప్రథమ బహుమతి భీమవరం సబ్ డివిజన్ కు వచ్చింది.బుధవారం ఈ అవార్డులను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా నుంచి పశ్చిమగోదావరి జిల్లా ఎస్ పి అద్నన్ నాయీమ్ అస్మి అందుకున్నారు.



## పైడిపర్రులో చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే.

తణుకు, ఏప్రిల్ 16 ( ప్రభాత వార్త) ప్రస్తుత వేసవి దాహార్తిని తీర్చే విధంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి అనేక మంది దాతలు ముందుకు రావడం అభినందనీయమని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. బుధవారం తణుకు మండలం పైడిపర్రు 34వ వార్డులో కూటమి నాయకులు జ్యోతికృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. డొక్కా సీతమ్మ స్ఫూర్తితో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి దాతృత్వాన్ని చాటుకోవడం అభినందనీయమన్నారు. మనం సంపాదించిన ఆదాయంలో ఎంతోకొంత సేవా కార్యక్రమాలకు వినియోగించి పది మందికి సహాయ పడే విధంగా దాతృత్వాన్ని అలవర్చుకోవాలని కోరారు.



ఈ సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేసిన దాతలను ఎమ్మెల్యే రాధాకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్టాండు చెరువుల అక్రమలను తొలగించాలి.

**లింగపాలెం ఏప్రిల్ 16 ప్రభావవార్త :** లింగపాలెం లొ ఈరోజు ప్రజలతో ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కార వేదిక జరిగినది ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ధర్మాజీ గూడెం గ్రామంలో మెయిన్ రోడ్డు ప్రక్కన బస్టాండు2019న ఆక్రమణకు గురైనది దీనిపై ఈరోజు చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ గారికి వినతిపత్రం ఇవ్వటమైనది, గతంలో కూడా చాలాసార్లు ఏలూరు జిల్లా కలెక్టర్ గారికి కంప్లైంట్ ఇవ్వటమైనది, ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ధర్మాజీ గూడెం గ్రామ శివారు కాటంరెడ్డి పల్లి గ్రామంలోని మల్లసముద్రం ఆక్రమణకు గురైనది దీనిపైన కూడా చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ గారికి వినతిపత్రం ఇవ్వడమైనది గతంలో కూడా ఏలూరు జిల్లా కలెక్టర్ గారికి కంప్లైంట్ ఇవ్వడమైనది,ఇట్లు, కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వర ప్రసాద్ లింగపాలెం మండల భారతీయ జనతా పార్టీ ప్రతినిధి



## గోనెసంచులు సరఫరాలో రైతులకు అండగా నిలవాలి - కలెక్టర్ నాగరాణి

తాడేపల్లిగూడెం: ప్రభాత వార్త : బుధవారం పెద్ద తాడేపల్లి రైతు సేవా కేంద్రమును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించి రైతులతో మాట్లాడారు. దాన్యం కొనుగోలు కేంద్రాలు పనితీరు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సకాలంలో జరుగు జరుగుచున్నవన, 24 గంటల వ్యవధిలో ఎకౌంట్లో డబ్బులు పడుతున్నాయని అని తెలుసుకున్నారు. గోనెసంచులు సరఫరాలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఎటువంటి ఇబ్బందులు లేవని అధికారులు సకాలంలో సహకరిస్తున్నారని చెప్పారు. ఇంత త్వరగా డబ్బులు ఎకౌంట్లో జమ కావడం ఇంతకుముందు ఎన్నడూలేదని, డబ్బులు కోసం నెలలు తరబడి ఎదురుచూసిన పరిస్థితిఅని, ఇప్పుడు మిల్లుకు వెళ్లిన రోజునే డబ్బులు పడటం జరుగుతుందని చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. సకాలంలో డబ్బులు పడితే ఆర్థిక భారం కూడా పడదని, లేకపోతే గతంలో డబ్బులు పడేలోపు వడ్డీకి తెచ్చుకునే పరిస్థితి ఉండేదని తెలిపారు . గంగాధర్ అనే రైతు దాన్యం పట్టుబడి జరుగుచున్న కల్లం వద్దకు వెళ్లి



కలెక్టర్ ధాన్యం పట్టుబడిన పరిశీలించారు. రైతులతో మాట్లాడారు ఏ రకాలను సాగు చేశారు. ఎంత దిగుబడి వచ్చింది అడుగగా ఎం టి యు 1121 వరిసాగు చేయటం జరిగిందని, ఎకరాకు 50 నుండి 52 బస్తాల వరకు దిగుబడి వచ్చిందని జిల్లా కలెక్టర్ కు రైతు గంగాధర్ తెలిపారుఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు పి. మురళీకృష్ణ, ఏడిఏలు శశి బిందు, హేమ కుమారి, ఎం ఏ ఓ ఆర్ఎస్ ప్రసాద్ వి ఏ ఏ అలేఖ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్తపై దాడి చేసిన కోడలి పై కేసు.

అత్తిలి – ఏప్రిల్ 16 ( ప్రభాత వార్త ): అత్తిలి మండలం కొమ్మర గ్రామంలో అత్త మంతెన సత్యవతి పై దాడి చేసిన కోడలు పద్మ పై కేసు నమోదుచేసినట్లు ఎస్.ఐ. పి ప్రేమ కుమార్ తెలిపారు. అత్త సత్యవతి భర్త మరణానంతరం కుమార్తె తో కలసి భీమవరంలో ఉంటోందన్నారు. ఈ నెల 7 న అత్త సత్యవతి కొమ్మర రాగా కోడలు పద్మ ఇక్కడకు ఎందుకు వచ్చావని దూషిస్తూ కుమార్తె ఇంటికి పోవాలంటూ చేతులతో కొట్టి చంపేస్తానని బెదిరించినట్లు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## భూసారం కోసం పచ్చిరొట్ట ఎరువులు

అత్తిలి – ఏప్రిల్ 16 ( ప్రభాత వార్త ): ప్రస్తుతం వాడే ఎన్నో రకాల రసాయన మందుల వలన భూసారం తగ్గుతుందని దానితో ఎరువుల వినియోగం వల్ల పెట్టుబడి ఎక్కువడంతో పాటు పంట తక్కువ దిగుబడి వస్తుంద ని అత్తిలి పచ్చిరొట్ట వ్యవసాయాధికారి టికె రాజేష్ తెలిపారు. జనుము, జీలుగు, పిల్లి పెసర, అలసంద వంటి పంటలను దాళ్వా పంట తరువాత వేసవిలో పూత వరకు పెంచి ఆ తర్వాత నేలలో కలిపి దున్ని పచ్చిరొట్ట ఎరువులు తయారు చేసుకోవాల ని కోరారు. రైతులందరు దాళ్వా పంట తరువాత పచ్చి రొట్ట విత్తనాలు జల్లినట్లయితే నేల భౌతిక స్థితి మెరుగుబడి, భూమి గుల్లగా మారి నేలలోకి నీరు ఇంకే గుణం పెరుగుతుంద న్నారు. నేలలో సేంద్రియ పదార్థం వేయడం వల్ల సూక్ష్మజీవుల వృద్ధి చెందుతాయ ని జీవ రసాయనిక చర్యలవల్ల నేల సారం పెరుగుతుందని చెప్పారు. నేలలో లభ్యం కాని రూపంలో ఉన్న అనేక పోషకాలను లభ్య రూపంలోకి మారుస్తాయ ని అన్నారు. భూమిలో రసాయన ఎరువులు వేసినప్పుడు వాటి లభ్యత పెరగడానికి పచ్చిరొట్ట ఎరువులు ఉపయోగపడతాయ న్నారు. జీలుగు, జనుము, పిల్లిపెసర వంటి పైర్లు వేసినప్పుడు వీటి వేర్లు ఎక్కువ లోతుకు వెళ్లడం వల్ల భూమిలోపలి పొరల్లో నిక్షిప్తమైన అనేక పోషకాలను తెచ్చి పంటకు అందిస్తాయ ని వివరించారు. పప్పుజాతి పంటల వల్ల రైజోబియం అనే బ్యాక్టీరియా గాలిలోని నత్రజనిని స్థిరీకరిస్తాయ ని భాస్వరం, గంధకం వంటి పోషకాల లభ్యత గణనీయంగా ఉంటుంద ని చెప్పారు. పచ్చి రొట్ట పైర్లు ఎరువులుగానే కాకుండా పశువులకు మేతకుగాను ఉపయోగపడుతుంద ని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ ద్వారా 50 శాతం రాయితీ పై పచ్చి రొట్ట విత్తనాలైన జీలుగ , పిల్లిపెసర మరియు జనుము రైతులకు అందించడం జరుగుతుంద ని విత్తనాలు కావాల్సిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాలలో సంప్రదించాలని కోరారు.

## ఆచంట ఎస్సై కట్టా వెంకటరమణకు డిజిపి చేతుల మీదుగా అవార్డు

పెనుమంట్ర, ఏప్రిల్–16, ప్రభాతవార్త:ఆచంట ఎస్సై కట్టా వెంకట రమణకు రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ నుండి అవార్డు అందుకున్నారు. ఉండిలో గత కొన్ని నెలలు క్రితం జరిగిన ఓ హత్య కేసులో అత్యంత ప్రతిభ చూపి కేసును చాకచక్యంగా చేదించారు. దీంతో కట్టా వెంకటరమణకు నేరాల గుర్తింపులో ఉత్తమ అవార్డు, నేర పరిశోధన మరియు గుర్తింపులో అత్యుత్తమ పనితీరు కనబరిచిన పోలీసు సిబ్బంది మరియు బృందాలకు ఇచ్చే ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు. కేసులను పరిష్కరించడంలో మరియు నేరస్థులను న్యాయం ముందు నిలబెట్టడంలో పోలీసుల అసాధారణ కృషి మరియు అంకితభావాన్ని ఈ అవార్డులు గుర్తిస్తాయి. ఇంతటి ప్రాముఖ్యం ఉన్న అవార్డు ఆచంట ఎస్సై కట్టా వెంకట రమణకు రావడం చాలా సంతోషకరమైన విషయం అని పోలీసు వర్గాలు తెలిపాయి



.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ చేతుల మీదుగా ఏ బి సి డి అవార్డు వెంకట రమణకు నరసాపురం నరసాపురం డి.ఎస్.పి శ్రీవేద, సీఐ రాయుడు విజయ్ కుమార్, తోటి పోలీస్ సిబ్బంది ప్రత్యేక శుభాకాంక్షలు తెలియచేసారు.

## పెద్ద గోపురం ప్రాంతంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

పాలకొల్లు ప్రభాతవార్త: పాలకొల్లు పట్టణ పెద్ద గోపురం ప్రాంతంలో బుధవారం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను కూటమి నాయకులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ఈ ప్రాంతంలో లో వోల్టేజీ సమస్య వేధిస్తుందని, గత ప్రభుత్వం లో నాయకులు పట్టించుకోలేదని తెలిపారు. మంత్రి రామానాయుడు నియోజకవర్గంలో లో వోల్టేజీ సమస్య ఎక్కడ ఎక్కడ ఉందో స్వయంగా తెలుసుకొని పరిష్కార దిశగా అవసరమైనచోట్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను కొత్తగా ఏర్పాటు చేస్తున్నారన్నారు. పాలకొల్లు నియోజకవర్గం మొత్తంమీద 99 ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నారని బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడిఈ రామకృష్ణ, నాయకులు గండేటి వెంకటేశ్వర రావు ,ఉన్నమట్ల కబర్ది ,తుల రామ లింగేశ్వర రావు ,సిడగం సూరి , శ్రీకాకులపు వెంకన్న , కర్నేన గౌరు నాయుడు , పిసిని రాము, ధనాని సూర్య ప్రకాష్ , పోట్నూరి శ్రీనివాస్ , బేరం శ్రీ రామ చంద్ర మూర్తి, మల్లంపల్లి ఫకీర్ బాబు , సిడగం సత్యశ్రీనివాస్, గాది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ



లింగపాలెం ఏప్రిల్ 16 ప్రభావవార్త.... పార్లమెంట్ సభ్యులు పుట్ట. మహేష్ కుమార్ కార్యాలయం లో CMRF చెక్ లు పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న చింతలపూడి నియోజకవర్గ నాయకులు నందిగం సీతారామ తిలక్(బాబీ) నాయకులు పాల్గొన్నారు

## స్వామి వారికి పంచామృత అభిషేకాలు



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : మండలం గుర్వాయిగూడెం గ్రామంలో అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో బుధవారం సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకములు జరిగింది. భక్తులందరూ స్వామివారిని దర్శించుకున్నారు. కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణ పై అవగాహన



అత్తిలి – ఏప్రిల్ 16 ( ప్రభాత వార్త ): అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా అత్తిలి అగ్నిమాపక దళాధికారి. కె. గంగరాజు ఆధ్వర్యంలో వివిధ అపార్టుమెంట్లలో నివసిస్తున్నవారికి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. గ్యాస్ లీక్ ఐనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు , గ్యాస్ బండ మండుతున్నప్పుడు ఆర్పాల్సిన విధానాన్ని డెమో ద్వారా తెలిపారు. లిఫ్ట్ వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. ప్రాథమిక దశలోనే అగ్నిప్రమాదాలు నివారించే విధానాన్ని వివరించారు.

## అంగన్వాడిల్లో పోషణ పక్వాడ ప్రోగ్రాం



వేలేరుపాడు, ఏప్రిల్ 16, ప్రభాత వార్త :ఈరోజు వేలేరుపాడు అంగన్వాడి కేంద్రం పరిధిలో పోషణ పక్వాడా మీటింగు నిర్వహించడం జరిగింది. రేపాకగొమ్ము సచివాలయం పరిధిలో ఉన్న అంగన్వాడీ టీచర్లతో పాటు గర్భిణీ స్త్రీలు,బాలింతలు, తల్లులు కార్యక్రమానికి హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిడిపిఓ ఎన్. లక్ష్మీకుమారి మాట్లాడుతూ శ్యామ్, మ్యామ్, ఎస్ యు డబ్ల్యూ పిల్లల గురించి పిల్లలు వైసుకు తగ్గ బరువు, వైసుకు తగ్గ ఎత్తు,ఎత్తు తగ్గ బరువు ఉండవలెనని లేనియెడల లోప పోషణకు గురిఅయ్యారని గ్రహించి ఏరియా హాస్పిటల్ జంగారెడ్డిగూడెం లో ఎన్ఆర్ సి సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి పిల్లలను అక్కడకు పంపాలని తెలియజేసినారు. అంగన్వాడీలో ఇచ్చే బాల సంజీవిని కిట్టు గురించి వివరిస్తూ బాలామృతం గురించి బాలామృతం ఏ విధంగా వినియోగించాలో తెలియజేయడమైనది. "తల్లిపాలు ముద్దు డబ్బాపాలు వద్దు "అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ( ఎఫ్ఏసి ) ఎన్. లక్ష్మీకుమారి తో పాటు అంగన్వాడి టీచర్లు గేరా. సౌందర్యవతి, శారద,చంద్రకాంత, శ్యామల, సుజాత మరియు గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.




నరసాపురం మండలం సారవ గ్రామంలో బుధవారం జరిగిన పౌష్టికాహార సంరక్షణ దినోత్సవం. సర్పంచ్ కైలా సతీష్ తదితరులు పాల్గొన్నారు.
ప్రభాతవార్త నరసాపురం రూరల్

## బ్రాహ్మణా సేవా సంఘ సమాఖ్య అధికార ప్రతినిధిగా సుబ్రహ్మణ్యం



భీమవరం ఏప్రిల్ 16 ప్రభాతవార్త : ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణా సేవా సంఘ సమాఖ్య అధికార ప్రతినిధిగా వేలూరి సుబ్రహ్మణ్యం శర్మ (మాజీ కౌన్సిలర్ భీమవరం) ఎన్నికైయ్యారు. ఈనెల 15న ఏలూరులో జరిగిన బ్రాహ్మణా సేవా సంఘ సమాఖ్య నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో సుబ్రహ్మణ్యం బ్రాహ్మణా సేవా సంఘ సమాఖ్య అధికార ప్రతినిధిగా ప్రమాణ స్వీకారం చేశారు.

# పౌష్టికాహార పక్షోత్సవాలు

**పోడూరు, ఏప్రిల్–15, ప్రభాతవార్త:** మండలంలోని కవిటం అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించినట్లు ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్ ఇందిరా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె గర్భిణీలకు, బాలింతలకు, తల్లులకు వందరోజుల సంరక్షణ గూర్చి వివరించినట్లు తెలిపారు. గర్భస్థ దశ ఉండే రెండు సంవత్సరాల వరకు తీసుకునే పౌష్టికాహారం ఆరోగ్య పరీక్షలు, రక్తహీనత గురించి జాగ్రత్తలు గురించి వివరించినట్లు తెలిపారు. బిడ్డ



పుట్టినప్పటి బిడ్డ పుట్టినప్పటినుండి బాలింతలు తీసుకోవాల్సినన జాగ్రత్తలు, ముర్రుపాలు ప్రాముఖ్యత, బిడ్డ పెరుగుదల, సంరక్షణ గురించి వివరించినట్లు తెలిపారు.

# తణుకులో కలెక్టర్ పర్యటన

తణుకు ప్రభాతవార్త : తణుకు పట్టణంలో మహిళలకు పింక్ టాయిలెట్ల నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బస్టాండ్, తహసిల్దార్ కార్యాలయం ప్రాంతాలను పింక్ టాయిలెట్లు నిర్మాణాలకు అవసరమైన స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహిళల ప్రత్యేక అవసరాల కోసం ప్రభుత్వం సంకల్పించిందని, దీనిలో భాగంగా పింక్ టాయిలెట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీటిని రద్దీగా ఉన్న ప్రాంతాలలో నిర్మిస్తే మహిళల అవసరాలకు ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. తొలుత బస్టాండ్ ఇన్ గేట్ కుడివైపు ప్రాంతాన్ని పరిశీలించారు, అనంతరం బస్టాండ్ ప్రాంతం అంతా పరిశీలించి డిపో మేనేజర్ కు తగు సూచనలు చేశారు. బస్టాండ్ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, అలాగే తల్లులు పిల్లలకు పాలిచ్చే గదిని కూడా శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ తో సమన్వయం చేసుకొని



మహిళలకు ఉపయోగపడే పింక్ టాయిలెట్ నిర్మాణానికి సహకరించాలని డిపో మేనేజర్ కు తెలిపారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ప్రాంగణం మొత్తాన్ని పరిశీలించి, కార్యాలయం లోపలికి వచ్చే దారిలో రోడ్డుకు ఆనుకుని ఉన్న ఎడమవైపున ఉన్న స్థలాన్ని పరిశీలించారు. పింక్ టాయిలెట్ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ సందర్భంలో మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్, తహసిల్దార్ డివిఎస్ అశోక్ వర్మ, తణుకు ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్.గిరిధర్ కుమార్, తదితరులు ఉన్నారు.

## వెంకన్న కళ్యాణం చూతము రారండి

ద్వారకా తిరుమల ప్రభాత వార్త : చిన్న వెంకన్న ఆలయానికి దత్తత ఆలయమైన లక్ష్మీపురం గ్రామంలో వెలుగొందుతున్న సంతాన వేణుగోపాల జగన్నాథ వెంకటేశ్వరస్వామి ఆలయంలో దివ్య కళ్యాణ మహోత్సవములు ఈనెల 20 నుంచి ప్రారంభం కానున్నాయని ఆలయ ఈవో ఎన్ వి సత్యనారాయణ మూర్తి తెలిపారు. ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం స్వామివారిని పెండ్లి కుమారునిగా, పద్మావతి ఆండాళ్ అమ్మవారి లను పెండ్లి కుమార్తెలుగాను చేయడంతో ఉత్సవం ప్రారంభానికి శ్రీకారం చుడతారు. ఈనెల 21న స్వామివారి కళ్యాణానికి సర్వాది దేవతలను ఆహ్వానించే క్రమంలో అర్చకులు ధ్వజారోహణ జరుపుతారు. 23న రాత్రి 8 గంటలకు ఉ దయదేవేర్లతో స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ఆవరణలోని కళ్యాణ వేదిక వద్ద నిర్వహిస్తారు. 24న తిమ్మాపురం వరకు గరుడ వాహనంపై కొలువుదీరిన కళ్యాణమూర్తుల ను అంగరంగ వైభవముగా ఊరేగుతారు. 25న త్రిచక్ర వారియోత్సవము, 26 రాత్రి ద్వాదశ కోవెల ప్రదక్షిణలు శ్రీ పుష్ప యాగోత్సవముతో ఉత్సవాలు పరిసమాప్తము అవుతాయని ఈవో మూర్తి తెలిపారు.

## శిరం విశ్వనాథం మాస్టారు ఉద్యమ స్ఫూర్తి కి ఆదర్శం -ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి

పెనుమంట్ర, ఏప్రియల్–16, ప్రభాతవార్త :విద్యార్థులకు 40 ఏండ్లు విద్యా బోధన సాగించడంతో, పాటు యూటీఎఫ్ కార్యకర్తగా ఉద్యమ స్ఫూర్తికి ఆదర్శమని, యుటిఎఫ్ ఉ ద్యమాన్ని శిరం విశ్వనాధం మాస్టారు ముందుకు తీసుకుని వెళ్ళారని ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి అన్నారు. మంగళవారం మండలం లోని మార్టేరు శ్రీ వేణుగోపాల ఫంక్షన్ హాల్లో జరిగిన కాకిలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ అసిస్టెంట్ గా పనిచేసి, పదవీ విరమణ చేసిన విశ్వనాధం దంపతుల అభినందన సభ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొడ్డు వెంకటేశ్వరరావు అధ్యక్షత మీరందరూ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ పోస్టు తగ్గిపోయేలా ప్రభుత్వం, విద్యా శాఖ ద్వారా పాఠశాలలను మెర్జ్ చేస్తున్న విధానాన్ని అందరూ తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ సభకు ఇరగవరం ఎం ఈ.ఓ కే శ్రీనివాస రావు, పోడూరు ఎం.ఈ.ఓ. జి.వి. సూర్యనారాయణ, విశ్రాంత ఎం ఈ ఓ లు కృష్ణారావు, శ్రీరామ కృష్ణ, మార్టేరు ఉప సర్పంచ్ కర్రి వేణుబాబు యూటీఎఫ్ నాయకులు కే.రామభద్రం, ఎస్.ఎస్.వి. అవధాని, కేతా వెంకటేశ్వర రావు, మానేపల్లి, ఎస్. పెద్దిరాజు, మానవతా ప్రతినిధులు కొత్త సత్యనారాయణ మూర్తి, కర్రి కృష్ణా రెడ్డి తదితరులు ప్రసంగించారు. తన వృత్తి జీవితంలో సహకరించిన అందరికీ శిరం మాష్టారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విశ్వనాధం మాస్టారుని ముఖ్య అతిధి ఎమ్మెల్సీ గోపి మూర్తి, ఎం ఈ ఓ లు, ఉపాధ్యాయులు, మిత్రులు, బంధువులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ప్రముఖ కవి, రచయిత, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు యన్. కే. నాగేశ్వరరావు సభలో ముందుకు నడిపించారు.



## ప్రభుత్వ ఆసుపత్రికి నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీ మౌలిక సామాగ్రి పంపిణీ



జీలుగుమిల్లి, ఏప్రిల్–16, ప్రభాతవార్త: మండల కేంద్రం ప్రభుత్వాసుపత్రికి జంగారెడ్డిగూడెం నవభారత్ పామాయిల్ (ఏఎస్ చౌదరి ఫౌండేషన్ సిఎస్ఆర్ యాక్టివిటీ–ఎన్ బి ఎల్ ) ఫ్యాక్టరీ మౌలిక సామాగ్రి అందించి తన సేవా గుణాన్ని చాటుకుంది. బుధవారం నవభారత పామాయిల్ ఫ్యాక్టరీ పి ఆర్ ఓ ఏవి రాఘవరావు రూ. 5.00 లక్షలు విలువైన (కంప్యూటర్, ఏసి, బీరువాలు, కుర్చీలు, ఫ్యాన్లు) అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గాయత్రి మాట్లాడుతూ ఆసుపత్రికి రోగుల సౌకర్యార్థం ఉచితంగా సామాగ్రి అందజేయడం పట్ల పామాయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఫ్యాక్టరీ పిఆర్వో ఏవి రాఘవరావు మాట్లాడుతూ ఎస్ ఎస్ చౌదరి ఫౌండేషన్ పోలవరం నియోజకవర్గంలో రూ 45.00 లక్షల రూపాయలు విలువైన సామాగ్రిని ప్రభుత్వ ఆసుపత్రులకు అందించిన తెలిపారు. జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రికి గత సంవత్సరం కూడ రూ. 5.5 విలువైన సామాగ్రిని అందించినట్లు తెలిపారు. నవభారత్ పామాయిల్ యాజమాన్యం రైతుల సంక్షేమమే కాకుండా సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటుందని అన్నారు. అదేవిధంగా ఈ సమావేశంలో పామాయిల్ రైతులు తమ దృష్టికి తీసుకొచ్చిన అన్ని సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు చాట్రాతి ప్రసాద్, కొండపల్లి ప్రసాద్, గారపాటి శ్రీను, కోలా లక్ష్మణ్, కొర్ల సత్యనారాయణ, ఆసుపత్రి సిబ్బంది కూరం ప్రసాద్, మంగ తదితరులు పాల్గొన్నారు.

## తపస్ జూనియర్ కాలేజీ విద్యార్థులని అభినందించిన ఎంపి పుట్టా మహేష్ కుమార్

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: తపస్ జూనియర్ కాలేజీ విద్యార్థులని పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ అభినందించారు. జూనియర్ కాలేజ్ ఫలితాల్లో ఇంటర్ నూతనంగా ప్రారంభించిన తపస్ విద్యా సంస్థలందు ఎంపీసీ చదువుతున్న రావూరి జైత్ర 464 మార్కులు సాధించడం పట్ల తపస్ యాజమాన్యం ఎంపీని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ %శ్రీ% విద్యార్థిని అభినందించి, సత్కరించడం జరిగింది. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తాను అందుబాటులో ఉంటానని, భవిష్యత్తులో ఉన్నత స్థితిలో ఉ ండాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఎంపీ సూచించారు. ఈ కార్యక్రమంలో తపస్ విద్యాసంస్థల డైరెక్టర్ పారేపల్లి నరేష్, బుద్దాల గోపి, నడి కోట హరిప్రసాద్ ఉన్నారు.



# పెనుమంట్రలో పోషణ పక్షోత్సవాలు

పెనుమంట్ర, ఏప్రిల్–16, ప్రభాతవార్త: మండల కేంద్రం పెనుమంట్ర, భట్లమగుటూరు అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్షోత్సవాల నిర్వహించినట్లు అంగన్వాడి సూపర్వైజర్లు ఎస్ వెంకటలక్ష్మి, వరలక్ష్మి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పోషణ ట్రాకర్ యాప్ లో వారు సొంతంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం గురించి వివరించడం జరిగిందన్నారు. చిరుధాన్యాలు ప్రాముఖ్యత, తల్లి బిడ్డ ఆరోగ్యం, అంగన్వాడి అందించే సేవలు గురించి, తల్లిపాలు ప్రాముఖ్యత గురించి వివరించారు. సామాజిక వేడుకలో భాగంగా గర్భవతుల నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఎన్ వెంకటరత్నం, కవిత, శాంతి, అరుణ, సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.



## కిచ్చా సుదీప్ 'బిల్లా రంగ బాషా' షూటింగ్ షురూ

వన్ అండ్ ఓన్లీ సూపర్‌స్టార్ బాద్‌షా కిచ్చా సుదీప్ హీరోగా, విజనరీ అనుప్ భండారి దర్శకత్వం వహించిన ఈ చిత్రం, 2209 ఎడి ఫ్యూచర్‌లో సెట్ చేయబడిన ఇంతకు ముందెన్నడూ చూడని సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించనుంది.



గ్రాండ్ స్కేల్ లో బిల్లా రంగ బాషా భారతీయ సినిమా నుంచి సైన్స్ ఫిక్షన్ కథ చెప్పడంలో ఒక అడ్వెంచర్ జర్నీని సూచిస్తోంది. బ్లాక్‌బస్టర్ హనుమాన్ మేకర్స్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మాణంలో అద్భుతమైన స్టార్ పవర్, టెక్నికల్ వాల్యూస్ లో ఈ సినిమా న్యూ బెంచ్ మార్క్‌ని క్రియేట్ చేయనుంది.

## దిల్ రాజు కొత్త ఎఐ స్టార్ట్



ప్రముఖ చిత్ర నిర్మాత దిల్ రాజు క్వాంటం ఎఐ గ్లోబల్‌తో చేతులు కలిపి కొత్త ఎఐ ప్రొడక్ట్ కంపెనీని ప్రారంభించారు. ఈ కంపెనీ సినిమాలు, ఎంటర్టైమెంట్ ఇండస్ట్రీ కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని ఉపయోగించి స్మార్ట్ టూల్స్ రూపొందించడంపై దృష్టి పెడుతుంది. ఎఐ ఆధారిత సాధనాలు అందించడం ద్వారా కంటెంట్ క్రియేటర్స్, స్టూడియోలు, స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లకు సహాయం చేయడం, స్క్రిప్ డెవలప్మెంట్, ప్రీ విజువలైజేష్, ఎడిటింగ్, ప్రేక్షకులతో కనెక్ట్ అయ్యే క్రియేట్ ప్రోసస్‌లో ప్రతి భాగానికి మద్దతు ఇవ్వడం దీని లక్ష్యం, ఆటోమేషన్, స్మార్ట్ ఎఐ ఉపయోగించడం ద్వారా, ఈ కొత్త వెంచర్ కథలను సృష్టిండం, ఆస్వాదిండం విప్లవాత్మక మార్పుకు నాంది కానుంది. కంపెనీ పేరు, ప్రొడక్ట్స్ లిస్టు, లాంచ్ వివరాలు మే 4, 2025న తెలియ జేస్తారు. ఈ సందర్భంగా దిల్ రాజు తన ఆలోచనలు పంచుకున్నారు. ఇది కేవలం మెరుగైన కంటెంట్ గురించి మాత్రమే కాదు, మొత్తం ఎంటర్టైమెంట్ వరల్డ్‌కి మద్దతు ఇచ్చే బలమైన ఎఐ వ్యవస్థ నిర్మాణం గురించి. క్వాంటం ఎఐ గ్లోబల్ సాంకేతిక నైపుణ్యాలతో, సృజనాత్మకత ఎలా పనిచేస్తుందో మార్చే శక్తివంతమైన, ఫ్యూచర్‌కి రెడీగా వున్న సొల్యూషన్స్ తీసుకు రావడానికి మేము సిద్ధంగా ఉన్నా మన్నారు.

## '45' టీజర్ లాంచ్

శివరాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "45". ఈ చిత్రాన్ని సూరజ్ ప్రొడక్షన్ బ్యానర్‌పై శ్రీమతి. ఉమా రమేష్ రెడ్డి, ఎం రమేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు అర్జున్ జన్యా "45" సినిమాతో దర్శకుడిగా మారుతున్నారు. భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా తెరకెక్కిన ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియే ట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా టీజర్ లాంచ్ కార్య క్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత ఎం.రమేష్ రెడ్డి మాట్లాడుతూ, మా 45 మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఈసినిమాను మేమంతా ఇష్టపడి, కష్టపడి చేశాం. మీ సపోర్ట్ మా మూవీకి కావాలి. ఇలాంటి కాన్సెప్ట్ సినిమా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఇప్పటి దాకా రాలేదని చెప్పగలను. ఇప్పుడున్న సామాజిక పరిస్థితులకు 45 లాంటి మూవీ కావాలి. సనాతన ధర్మం గురించి ఈ చిత్రంలో అంశాలుంటాయి. ప్రేక్షకులకు కావాల్సిన అన్ని ఎలిమెంట్స్‌తో 45 మూవీ ఆకట్టుకుంటుంది. ట్రైలర్ లాంచ్‌లో మా మూవీ గురించి మరింత వివరంగా మాట్లాడుతాను. అన్నారు. దర్శకుడు అర్జున్ జన్యా మాట్లాడుతూ, 45 మూవీని శివరాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టితో చేయడం సంతో షంగా ఉంది. శివరాజ్ కుమార్‌కి కథ చెప్పినప్పుడు ఈ సినిమాకు నువ్వే డైరెక్షన్ చేయి అని ఎంకరేజ్ చేశారు. ఆయన మాటతోనే ఈ సినిమాకు దర్శకత్వం చేసే కాన్ఫిడెన్స్ వచ్చింది. శివరాజ్ కుమార్ ఈ సినిమాలో ఒక కొత్త తరహా పాత్రలో కనిపిస్తారు. ఆయనకు ఆరోగ్యం బాగా లేకున్నా, ఎంతో సపోర్ట్ చేసి సినిమాలో నటించారు. ఉపేంద్రని ఎలాంటి పాత్రలోనైనా డైరెక్టర్స్ చూపించగలరు. ఆయన దర్శకులకే దర్శకుడు. 45 మూవీని మూవీని ముందుగా సీజీ, డైలాగ్స్, బీజీఎంతో సహా విజువలైజ్‌చేసి, ఆ తర్వాత షూటింగ్ చేశాం. ఈ పద్ధతి వల్ల ఒక్క సీన్ కూడా వేస్టేజ్ ఉండదు, ప్రొడ్యూసర్స్‌కు బడ్జెట్ ఆదా అవు తుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో కూడా గొప్ప దర్శకులు ఉన్నారు. వారు కూడా ఇలాంటి ప్రయత్నం చేస్తారని కోరుకుంటున్నా. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో స్క్రీన్ ప్లే పరంగా కొత్తదనంతో ఉండే చిత్రమిది అన్నారు. హీరో ఉపేంద్ర మాట్లాడుతూ, 45 మూవీలో నన్ను చాలా కొత్తగా చూపించారు దర్శకుడు అర్జున్ జన్యా. ఆయన కథ చెప్పేందుకు వచ్చినప్పుడు నేను ఇంట్లో కాజువల్‌గా ఉన్నా ను. అది చూసి ఈ మూవీలో నా గెటప్ అలాగే ఉండాలని డైరెక్టర్ చెప్పారు. ఈ చిత్రంలో ఓం సినిమాకు సంబంధించిన ఓ డైలాగ్ ఉంటుంది. ఆ డైలాగ్‌ను ఎంతో క్రియేటివ్‌గా ఈ మూవీలో ఉపయోగించారు దర్శకుడు అర్జున్ జన్యా. ఆయన వందకు పైగా చిత్రాలకు సంగీతాన్ని అందించారు.



## 'అగ్రహారంలో అంబేద్కర్' ఫస్ట్ లుక్

మన రాజ్యాంగ రూపశిల్పి బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా, "అగ్రహారంలో అంబేద్కర్" సినిమా ఫస్ట్ లుక్ లాంచ్ చేశారు. తెలంగాణ అధికారపక్ష ఎమ్.ఎల్.సి అద్దంకి దయాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇప్పటికే పలు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ చలనచిత్రోత్స వాలలో పురస్కారాలు అందుకున్న ఈ చిత్రాన్ని రామోజీ లక్ష్మోజి ఫిల్మ్స్ పతాకంపై మంథా కృష్ణచైతన్య స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. హీరో కూడా ఆయనే కావడం విశేషం. మెల్లగా మరుగున పడుతున్న అంబేద్కర్ భావజాలాన్ని విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యంగా తెరకెక్కిన ఈ చిత్రం విడుదలకు పూర్తి సమయ సహకారాలు అందిస్తామని, "మన దేశ రాజ్యాంగ సృష్టికర్త అయిన అంబేద్కర్‌ను ప్రతిఒక్కరూ గౌరవించాలని, ప్రతి స్కూల్‌లో ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించాలని" ఈ సందర్భంగా అద్దంకి దయాకర్ పిలుపునిచ్చారు. ఇంకా ఈ వేడుకలో ప్రముఖ దర్శకులు చంద్రమహేష్, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, సంతోషం సురేష్, సీనియర్ హీరో రాంకి, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ చైర్మన్ హరి గోవింద ప్రసాద్, మేకర్స్ ఆఫ్ మిల్క్ షేక్స్ సి.యి.ఓ రాహుల్, రాయల్ రిడ్జ్ ప్రాపర్టీస్ సి.యి.ఓ శ్రీవికాస్, సివిల్ కోర్ట్ జడ్జి సురేష్, అంబేద్కర్ యాక్టివిస్ట్ అనిత, సినిటేరియా మీడియా వర్క్స్ అధినేత వెంకట్ బులెమాని పాల్గొని, "అగ్రహారంలో అంబేద్కర్" అసాధారణ విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ చిత్రాన్ని సినిటేరియా మీడియా వర్క్స్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నా మన్నారు.



## 'భరత్ అనే నేను' రీరిలీజ్

రాజకీయాలు ఎలా ఉండాలి? ఎలా ఉండకూడదు? అన్న సందేశాన్ని ఆవిష్కరిస్తూ, దానికి చక్కటి ఫ్యామిలీ డ్రామా, ప్రేమ, వినోదం వాటి అంశాలను మేళవించి రూపొందించిన "భరత్ అనే నేను" చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో వేరుగా చెప్పనక్కరలేదు. సూపర్ స్టార్ మహేష్ బాబు కథానాయకుడిగా తన పాత్రకు ప్రాణ ప్రతిష్ట చేయగా, అందాల భామ కైరా అద్వాణీ జోడీగా నటించింది. కొరటాల శివ దర్శకత్వంలో డీవీవీ దానయ్య నిర్మించిన ఈ చిత్రం 2018 ఏప్రిల్ 20న ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. సరిగ్గా ఏడేళ్ల కిందట ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన ఈ చిత్రం ఈ నెల 26న ప్రపంచవ్యాప్తంగా రీరిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 19న ఉదయం గం.11-11 నిమి. అడ్వాన్స్ బుకింగ్ ఓపెన్ చేస్తున్నారు. కాగా ఈ రీరిలీజ్‌లో కూడా ఈ చిత్రం అద్భుతమైన ప్రేక్షకుల, అభిమానుల ఆదరణను చూరగొంటుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ఈ చిత్రంలో ముఖ్యమంత్రి పాత్రలో మహేష్ బాబు తన నటనలోని మరో కొత్త కోణాన్ని ఆవిష్కరించారు. నేటి రాజకీయ వ్యవస్థ ఎలా ఉంటోంది, ఎలాంటి రాజకీయ నాయకుల వల్ల వ్యవస్థ ఎలాంటి పరిణామాలకు దారితీస్తోంది అన్న అంశాలను అన్ని తరగతుల ప్రేక్షకు లకు అర్థమయ్యేలా చూపించారు. సినిమా ఆద్యంతం అందులో లీనమయ్యేలా చేస్తుంది. ప్రకాష్ రాజ్, శరత్ కుమార్, దేవరాజ్ నటన అదనపు ఆకర్షణ. రవి కె. చంద్రన్ ఛాయా గ్రహణం, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అలరింప జేస్తాయి.



## మతిపోగొడుతున్న 'మేఘా ఆకాష్'

మేఘా ఆకాష్ ప్రధానంగా తెలుగు, తమిళ చిత్రాలలో నటిస్తుంది. ఆమె 1995 అక్టోబర్ 26న చెన్నైలో జన్మించింది. తండ్రి తెలుగు, తల్లి మలయాళీ, ఇద్దరూ ప్రకటనల రంగంలో పనిచేస్తారు. మేఘా చెన్నైలోని లేడీ ఆండల్ స్కూల్, మహిళా క్రిస్టియన్ కాలేజీలో విజువల్ కమ్యూనికేషన్స్ లో బీ.ఎస్సీ పూర్తి చేసింది. మేఘా ఆకాష్ ప్రధానంగా తెలుగు, తమిళ చిత్రాల లో నటిస్తుంది. ఆమె 1995 అక్టోబర్ 26న చెన్నైలో జన్మించింది. తండ్రి తెలుగు, తల్లి మలయాళీ, ఇద్దరూ ప్రకటనల రంగంలో పనిచేస్తారు. మేఘా చెన్నైలోని లేడీ ఆండల్ స్కూల్ మరియు మహిళా క్రిస్టియన్ కాలేజీలో విజువల్ కమ్యూనికేషన్స్‌లో బీ.ఎస్సీ పూర్తిచేసింది. మేఘా ఆకాష్ ప్రధానంగా తెలుగు, తమిళ చిత్రాలలో నటిస్తుంది. ఆమె 1995 అక్టోబర్ 26న చెన్నైలో జన్మించింది. తండ్రి తెలుగు, తల్లి మలయాళీ, ఇద్దరూ ప్రకటనల రంగంలో పనిచేస్తారు. మేఘా చెన్నైలోని లేడీ ఆండల్ స్కూల్ మరియు మహిళా క్రిస్టియన్ కాలేజీలో విజువల్ కమ్యూనికేషన్స్‌లో బీ.ఎస్సీ పూర్తిచేసింది. 2017లో నితిన్‌సరసన "లై" అనే తెలుగు చిత్రంతో సినీ రంగం లో అడుగుపెట్టింది. ఈచిత్రం విజయం సాధించకపోయినా, ఆమె నటనకు మంచిగుర్తింపులభించింది. ఎస్ఐఐఎంఎ అవార్డు ఉత్తమ తొలినటిగా నామినేషన్ అందుకుంది. 2017లో నితిన్ సరసన "లై" అనే తెలుగు చిత్రంతో సినీ రంగంలో అడుగుపెట్టింది. ఈ చిత్రం విజయం సాధించకపోయినా, ఆమె నటనకు మంచిగుర్తింపు లభించింది. ఎస్ఐఐఎంఎ అవార్డు ఉత్తమ తొలి నటిగా నామినేషన్ అందుకుంది. ఆ తర్వాత "ఛల్ మోహన్ రంగ" (2018), "రాజ రాజ చోర" (2021), "డియర్ మేఘా" (2021)వంటి తెలుగుచిత్రాలతో పాటు తమిళంలో "పెట్టా" (2019), "ఎన్నై నోక్కి పాయుమ్ తోట" (2019), హిందీలో "సాటిలైట్ శంకర్" (2019) చిత్రాలలో నటించింది. ఆ తర్వాత "ఛల్ మోహన్ రంగ" (2018), "రాజ రాజ చోర" (2021), "డియర్‌మేఘా" (2021) వంటి తెలుగు చిత్రాలతో పాటు తమిళంలో "పెట్టా" (2019), "ఎన్నై నోక్కి పాయుమ్ తోట" (2019), హిందీలో "సాటిలైట్ శంకర్" (2019) చిత్రాలలో నటించింది.






## 'మధురం' ట్రైలర్ విడుదల

యంగ్ హీరో ఉదయ్ రాజ్, వైష్ణవి సింగ్ జంటగా శ్రీ వెంకటేశ్వర ఎంటర్ టైన్మెంట్ పతాకంపై టాలెంటెడ్ డైరెక్టర్ రాజేష్ చికిలే దర్శకత్వంలో అభిరుచి గల నిర్మాత యం.బంగార్రాజు నిర్మించిన చిత్రం మధురం. ఎ మెమొరబుల్ లవ్ అనేది ట్యాగ్ లైన్. టీనేజ్ లవ్ స్టోరీగా తెరకెక్కిన ఈ చిత్రం.. ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను సక్సెస్ ఫుల్ మాస్ డైరెక్టర్ వీవీ వినాయక్ విడుదల చేశారు. అనంతరం డైరెక్టర్ వీవీ వినాయక్ మాట్లాడుతూ, ట్రైలర్ చాలా ప్లెజెంట్‌గా ఉంది. మంచి ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో బంగార్రాజు ఈ చిత్రాన్ని రూపొందించారు. ఈ మధు రం చిత్రం మధురమైన అమ్మాయి లవ్ స్టోరీ. ఆటైమ్‌లో సినిమా చూసినవాళ్లంతా పదేళ్ల తర్వాత రావాల్సిన సినిమా అన్నారు. అలాంటి కాన్సెప్ట్‌తోనే ఇప్పుడు ఈ సినిమా రావడం ఆనందంగా ఉంది. ఇలాంటి ప్రయోగాత్మక ప్రేమకథలు రూపొందించడం కత్తిమీద సాములాంటిది. కానీ ట్రైలర్ చూశాక ఎమోషన్ బాగా వర్కవుట్ అయ్యిందని అనిపించింది. ఈ సినిమా పెద్ద సక్సెస్ అవుతుందని నమ్ముతున్నా. ఇలాంటి చిత్రాలను ఎంకరేజ్ చేస్తే బంగార్రాజు లాంటి కొత్త ప్రొడ్యూసర్స్ ఇండస్ట్రీకి వస్తారు. టీమ్ అందరికీ గుడ్ లక్ అని అన్నారు. రఘుకుంచె మాట్లాడుతూ, ఈ చిత్రంలోని పాటలన్నీ మధురాతి మధురంగా ఉన్నాయి. ట్రైలర్ కూడా చాలా బాగుంది. 90స్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన చిత్రాలన్నీ పెద్ద హిట్ అయ్యాయి. ఈ సినిమా కూడా విజయం సాధించాలని కోరుకుంటున్నా. ప్రతి ఒక్కరి జీవితంలో ఫస్ట్ లవ్ స్టోరీకి ఒక ప్రత్యేకత ఉంటుంది. అలాంటి కంటెంట్ తో ఈ చిత్రాన్ని రూపొందించారు. ఉదయ్ రాజ్ హీరోగా మరిన్ని పెద్ద సినిమాలు చేయాలి. తనతోపాటు టీమ్ అందరికీ మంచి బ్రేక్ రావాలని కోరుకుంటున్నా అని అన్నారు. దర్శకులు విజయ్ కుమార్ కొండా మాట్లాడుతూ, ఈ టైటిల్ ఎంత మధురంగా ఉందో సినిమా కూడా అంతే మధురంగా ఉంటుంది. తొంభైల కాలంలోని స్వచ్ఛమైన ప్రేమను ఇందులో చూపిస్తున్నారు. ప్రేక్షకులకు చక్కని అనుభూతిని కలిగిస్తుంది. పాటలన్నీ చాలా వినసొంపుగా ఉన్నాయి. హీరో హీరోయిన్స్ బాగా పెర్ఫార్మ్ చేశారు. టీమ్ అందరికీ ఈ చిత్రం విజయం సాధించి హీరోగా ఉదయ్ రాజ్‌కి, దర్శకుడిగా రాజేష్‌కి, మంచి భవిష్యత్తు రావాలని కోరుకుంటూ టీమ్ అందరికీ ఆల్ ద బెస్ట్ అని చెప్పారు. ఈ సందర్భంగా అంగరంగ వైభవంగా ప్రిరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, రఘు కుంచె, దర్శకులు విజయ్ కుమార్ కొండా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ మధురం ట్రైలర్ చాలా బాగుంది. టీనేజ్ లవ్ స్టోరీ చూడగానే నా ఫ్లాష్బ్యాక్ గుర్తొచ్చింది. 2008లో నేను ఫస్ట్ డైరెక్షన్ చేసిన సినిమా అందమైన మనసులో. అది పదమూడేళ్ల మధురమైన హిట్ ఇవ్వాలని కోరుకుంటున్నా అని అన్నారు. హీరో ఉదయ్ రాజ్ మాట్లాడుతూ మా ట్రైలర్ రిలీజ్ చేసిన వినాయక్‌కి ధన్యవాదాలు. ఆయన సపోర్ట్ మర్చిపోలేనిది. ఇక ఈ సినిమా పూర్తి చేయడానికి బంగార్రాజు చాలా సపోర్ట్ చేశారు. బడ్జెట్ విషయంలో కాంప్రమైజ్ కాకుండా మంచి అవుట్‌పుట్ రావాలనుకున్నారు. డైరెక్టర్ రాజేష్ వెరీ హార్డ్ వర్కర్. నైంటీస్ కథ కావడంతో చాలా కేర్ తీసుకుని రూపొందించారు. మ్యూజిక్ డైరెక్టర్ వెంకీ వీణ అద్భుతమైన సంగీతం అందించారు. డీవోపీ మనోహర్ గారు చక్కని విజువల్స్ ఇచ్చారు. ఈ చిత్రం ఆడియెన్స్ అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది"అని చెప్పారు. దర్శకుడు రాజేష్ చికిలే మాట్లాడుతూ, ఈ కథను ఎంత బాగా రాసుకున్నానో.. అంతే చక్కని టీమ్ కుదిరింది. హీరో ఉదయ్, హీరోయిన్ వైష్ణవి చాలా బాగా నటించారు. కెమెరామేన్ మనోహర్ మంచి విజువల్స్ అందించారు. వెంకీ వీణ సంగీతం అందర్నీ అలరిస్తుంది. ప్రొడ్యూసర్ బంగార్రాజు చేసిన సపోర్ట్‌తో బెస్ట్ అవుట్‌పుట్ వచ్చింది.



## 'డిఫరెంట్' ట్రైలర్ లాంచ్

వండర్ బ్రదర్స్ ఇంటర్నేషనల్ ఫిలిమ్స్ ప్రవేట్ లిమిటెడ్ బ్యానర్ లో జి. ఎన్.నాష్, అజీజ చీమరువ, ప్రట్టీ జో, సన, రోబర్ట్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం డిఫరెంట్ ఎన్.ఎస్.వి.డి శంకరరావు నిర్మాతగా డ్రాగన్ (ఉదయ భాస్కర్) దర్శకత్వంలో లియోన్ ఆర్ భాస్కర్ కెమెరామెన్‌గా చేస్తున్నా ఈ సినిమాకు నిహాల్ సంగీతం అందించారు. అందరూ మంచి టెక్నీషియన్స్ వర్క్ చేసిన బెస్ట్ ఫిలిం ఇది. ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్ చాలా బాగుంది, ఒక సస్పెన్స్ థ్రిల్లర్ జోనల్ లో ఈ సినిమా ఏప్రిల్ 18న థియేటర్స్ లో విడుదల కాబోతోంది. ఇంటర్నేషనల్ స్టాండెడ్స్‌తో, సూపర్బ్ విజువల్స్ ఈ మూవీ ఉంటుందని ట్రైలర్ చేస్తుంటే తెలుస్తోంది. తెలుగు నిర్మాత ఎన్.ఎస్.వి.డి శంకర్రావు చేసిన ఈ హాలీవుడ్ చిత్రం డిఫరెంట్. మంచి సినిమాలు చెయ్యాలనే ఆలోచనతో ఈ ప్రాజెక్ట్ స్టార్ట్ చెయ్యడం జరిగింది. కథ, కంటెంట్ బాగుంటే ఏ సినిమా అయినా సరే ప్రేక్షకులు ఆధరిస్తారు, అదే తరహాలో ఈ డిఫరెంట్ సినిమా రాబోతోంది. ఏప్రిల్ 18న విడుదల కాబోతున్న ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించే విధంగా ఉంటుందని చిత్ర యూనిట్ నమ్మకంగా ఉంది. ఎస్ కే ఎమ్ ఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా ఏప్రిల్ 18వ తారీఖున ప్రపంచవ్యాప్తంగా విడుదల అవుతుంది.



# ఫలితాల సాధనకు లక్ష్యాలు

మనం రోజు వారీ చేసే పనుల్లో 40 నుంచి 50 శాతం పనులు ఒక అలవాటుగానే చేస్తామని పరిశోధనలు చెబుతున్నాయి. అంటే ఒక విషయాన్ని అలవాటుగా మార్చుకోవడం ద్వారా ప్రత్యేక శ్రద్ధ పెట్టకుండానే సులభంగా దాన్ని పూర్తి చేస్తామన్నమాట! అందుకే జీవితంలో అలవాటుకు అంత ( ప్రాధాన్యం ఉంటుంది. మన అలవాట్లు వ్యక్తిగత అభివృద్ధికి చక్రవడ్డీ లాంటివంటారు. విజయం రోజువారీ అలవాట్ల ఫలితమే తప్ప ఒక్క రోజులో అందుకునేది కాదు. రోజువారీ మన అలవాట్లలో ఒక శాతం మార్పు సాధించగలిగితే చాలు ఏడాదిలో మనం ఆశించినదానికన్నా ఎన్నో రెట్లు మెరుగవుతాం. వినేప్పుడు ఇది వింతగానే అనిపిస్తుంది. కానీ ఆ ఒక్కశాతం మార్పుతో విజయం ఎలా సాధ్యమవుతుందన్న విషయం కాస్త ఆలోచిస్తే ఇట్టే అర్థమవుతుంది. వరుసగా మూడు రోజులు జిమ్ చేసినా శరీరాకృతిలో ఏం మార్పు గమనించలేం. పది రోజులపాటు రోజూ అరగంట ఇంగ్లీష్ సాధన చేసినా అంత పెద్ద ప్రభావం ఏం ఉన్నట్లు కనిపించదు. కానీ ఇవే పనులు నిత్యం చేస్తూ ఉంటే అలాగే, ఒకరోజు మసాలాలు అధికంగా ఉండే ఆహారం తిన్నా సమస్యగా అనిపించదు. ఒకసారి ప్రాజెక్టును చివరి రోజు వరకు ఇవ్వలేకపోయినా తీవ్రమైన ప్రభావం ఏం ఉండదు. కానీ ఇవే అలవాటుగా మళ్లీ మళ్లీ చేస్తే తప్పకుండా మన జీవితం మీద వాటి ప్రభావం ఉంటుంది. మంచి అలవాటుకు మంచి ప్రభావం, చెడు అలవాటుకు దానికి తగ్గ



ప్రభావం. ఒక్కశాతం మార్పులో వచ్చే తేడా మనకు నిజంగానే వెనువెంటనే కనిపించదు. అది మన మీద ప్రభావం చూపించడంలేదని నిరాశకు గురవుతాం. కానీ ఆ మార్పు కనిపించడానికి ఒక బ్రేక్ ఈవెన్ పాయింట్ కావాలి. అందరికీ కొన్ని లక్ష్యాలుంటాయి. వాటిని అందుకునే దిశగా ప్రయాణించాలనన ఆశా ఉంటుంది. దీనికి ఒక మంచి వ్యవస్థ అవసరం ఉంటుంది. లక్ష్యాలు అన్నవి సాధించాలకున్న ఫలితాలు. వ్యవస్థ అన్నది ఫలితాలను సాధించే ప్రక్రియ. అయితే కేవలం లక్ష్యాల దృష్టిలోనే ప్రక్రియ సాగితే వ్యక్తిత్వ వికాసం అన్నది కొరవడుతుంది. లక్ష్యాన్ని చేరాక ఒకరకమైన స్తబ్దత ఆవరిస్తుంది. అందుకోలేకపోతే నిస్తేజమూ వస్తుంది. కానీ లక్ష్యాన్ని చేరే ప్రక్రియను ఆస్వాదించగలిగితే వాటిని అందుకోగలడంతో పాటు మనల్ని మనం తీర్చిదిద్దుకోవచ్చు. అలవాట్లు అనేవి ఫలితాలు కాదు, ప్రారంభాలు అంటూ చెబుతారు. పనిని అలవాటుగా మార్చుకో వాలనుకుంటే ముందు దాన్ని అత్యావశ్యకం చేయాలి. అంటే లేచి పక్క సర్దగానే నోట్సును దిండు మీద పెట్టాలి. ఇక పక్క దగ్గరికి రాగానే అది తప్పకుండా కనిపిస్తుంది. నచ్చినది రాసే ప్రయత్నం చేస్తే రాయాలన్న ఆసక్తి పెరుగుతుంది. రోజువారీ చేసే మంచి పనులు, సరైన అలవాట్లు మార్పుకు కారణం అవుతాయి. ఆ అనుభూతి చెందాలనుకుంటే అణువంత మారడం ప్రారంభించడి మరి!

**చెలి చిట్కా**

★ కర్పూరం దగ్గుకు, కలరాకు బాగా పనిచేస్తుంది.

★ గాట్లు, దెబ్బలు, కోతలకు తేనె పూస్తే త్వరగా గాయాలు నయమవుతాయి.

## భక్త విజయం

భక్త విజయం భగవంతునికి భక్తునికి మధ్య మధ్యవర్తులుండరు. భగవంతునికి భక్తునికి మధ్య అడ్డంకులు ఉండవు. హేమాడ్‌పంత్ రచించిన శ్రీ సాయి సచ్చరితలో మద్రాసు రాష్ట్రం నుండి ఒక కుటుంబం వచ్చి సాయిని దర్శించినట్టుంది. ఆ కుటుంబంలోని భార్య పేరు ఆదిలక్ష్మీ అమ్మాళ్, భర్త పేరు గోవింద స్వామి.



ఆదిలక్ష్మీ అమ్మాళ్, తన భర్త, ఇద్దరు పిల్లలతో తీర్థయాత్రలకు బయలుదేరారు. నాసిక్ చేరారు. అక్కడ నర్సింగ్ మహారాజ్ ఆ కుటుంబాన్ని సాయి దర్శనం గావించుకొనుమని ఆదేశించాడు. వారు సాయి సన్నిధిలో నెలన్నర పైగా ఉన్నారు. సాయిబాబా ప్రతి దినం మిఠాయి, రెండు రూపాయలు ఇచ్చేవాడు. ఆదిలక్ష్మీ అమ్మాళ్ రామ భక్తురాలు. అప్పుడప్పుడు ఆమెకు రామ దర్శనం కూడా అయ్యేది. కాని ప్రాపంచిక వ్యామోహం భక్తి స్థానాన్ని ఆక్రమించటం వలన ఆమెకు తరచు రామ దర్శనం కలిగెడిది కాదు. ఆమె షిరిడీకి చేరి, సాయిని సందర్శించిన అనంతరం ఆమె భక్తి మరల పూర్వ స్థాయికి చేరింది. ఆగస్టు 30, 1915న ఆమె స్వయంగా సాయిబాబాకు బజ్జీలు, పాయసం తయారు చేసింది. ఆ నైవేద్యమును అత్యంత భక్తితో ద్వారకామాయిలో కొలువైన సాయి సన్నిధి చెంత నుంచినది. అంతకంటె ఎవరు ఏమి చేయగలరు. ఆమె సాయి ముందు ఉంచిన నైవేద్యపు పళ్లెమును దుర్గాబాయి అనే మరో భక్తురాలు సాయికి దూరంగా జరిపింది. అయితే సాయిబాబా కొంచెం కొంచెం కదులుతూ ఆదిలక్ష్మీ నైవేద్యం పళ్లెం వద్దకు వచ్చి, దానినే స్వీకరించారు. ఆ నైవేద్యాన్ని అక్కడున్న శ్యామా మొదలైన భక్తులకు పంచిపెట్టి పళ్లాన్ని ఖాళీ చేశారు. సాయి అలా చేయటం ఆదిలక్ష్మీకి ఎంతో సంతసమును కలిగించింది. 'సాయికి మా హృదయాలు తెలుసు, మా ప్రేమకు స్పందించారు' అన్నది ఆదిలక్ష్మీ. భగవంతునికి భక్తునికి మధ్య ఉండవలసినది భక్తి మాత్రమే గాని వేరేది కాదు. భగవంతునకు భక్తితో అర్పించిన దానియందే ప్రీతి. భగవంతునికి ఆడంబరాలతో పనిలేదు. పంచభక్ష్య పరమాన్నాలు అసలే అవసరం లేదు. భక్తితో సమర్పించినది పట్టెడైనను చాలు. మనం భగవంతునికి ఏమి సమర్పించినను అది భక్తి, శ్రద్ధలతో కూడినదై ఉండాలి. అప్పుడే భగవంతుడు దానిని స్వీకరిస్తాడని మనం గ్రహించాలి.

- ఎం.పి.సాయినాథ్

## మందు కాదు, మోహమే కారణం

**వ్యథ**



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న :** మా సమస్య ఎవరికైనా చెప్పాలన్నా సిగ్గుగా ఉంది. ఎంబిఎ చదివే మా అబ్బాయి వరుసకు అక్క అయిన ఆమెను పెళ్లి చేసుకోవడానికి సిద్ధం అయ్యాడు. మా అబ్బాయికి 22 ఏళ్లు. ఆమెకు 34 సంవత్సరాలు. ఏడాది క్రితం ఆమె భర్త ఒక ప్రమాదంలో చనిపోయారు. వారికి అయిదేళ్ల కూతురు కూడా ఉంది. ఆమె మాకు దగ్గరి బంధువు. ఆమె కూడా బిటెక్ చదివింది. ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. చదువు, ఉద్యోగం, ఒక కూతురు ఉన్న ఆమె మా అబ్బాయిని వలలో వేసుకున్నది. నెల క్రితం ఇద్దరు కలసి హైదరాబాద్ వెళ్లి పోయారు. అక్కడ ఒక గుడిలో పెళ్లి చేసుకోవాలని ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే అతని ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా పోలీసుల సాయంతో పట్టుకున్నాము. అందరూ కలసి ఇద్దరిని మందలించి హితవు చెప్పి విడదీశాము. ఆమెను తన పుట్టింటి వారు తీసుకుని వెళ్లారు. మేము మా అబ్బాయిని మా ఇంటికి తీసుకుని వచ్చాము. అయితే మా వాడు ఎవరితోనూ కలవకుండా, మాట్లాడకుండా మౌనంగా ఉంటున్నాడు. తన గదిలో కూర్చుని స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్‌తో కాలక్షేపం చేస్తున్నాడు. కాలేజికి పంపడానికి భయపడి ఇంటిలోనే ఉంచుకున్నాము. ఈ నెల రోజుల్లో దాదాపు అయిదు కిలోల బరువు తగ్గాడు. అన్నం తినడం తగ్గించేశాడు. ఎప్పుడూ ఏదో పోగొట్టుకున్న వాడిలా దిగులుగా ఉంటున్నాడు. మా వాడిని ఆమె వలలో వేసుకున్నదని తెలిసింది. ఆమె భర్త వ్యసనపరుడు కావడంతో తరచు గొడవపడేవారు. వారిద్దరి మధ్య సఖ్యత కూడా చెడింది. దీనితో ఆమె మావాడిపై కన్నేసింది.

ఏదో మందువేసి మచ్చిక చేసుకుని ఉంటుందని మా బంధువులు అంటున్నారు. కాబట్టే మా వాడు పిచ్చివాడిలా ఆమె వశం అయ్యాడని అంటున్నారు. కాబట్టి అతనికి ఆమె పెట్టిన మందు తీయించమని సలహా ఇస్తున్నారు. మందు ప్రభావం వల్లనే బక్కచిక్కిపోతున్నాడని అనుభవజ్ఞులు చెపుతున్నారు. ఈ దశలో మా అబ్బాయిని మామూలు మనిషిగా మార్చడానికి తగిన సలహా ఇవ్వండి.

ఒక సోదరి, అనంతపురం

- ఒక సోదరి ,విశాఖపట్నం.

**జవాబు :** అమ్మా! మీ సమస్య అర్థం అయింది. మీ వాడు తనకంటే 12 ఏళ్ల పెద్దది పైగా భర్త చనిపోయిన మహిళను పెళ్లి చేసుకోవాలని భావించడం విడ్డూరంగా కనిపిస్తుంది. ఇలాంటి వివాహేతర లేదా ఇతర శారీరక సంబంధాలు ఏర్పడినపుడు ఆడవారిని అనుమానించడం జరుగుతుంటుంది. పైగా వారు మందు పెట్టారని భావించి నాటు వైద్యుల ద్వారా తీయించడం (కక్కించడం) జరిగేది. ఇప్పటికీ కొందరు మందుపెట్టారని నమ్మి, తీయించే ప్రయత్నం చేస్తుంటారు. నిజానికి అలాంటి మందు ఎక్కడా లేదు. అయితే నాటు వైద్యులు ఎప్పుడో, ఏదో ఆహారపదార్థంలో మందు కలిపి పెట్టారని చెపుతుంటారు. కషాయం లాంటి ఒక ద్రవాన్ని తాగించి, వాంతులు, విరేచనాలు చేయించి, అందులో మందు బయటపడినట్లు భ్రమ కల్పిస్తారు. అయితే దీనివల్ల వ్యక్తిలో మార్పు కనిపించడంలో నిజమని నమ్ముతాము. నిజానికి ఏ పదార్థం రోజుల తరబడి కడుపులో ఉండదు. అయితే ఈ అన్ని ప్రక్రియలు పరోక్షంగా వ్యక్తి మనసుపై ప్రభావం చూపి మార్పుకు దోహదం చేస్తాయి. కాగా నాటువైద్యులు ఇచ్చే కషాయంలో హార్మోన్ల ప్రభావాన్ని తగ్గించే గుణం కూడా ఉంది. అయితే ఈ ప్రక్రియ అశాస్త్రీయం. మీ అబ్బాయికి ఆమె మందు పెట్టింది అన్నది అవాస్తవం. అయితే ఆమెలో ఉన్న మోహం మీ అబ్బాయిని ఆకర్షించేలా చేసింది. మీ అబ్బాయి కూడా మోహానికి గురయ్యాడు. తీవ్రమైన వ్యామోహం వల్ల వివేకం కోల్పోయి ప్రవర్తించారు. ప్రస్తుతం మీ అబ్బాయి డిప్రెషన్‌లో ఉన్నట్లు భావించక తప్పదు. సైకాలజిస్టు ద్వారా కౌన్సిలింగ్ చేయిస్తే మార్పు వస్తుంది.



- ఎన్.బి.సుధాకర్‌రెడ్డి

## బి12 విటమిన్‌కు ఆహారం

శాఖాహారులు ఎదుర్కొనే ప్రధాన సమస్య బి12 లోపం. కొన్ని స్పష్టమైన లక్షణాల రూపంలో ఈ లోపం బయట పడుతూ ఉంటుంది. వాటిని గమనిస్తూ వైద్యుల సూచన మేరకు బి12ను భర్తీ చేస్తూ ఉండాలి. నాడుల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. భిన్నమైన లక్షణాలు, మూలకారణాన్ని కచ్చితంగా కనిపెట్టే వీలు లేకుండా, అయోమయానికి గురి చేస్తాయి. కాబట్టి బి12 లోపంతో తలెత్తే లక్షణాల మీద అవగాహన ఏర్పరుచుకోవడం అవసరం. చేతుల్లో, పాదాల్లో సూదులతో పొడుస్తున్నట్లు అనిపిస్తుంది. ఈ చిత్రమైన లక్షణానికి మూలకారణం బి12 లోపం మూలంగా నాడీ కణాలు సమర్థంగా పని చేయకపోవడమే ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే, నాడులకు మరింత నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది. కాబట్టి చేతుల్లో, పాదాల్లో సూదులతో గుచ్చుతున్నట్లు అనిపిస్తే, వెంటనే వైద్యుల దృష్టికి తీసుకు వెళ్లాలి.

గుండె దడ దడ: విటమిన్ బి12 తగ్గితే, రక్తంలో ఆక్సిజన్ మోతాదు కూడా తగ్గుతుంది. దాంతో రక్తాన్ని సరఫరా చేయడం కోసం గుండె అవసరానికి మించి కష్టపడవలసి వస్తుంది. దాంతో గుండె దడ పెరుగుతుంది. అకస్మాత్తుగా గుండె వేగంగా కొట్టుకోవడం మొదలు పెట్టినా గుండె వేగంలో హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నా బి12 లోపంగా భావించాలి.



పాలిపోయిన చర్మం నవనవలాడే చర్మం ఆరోగ్య లక్షణం. కానీ బి12లోపంతో బాధపడే వ్యక్తుల చర్మం పాలిపోయి, జీవం కోల్పోతుంది. ఇందుకు కారణం ఎ( రక్తకణ్యాల ఉత్తత్తి తగ్గడమే రక్తకణాల ఉత్పత్తికి బి12 దోహదపడుతుంది. ఈ విటమిన్‌లోపిస్తే రక్తలేమి తలెత్తి, చర్మం పాలిపోతుంది. ఈ విటమిన్ లోపంతో ఎర్రరక్త కణాలు చిద్రమైపోతూ ఉంటాయి. దాంతో చర్మం లేదా పసుపు రంగులోకి మారుతుంది. ఇలా చర్మం అకారణంగా రంగుమారితే, విటమిన్ బి12 లోపంగా గ్రహించాలి. నోట్లో పుండ్లు విటమిన్ బి12 ఆరోగ్యకరమైన కణ నిర్మాణానికి సహాయపడుతుంది. ఈ విటమిన్ లోపం నోట్లో తరచూ పుండ్లు ఏర్పడుతూ, తగ్గడానికి ఎక్కువ తరచు తిరగబెడుతూ ఉంటాయి.

ఇలా పెడి ఆ పెదవులు, బుగ్గల లోపల పుండ్లు తలెత్తుతూ ఉంటే, విటమిన్ బి12 లోపంగా పరిగణించాలి. రక్తంలో ఆక్సిజన్ మోతాదు తగ్గడం వల్ల చర్మంలోని రక్తనాళాలకు సరిపడా ఆక్సిజన్ అందక చలి పెరుగుతుంది. ఇతరులకు సౌకర్యంగా ఉన్న తాపమానం మనల్ని అసౌకర్యానికి గురి చేస్తోందంటే విటమిన్ బి12లోపంగా భావించాలి. చల్లదనాన్ని తట్టుకోలేకపోవడం, తక్కువ తాపమానాలను ఏమాత్రం తట్టుకోలేకపోవడం బి12 లోపంతో కనిపించే ప్రధాన లక్షణం.

# పాలనపై అధికారులు'పట్టు'తప్పుతున్నారా?

- టిటిడిలో కీలక పోస్టుల్లో పాతవారే కొనసాగింపు
- అంతర్గత సమాచారం బయటకు చేరుతున్నా మౌనమే!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలనలో ఉన్నతాధికారులు పదినెలలు పదవీకాలం పూర్తిచేసుకున్నా పాలనపై"పట్టు"కలిగించుకోలేకపోతున్నారనే విమర్శలు ఉద్యోగుల్లో గుప్పుమంటోంది. గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో టిటిడిలో తిరుమల,తిరుపతిలో వివిధ హోదాల్లో,పలు విభాగాల్లో కీలక స్థానాల్లో కొనసాగుతున్న అధికారులు, ఉద్యోగులు నేటికీ తిష్టవేసుకుని ఉండటమే ఇటీవల పుణ్యక్షేత్రం తిరుమలలో వరుస వివాదాలకు కారణమని ఉద్యోగసంఘాల నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. ఇందుకు నిదర్శనంగా తిరుపతిలోని ఎస్వీగోశాలలో వంద గోవులు మృతి చెందాయని వైసిపినేత, ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలు వాస్తవమేనని, తనవద్ద ఆధారాలు కూడా ఉన్నాయని సవాల్ విసరడం విస్తుబోయే పరిస్థితి. అంతేగాక తనకు టిటిడిలో ఉన్న చాలామంది ఉద్యోగులు అక్రమాలపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నారనే వ్యాఖ్యలు ఇప్పుడు టిటిడి పాలకమండలి పెద్దలను, టిటిడి ఉన్నతాధికారులను ఆలోచన చేసే దిశగా తీసుకొచ్చింది. గత మూడునెలల కాలంలో ఎస్వీగోశాలలో 43 గోవులు వయోభారం, అనారోగ్యం కారణంగా సహజమరణం చెందినా టిటిడి అధికారులు ఎందుకు బహిరంగ పరచలేదనేది అటు ఇప్పుడు శ్రీవారి భక్తుల్లో ,ఇటు దాతల్లోనూ వ్యక్తమవుతున్న అనుమానాలు. టిటిడిలో తప్పిదాలపై వైసిపి నేతలు బహిరంగంగా వెల్లడించేవరకు అధికారులకు కనీస సమాచారం కూడా లేదా?అనేది ఇప్పుడు పెద్దదుమారం రేపుతోంది. ఎంతో పవిత్రమైన ఎస్వీ గోశాలలో గత రెండేళ్ళ క్రిందట స్వదేశీ గోవులను కూడా విరాళంగా అందజేశారు. వీటినుండి సేకరించే పాలను ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి నైవేద్యంగా,నవనీతసేవకు, నెయ్యి వినియోగిస్తున్నారు. అంతటి అవసరాలున్న గోవులను ప్రత్యేక శ్రద్ధతోనే గోశాల సిబ్బంది కూడా సంరక్షణ భాధ్యత తీసుకున్నారు. అయినా మూడునెలల్లో 43గోవులు మృత్యువాతపడినా గోప్యంగా వుంచడం వెనుక ఆంతర్యం మాత్రం వైసిపిని, ప్రజాసంఘాలు విమర్శలకు అవ కాశంగా మారింది. మరీ గత ఏడాది 2024 లో 179 గోవులు మరణించినా అప్పటి ట్రస్ట్ బోర్డు పెద్దలు గానీ,అధికారులుగానీ సమా చారం బయటకు పొక్కనీయలేదు. ఉన్నఫళంగా గోశాలపై వైసిపి ఫోకస్‌చేసే వరకు ట్రస్టుబోర్డు గానీ, అధికారులుగానీ చర్యలకు ఉపక్రమించ లేదు. రాష్ట్రప్రభుత్వం పాలనవిభాగంలో కీలక మైన అనేక విభాగాలు, వేలసంఖ్యలో ఉన్న తాధికారులు, కీలక ఉద్యోగులు ఉండే సచివా లయం తరహాలో ప్రసిద్ధ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలనలోనూ 7వేలమంది వరకు శాశ్వత ఉద్యోగులు, 12వేలమందిపైగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో మినీసచివాలయంగా పరిపాలన భవనం ఖ్యాతిచెందింది. అంతటి ప్రాధాన్యత ఉన్న, భక్తులు మొక్కుబడులుగా హుండీకి సమర్పించే కానుకల ద్వారానే అధికారులు, ఉద్యో గుల జీతాలు అందుకుంటున్నారు. తిరుమల, తిరుపతిలో సేవాభావంతో ఉద్యోగులు సేవలం దిస్తున్నారు. అయితే గత ఐదేళ్ళ వైసిపి ట్రస్ట్ బోర్డుల హయాంలో కొన్ని విభాగాల్లో సూపరింటెండెంట్‌లు, సీనియర్ అసిస్టెంట్‌లు, జూనియర్ అసిస్టెంట్‌లు, చివరకు క్రిందిస్థాయి ఆఫీస్‌సబార్డినేట్‌లు కూడా ఆయా విభాగాల్లో ఏళ్ళతరబడి తిష్టవేసి పాతవారే కొనసాగుతుం డటం విశేషం. వీరిలో చాలావరకు ఉద్యోగులు వైసిపికి అనుకూలురుగానే వ్యవహరిస్తున్నారనేది ఉద్యోగవర్గాల్లోనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ విషయంగా కొందరు ఉద్యోగ సంఘాల నేతలు కూడా ఉన్నతాధికారులను కలసి విన్నవించినా స్పందించకపోవడం విశేషం. అంతేగాక పాలనపై పట్టుకలిగిఉండాలంటే ఖచ్చితంగా ఉన్నతాధికారులు బాధ్యతలు చేపట్టిన తరువాత ఉద్యోగుల స్థానచలనం జరగాలి. కానీ గత పదినెలలుగా టిటిడిలో తిరుమల,తిరుపతిలో పాతవారే కీలక విభాగాల్లో కొనసాగుతున్నారనేది ప్రధాన ఆరోపణ. ఏకంగా గత వైసిపి పాలనలో జెఇఒగా వచ్చిన అధికారి ఇప్పటికీ కొనసాగుతున్నారనేది ఉద్యోగుల్లో బహిరంగ చర్చ. ఆయన గత వైసిపి ట్రస్ట్‌బోర్డు పెద్దల అడుగులకు మడుగులు వత్తారనే ఆరోపణలు, భారీగా నిధులకు ఆయన సహకరించారని విమర్శిస్తున్నారు.



# రైతులు వేసిన ఉచ్చులో చిక్కుకొన్న చిరుతపులి

## అధికారుల నిర్లక్ష్యంతో మృతి అంటూ నిరసనలు

**మదనపల్లె ఏప్రిల్ 16 ప్రభాతవార్త :** అడవి జంతువుల నుండి వ్యవసాయ పంట పొలాల సంరక్షణకోసం రైతులు వేసిన కంచె, వేటగాళ్ళు వేసిన ఉచ్చులో చిరుతపులి చిక్కుకొంది. గంటల తరబడి ఉచ్చులోనే చిరుతపులి కొట్టుమిట్టాడుతూ మృత్యువాత పడింది. సుమారు 7గంటల పాటు చిరుత ఉచ్చులోనే ఉండి ఆహారం, నీరు లేక మృత్యువాత పడిందని గ్రామస్థులు చెబుతున్నారు. అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే చిరుత మృతి చెందిందని గ్రామస్థులు, సిపిఎం నాయకులు ఘటనా స్థలం వద్ద నిరసనలు వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలిలావున్నాయి. మదనపల్లె రూరల్ మండలం పొన్నూటి పాలెం వ్యవసాయ పొలాల వద్ద రైతులు వేసిన ఉచ్చులో బుధవారం తెల్లవారుజామున చిరుతపులి చిక్కుకొంది. హార్సిలీహిల్స్ నుంచి ఆహారం కోసం చిరుత ఈ ప్రాంతానికి వచ్చి ఉచ్చులో చిక్కుకొన్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ విషయాన్ని ఉదయాన్నే గ్రామస్థులుసంబంధిత అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.చిరుత చేసిన భీకరమైన గాండ్రింపులు, అరుపులతో గ్రామస్థులు భయాందోళన చెందారు.వెంటనే అటవీశాఖ అధికారులు అన్నమయ్య జిల్లా సబ్‌డిఎఫ్ శ్రీనివాసులు, ఫారెస్టు రెయింజ్ అధికారి జయప్రదరావు, డిఆర్‌ఓ మదన్‌మోహన్, ఎస్ఎస్ఓ సుధాకర్‌లు స్థానిక పోలీసులు, రెవెన్యూ, పశుసంవర్థకశాఖ అధికారులతో చిరుత చిక్కుకొన్న సంఘటన స్థలం వద్దకు వెళ్ళారు. ఉచ్చువద్ద నుంచి చిరుతను ప్రాణాలతో కాపాడేందుకు విశ్వప్రయత్నాలు చేశారు. తిరుపతి నుంచి చిరుతను భందించే నిపుణులు వచ్చినా కనీసం తన ప్రాణాలను కాపాడేందుకు ప్రయత్నాలు చేయలేదని పలువురు చెబుతున్నారు. తుపాకిలో మత్తు ఇంజక్షన్ ఇచ్చి స్పృహలోకి నింపాలని అధికారులు చేసిన ప్రయత్నం ఫలించలేదు. మత్తు ఇంజక్షన్ పంపకముందే ఉచ్చులో చిక్కుకొన్న చిరుత విలవిలలాడుతూ మృత్యువాతపడింది. చిరుత గంటల తరబడి ఉచ్చులో ఇరుక్కోవడం వల్ల దాహంతో విలవిలలాడి మృతి చెందిందని గ్రామస్థులు చెబుతున్నారు. మృతి చెందిన చిరుత నిండు గర్భిణీగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతిచెందిన చిరుత మృతదేహాన్ని ప్రత్యేకవాహనంలో మదనపల్లె అటవీశాఖ కార్యాలయానికి తీసుకువచ్చారు. అక్కడ నుంచి పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లెలోని వెటనరి ఆసుపత్రికి తీసుకువచ్చారు. పోస్టుమార్టం చేసిన డాక్టర్లు చిరుత కడుపులో రెండు పిల్లలు ఉన్నట్లు గుర్తించారు. చిరుత పిల్లలను కూడా పోస్టుమార్టంలో చిరుత కడుపులోనుంచి బయటకు తీశారు. సకాలంలో అటవీశాఖ అధికారులు చిరుతను ప్రాణాలతో కాపాడి ఉంటే చిరుతతో పాటు పిల్లలు కూడా సురక్షంగా ఉండేవన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే చిరుత ఘటనాస్థలంలోనే మృతి చెందిందని గ్రామస్థులతో పాటు సిపిఎం జిల్లాకార్యదర్శి శ్రీనివాసులు ఘటనా ప్రాంతంలో నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ అటవీప్రాంతంలో సంచరిస్తున్న చిరుత ఉచ్చుకు చిక్కుకుంటే దానిని కాపాడడంలో అధికారుల వైఫల్యం కళ్ళకు కట్టినట్లు కనపడుతోందని ఆరోపించారు. చిరుతను కాపాడలేకపోయిన అధికారులు అదే చిరుత జనవాసాల్లోకి వచ్చి ఉంటే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇటీవల పొన్నేటిపాళెం, చీకలుబైలు తదితర ప్రాంతాల్లో చిరుతబారిన పడి గొర్రెలు, ఆవులు, మేకలు చనిపోయిన విషయం అధికారుల దృష్టికి వచ్చినా, చిరుత సంచారం ఉందని తెలిసినా ఏ మాత్రం చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి కందుకూరి

## బిసి సంక్షేమ మంత్రి సవిత

**విజయవాడ,ఏప్రిల్16,ప్రభాతవార్తప్రతినిధి:** కందుకూరి వీరేశలింగం పంతులు సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి అని, సమాజంలోని దురాచారాలు, మూఢ విశ్వాసాలపై పోరాడిన విప్లవ యోధుడని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. స్త్రీ అభ్యున్నతికి, మహిళా విద్యకు విశేష కృషి చేశారన్నారు. అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడు వీరేశలింగం పంతులన్నారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాజమండ్రిలో 1848 ఏప్రిల్ 16న జన్మించిన కందుకూరి వీరేశలింగం గొప్ప సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. స్త్రీ విద్యకు అధిక ప్రాధాన్యమిచ్చారని, బాలికలకు పాఠశాలను ప్రారంభించారని తెలిపారు.

అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడుతూ, అణగారిన పిల్లలను అగ్రవర్ణాల పిల్లలతో కలిపి ఉచితంగా విద్యాబోధన చేసేవారన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడుతూ, వితంతు పునర్వివాహాలను జరిపించారన్నారు.

తెలుగు సాహిత్యానికి కందుకూరి వీరేశలింగం పంతులు ఎనలేని సేవ చేశారని మంత్రి కొనియాడారు. యువజన సంఘాల స్థాపన కూడా వీరేశలింగం తోనే మొదలయిందన్నారు. సమాజ సేవ కోసం హితకారిణి అనే ధర్మ సంస్థను స్థాపించి, తన యావదాస్తిని ఆ సంస్థకు రాసిచ్చారన్నారు. కందుకూరి వీరేశలింగం పంతులు 130 కి పైగా గ్రంథాలు రాశారన్నారు. వాటిలో రాజశేఖర చరిత్ర , సత్యరాజా పూర్వ దేశయాత్రలు ఎంతో ముఖ్యమైనవన్నారు. తెలుగు జాతి నవయుగ వైతాళికుడిగా కందూరి వీరేశలింగం పంతులు పేరుగాంచారన్నారు. కందుకూరి ఆశయ సాధనే లక్ష్యంగా అందరమూ కృషి చేద్దామన్నారు. నేటి యువతకు కందుకూరి వీరేశలింగం పంతులు మార్గదర్శులని, ఆయన ఆశయాలే వారికి లక్ష్యం కావాలని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

# సీమలో రైలు మార్గం పనులు

## - తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్లు దారిమళ్లింపు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 16,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, గుంతకల్లు/గుత్తి-ధర్మవరం సెక్షన్‌లో జరుగుతున్న రెండో దశ భద్రత,సాంకేతిక పనుల కారణంగా రాయలసీమ మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే అనేక రైలు సర్వీసులను దారిమళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ముంబై నుంచి తిరువనంతపురంకు మే 4,11న బయలుదేరే నెంబర్ 16331త్రివేంద్రం ఎక్స్‌ప్రెస్‌ను తిరువనంతపురం నుంచి ముంబైకు మే 10న బయలుదేరే నెంబర్ 16332ముంబై ఎక్స్‌ప్రెస్‌లను గుత్తి,రేణిగుంటల మీదుగా మళ్లించారు. మే 9,16తేదీల్లో తిరుపతి నుంచి అకోల, మే 4,11తేదీల్లో అకోల నుంచి తిరుపతిలకు బయలుదేరే నెంబర్ 07605/06ఎక్స్‌ప్రెస్‌లను రేణిగుంట,గుత్తి మీదుగా, మే 6,9,13,16తేదీల్లో సికింద్రాబాద్ నుంచి తిరుపతికి బయలుదేరే, మే 5,9,12,16తేదీల్లో తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు బయలుదేరే నెంబర్ 12770/69సెవెన్ హిల్స్ ఎక్స్‌ప్రెస్‌లను, మే 8,11,15తేదీల్లో తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు, మే 7,10,14తేదీల్లో బయలుదేరే నెంబర్ 12731/32 పద్మావతి ఎక్స్‌ప్రెస్‌లను గుత్తి,రేణిగుంటల మీదుగా మళ్లించారు. మే 5,12తేదీల్లో కాచిగూడ నుంచి మధురైకు బయలుదేరే, మే 7,14 తేదీల్లో మధురై నుంచి కాచిగూడకు బయలుదేరే నెంబర్ 07191/92ఎక్స్‌ప్రెస్‌లను గుత్తి,రేణిగుంట, తిరుపతి,పాకాల మీదుగా,మే 6,7,8,10,13,14,15తేదీల్లో ముంబై నుంచి నాగర్ కోయిల్‌కు బయలుదేరే నెంబర్ 16339ఎక్స్‌ప్రెస్‌ను గుంతకల్లు, గుత్తి,రేణిగుంట,తిరుపతి,పాకాల మీదుగా, మే 5,6,7,9,12, 13,14,16 తేదీల్లో నాగర్ కోయిల్ నుంచి ముంబైకు బయలుదేరే నెంబర్ 16340 ఎక్స్‌ప్రెస్‌ను తిరుపతి,రేణిగుంట,గుత్తి మీదుగా, మే 10,17తేదీల్లో కాచిగూడ నుంచి మధురైకు బయలుదేరే, మే 4,11తేదీల్లో మధురై చేరుతుంది.

### మహిళల గ్రాండ్‌ప్రిక్స్‌లో..
# రెండో రోజూ దివ్య విజయ పరంపర



**న్యూఢిల్లీ:** పూణేలో జరిగిన ఎఫ్ఐడిఇ మహిళల గ్రాండ్ ప్రిక్స్‌లో రెండో రోజు ఐఎం దివ్య దేశ్‌ముఖ్ తన విజయ పరంపరను కొనసాగించింది. దివ్య మరియు చైనాకు చెందిన ఝు జైనర్ మాత్రమే నిర్ణయాత్మక మ్యాచ్‌లకు అర్హత సాధించారు. ఐదు ఆటల్లో మూడు డ్రాగా ముగిశాయి. గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక తమ ప్రత్యర్థులతో ఆడిన మ్యాచ్‌లో డ్రాగా ముగించారు. ఇటీవల ప్రపంచ ర్యాపిడ్ ఛాంపియన్‌గా నిలిచిన హంపి, జార్జియా గ్రాండ్ మాస్టర్ మెలియా సలోమ్‌ను ఓడించగా, హారిక ఐఎమ్ అలీనా కాష్లిన్స్కయాతో డ్రాగా ముగించారు. తెల్ల పావులతో ఆడుతున్న దివ్య, గ్రాండ్ మాస్టర్ వైశాలి రమేష్ బాబుపై విజయం సాధించడానికి కేవలం 26 ఎత్తుగడలు మాత్రమే అవసరం అయింది. మొత్తం భారతదేశ పోటీలో, దివ్య దూకుడుగా ఆడింది. 17వ మూవ్ నుండి 22వ మూవ్ వరకు వైశాలిపై ఒత్తిడి తెచ్చింది. డబ్ల్యూజిపి సిరీస్‌లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన వారు ఎఫ్ఐడిఇ ఉమెన్ క్యాండిడేట్స్ టోర్నమెంట్ 2026కి చేరుకుంటారు. ఇప్పటివరకు, రష్యాకు చెందిన అలెగ్జాండ్రా గోరియాచ్కినా 308 పాయింట్లతో గ్రాండ్ ప్రిక్స్ స్టాండింగ్స్‌లో అగ్రస్థానంలో ఉంది. పోటీలో ఉన్న భారతీయులలో, హంపి మహిళల గ్రాండ్ ప్రిక్స్ స్టాండింగ్స్‌లో రెండు ఈవెంట్ల నుండి 161 పాయింట్లతో ఆరో స్థానంలో ఉంది. హారిక (12వ స్థానం), దివ్య (14వ స్థానం) మరియు వైశాలి (18వ స్థానం) కూడా తమ ర్యాంకింగ్‌ను మెరుగుపరచుకోవడానికి పాయింట్లు సేకరించాలని చూస్తున్నారు.

### ఆస్ట్రేలియా పర్యటనకు భారత్ హాకీ
# అమ్మాయిల టీమ్ ఖరారు




**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాలో పర్యటించేందుకు గాను భారత్ మహిళల హాకీ జట్టు ఖరారైంది. ఈ నెల 21 నుండి జరగనున్న ఈ మ్యాచ్‌కు 26 మంది సభ్యులతో కూడిన భారత్ బృందానికి సలీమా టెటె కెప్టెన్‌గా వ్యవహరించనుంది. ఈ జట్టులో తొలిసారి కొత్తగా ఐదుగురు ఆటగాళ్లకు చోటు దొరికింది. వీరిలో జ్యోతి సింగ్, సుజాత కుజుర్, అజ్మీనా కుజుర్, పూజా యాదవ్, మమిమా టెటె తొలిసారి భారత్ సీనియర్ హాకీ జట్టులోకి వచ్చారు.. బన్సారీ సోలంకి, అంజన డుంగేడుంగ్, లాల్ థంట్లాంగే, సాక్షి శుట్ల, ఖైదెమ్ షిలీమ్ చాను, దీపి మోనికా టొప్పో, సోనమ్‌లను స్టాండ్ బై ప్లేయర్లుగా ఎంపికయ్యారు. ఈ నెల 21 నుండి మే 4వ తేదీ వరకూ జరిగే ఈ టోర్నమెంట్‌లో భారత్ జట్టు ఐదు మ్యాచ్‌లు ఆడనుంది. ఇక భారత్ మహిళల హాకీ జట్టులో సలీమా టెటె (కెప్టెన్), సవితా పూనియా, బిచ్చూ దేది ఖరబమ్ (గోల్ కీపర్లు), జ్యోతి సింగ్, ఇషికా చౌదరి, సుశీలా చాను, సుజాత కుజుర్, సుమన్ దేవి తోడమ్, జ్యోతి, అజ్మీరా కుజుర్, సాక్షి రాణా (డిఫెండర్లు), వైష్ణవి ఫాలేక, నేహా, షర్మిలా దేవి, మనీషా చౌహాన్ సునెలిటా టొప్పో, మహిమా టెటె, పూజా యాదవ్, లాల్‌రెమ్‌నియామి (మిడ్ ఫీల్డర్లు), నవ్‌నీత్ కౌర్, దీపికి, రుతుజా పిసాల్, ముంతాజ్ ఖాన్, బల్జీత్ కౌర్, దీపిక సొరెంగ్, బ్యూటీ డుంగ్‌డుంగ్‌లు ఉన్నారు.

### కెరీర్ బెస్ట్ ర్యాంక్‌కు
# క్రాస్టో-కపిల జోడీ
## పడిపోయిన సింధు, లక్ష్యసేన్

**న్యూఢిల్లీ:** బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ ర్యాంకింగ్స్‌లో భారత్ మిక్స్‌డ్ డబుల్స్ జోడీ బెస్ట్ ర్యాంకుకు దూసుకొచ్చింది. ఫెడరేషన్ విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో తనీషా క్రాస్టో-ధ్రువ్ కపిల జంట కెరీర్‌లో అత్యుత్తమ 17వ స్థానానికి ఎగబాకింది. గత వారం జరిగిన 2025 బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో క్రాస్టో మరియు కపిల క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్న తర్వాత ఈ పరిణామం జరిగింది. దీంతో ఈ జంట తమ స్థానాన్ని ఒక స్థానం మెరుగు పరుచుకుని ఇప్పుడు 13 టోర్నమెంట్లలో 46,229 పాయింట్లతో ఉన్నారు. మరోవైపు గాయాల కారణంగా బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్‌కు దూరమైన భారత మహిళల డబుల్స్ జోడీ ట్రీసా జాలీ-గాయత్రి గోపీచంద్, పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి తాజా ర్యాంకింగ్స్‌లో ఒక స్థానం పడిపోయారు. ట్రీసా-గాయత్రి ప్రపంచంలో 10వ స్థానంలో ఉండగా, సాత్విక్-చిరాగ్ ఇప్పుడు 11వ స్థానంలో ఉన్నారు. ఇక సింగిల్స్‌లో టాప్ 10లో భారత్ ప్లేయర్లు ఎవరూ లేకపోవడంతో, ప్రపంచంలో టాప్ 10లో స్థానం సంపాదించిన ఏకైక షట్లర్లుగా ట్రీసా-గాయత్రి జోడీ రికార్డు సాధించారు. నిజానికి, మొదటిసారి భారతదేశంలో అత్యధిక ర్యాంక్ పొందిన ముగ్గురు షట్లర్లు డబుల్స్‌లోనే ఉన్నారు. కాగా దేశం నుండి అత్యధిక ర్యాంక్ పొందిన సింగిల్స్ షట్లర్లు లక్ష్య సేన్ మరియు పివి సింధు, ఇద్దరూ పురుషులు మరియు మహిళల విభాగాలలో వరుసగా 18వ స్థానంలో ఉన్నారు. 2025 బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో సేన్ మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించడంతో రెండు స్థానాలు పడిపోయగా, రెండవ రౌండ్‌కు చేరుకున్న తర్వాత సింధు ఒక స్థానాన్ని వదులుకుంది. హెచ్ఎస్ ప్రణయ్ కూడా ఒక స్థానం దిగజారి ఇప్పుడు పురుషుల సింగిల్స్‌లో ప్రపంచ ర్యాంక్ 30లో ఉన్నాడు. అయితే యువ ప్రియాంషు రాజవత్ మరియు కిరణ్ జార్జ్ పురుషుల సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో సానుకూల పురోగతి సాధించారు. రాజావత్ రెండు స్థానాలు ఎగబాకి 36వ స్థానంలో ఉండగా, కిరణ్ ఒక స్థానం మెరుగుపరుచుకుని ఇప్పుడు 35వ స్థానంలో ఉన్నాడు.






# మారిన ఆట
## రికార్డులు తారుమారు
### ఐపిఎల్‌లో టాపర్స్ ఛేంజింగ్

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 18 సీజన్ రసవత్తరంగా సాగుతోంది. ఎవరూ ఊహించని జట్లు ఈ సీజన్‌లో దూసుకుపోతున్నాయి. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ ఐదు స్లార్లు ట్రోఫీ నెగ్గిన టీమ్స్ మాత్రం ఐపీఎల్ టేబుల్‌లో చివరికి చేరాయి. అయితే తాజాగా జరిగిన మ్యాచ్‌తో ఐపీఎల్ టాపర్స్ లిస్ట్‌లో పెనుమార్పులు వచ్చాయి. ఐపీఎల్ 2025లో నిన్నటి వరకు జరిగిన మ్యాచ్‌ల ప్రకారం చూసుకుంటే అత్యధిక వికెట్లు తీసిన జాబితాలో కొత్త ప్లేయర్స్ వచ్చి చేరారు. దీంతో పాటు ఎక్కువ పరుగులు, ఎక్కువ సిక్సర్స్, ఫోర్స్ కొట్టిన వారి జాబితాలో కూడా మార్పులు వచ్చాయి. అటువంటి వాటిలో ఐపీఎల్ 2025లో ఎక్కువ రన్స్ చేసిన వారి జాబితాలో ప్రస్తుతం లక్నో ప్లేయర్ నికోలస్ పూరన్ టాప్ రన్ స్కోరర్‌గా ఉన్నారు. 6 మ్యాచ్‌లలో 349 రన్స్, 215.43 స్ట్రైక్ రేట్‌లో టాప్‌లో ఉన్నాడు. అతని స్థిరమైన బ్యాటింగ్, కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 36 బంతుల్లో 87 చేసి నాటౌట్‌గా నిలవడం అతన్ని ఆరెంజ్ క్యాప్ రేసులో ముందంజలో ఉంచింది. ఇక 329 పరుగులతో గుజరాత్ టైటాన్స్ ప్లేయర్ సాయి సుదర్శన్ రెండో ప్లేస్‌లో ఉన్నాడు. ఇక 265 పరుగులతో లక్నో ప్లేయర్ మిచెల్‌మార్ష్ 3వ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. ఆ తర్వాతి ర్యాంకుల్లో సన్‌రైజర్స్ ప్లేయర్ హెడ్ ఉండగా, తాజా మ్యాచ్‌లో పంజాబ్‌పై 40 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేయర్ అభిషేక్ శర్మ రన్‌స్కోరర్స్ లిస్ట్‌లో పైకి దూసుకొచ్చాడు. ఇక ఈ సీజన్‌లో అత్యధిక వికెట్లు తీసిన వారి జీబితా చూసుకుంటే ఐపీఎల్ పాయింట్ల పట్టికలో లాస్ట్ ప్లేస్‌లో ఉన్న చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్ నూర్ అహ్మద్ ఎక్కువ వికెట్లు తీసిన జాబితాలో మాత్రం ముందున్నాడు. ఈ సీజన్‌లో ఆడిన ఆరు మ్యాచుల్లో 12 వికెట్లు తీసిన నూర్ అహ్మద్ టాప్ ప్లేస్‌లోకి వచ్చాడు. తర్వాత 11 వికెట్లతో లక్నో ప్లేయర్ శార్దూల్ ఠాకూర్ రెండో ప్లేస్‌లో ఉండగా, 10 వికెట్లతో గుజరాత్ ప్లేయర్ ప్రదీప్ కృష్ణ 3వ స్థానంలో ఉన్నాడు. కాగా ఈ సీజన్‌లో అత్యధిక సిక్సర్ కొట్టిన జాబితాను చూసుకుంటే ఇందులోనూ టాప్ స్కోరర్ నికోలస్ పూరన్ ఏ టాప్‌లో ఉన్నాడు. ఈ సీజన్ మొత్తం పూరన్ 31 సిక్సర్లు కొట్టాడు. ఇక రెండో ప్లేస్‌లో పంజాబ్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ ఉన్నాడు.

ఇతను ఈ సీజన్ మొత్తంలో ఇప్పటి వరకు 20 సిక్సర్స్ కొట్టాడు. ఆ తర్వాత స్థానంలో 15 సిక్సర్లతో లక్నో ప్లేయర్ మిచెల్ మార్ష్ ఉన్నాడు. ఇక ఐపీఎల్ 2025లో ఎక్కువ బౌండరీలు కొట్టిన వారి జాబితా చూసుకుంటే. ఈ కేటగిరీలో గుజరాత్ ప్లేయర్ సాయి సుదర్శన్ టాప్‌లో ఉన్నారు. ఇతను ఈ సీజన్ మొత్తంలో 31 బౌండరీలు కొట్టాడు. ఆ తర్వాత 30 బౌండరీలతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు చెందిన ట్రావిస్ హెడ్ రెండో ప్లేస్ లో ఉన్నాడు. ఇక 28 బౌండరీలతో లక్నో ప్లేయర్ మిచెల్ మార్ష్ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.

### వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయింగ్‌లో..
# బంగ్లా హ్యాట్రిక్ విజయం
## 34 పరుగుల తేడాతో స్కాట్లాండ్ ఓటమి

**న్యూఢిల్లీ:** మహిళల వన్డే ప్రపంచ కప్ క్వాలిఫయింగ్ టోర్నమెంట్‌లో బంగ్లాదేశ్ జట్టు హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసింది. లాహోర్‌లో స్కాట్లాండ్‌తో జరిగిన పోరులో బంగ్లాదేశ్ 34 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బంగ్లాదేశ్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 276 పరుగులు చేసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, కెప్టెన్ నిగార్ సుల్తానా 59 బంతుల్లో 83 పరుగులు, 11 ఫోర్లతో అజేయ అర్థ శతకం చేసి



ఆకట్టుకుంది. ఇక మిగిలిన బ్యాటర్లు ఫర్జాన 57 పరుగులు, 6 ఫోర్లు, షర్మిన్ అక్తర్ 57 పరుగులు, 7 ఫోర్లు కొట్టి హాఫ్ సెంచరీలతో పరుగుల వరద పారించారు. స్కాట్లాండ్ బౌలర్లలో క్యాథరిన్ బ్రైస్ 2 వికెట్లు పడగొట్టింది. అనంతరం 277 పరుగుల లక్ష్య ఛేదనలో స్కాట్లాండ్ మహిళల జట్టు పట్టుదలతో పోరాట పటిమను ప్రదర్శించింది. అయినా ఓటమి తప్పలేదు. స్కాట్లాండ్ మహిళల జట్టు 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 242 పరుగులకే పరిమితమై ఆటను ముగించింది. ప్రియనాజ్ 63 బంతుల్లో 61 పరుగులు, 7 ఫోర్లు, రాచెల్ 73 బంతుల్లో 61 పరుగులు, 5 ఫోర్లతో నాటౌట్‌గా రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో నహిదా 4 వికెట్లు, జన్నతుల్ 2 వికెట్లు తీశారు. కాగా.ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన బంగ్లాదేశ్ 6 పాయింట్లతో పట్టిక అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇదే టోర్నమెంట్‌కు సంబంధించి జరిగిన మరో మ్యాచ్‌లో ఐర్లాండ్ 46 పరుగుల తేడాతో థాయ్‌లాండ్ జట్టుపై గెలుపొందింది.

# వాణిజ్యం

# చైనాపై 245% అమెరికా సుంకాలు!



**వాషింగ్టన్, ఏప్రిల్ 16:** అమెరికా-చైనా మధ్య వాణిజ్యపరంగా తీవ్రస్థాయి ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ తరుణంలో చైనాకు చెందిన కొన్ని ఉత్పత్తులపై యూఎస్ సుంకాలను 245 శాతం పెంచే అవకాశాలున్నట్లు వార్తలు వస్తున్నాయి. చైనా ప్రతీకార చర్యల ఫలితంగా ఆ దేశ ఉత్పత్తులు ఆ స్థాయి వరకు సుంకాన్ని ఎదుర్కో వచ్చని వైట్ హౌస్ ఫ్యాక్ట్ షీట్‌ను ఉటంకించాయి. అయితే ఇంత భారీగా టారిఫ్‌ల పెంపు ఉన్నప్పుడు ట్రంప్ మీడియా ఎదుట ప్రకటన చేస్తుంటారు. అయితే ఈసారి అలాంటి హడావుడి ఏదీ కనిపించ లేదు. అమెరికా 145 శాతం నుంచి 245 శాతానికి నిజంగానే సుంకాలు పెంచిందా లేక టైపింగ్ తప్పిదమా..? పలువురు నెటిజన్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తాజాగా వస్తోన్న వార్తలపై డ్రాగన్ స్పందించింది. అసలు సుంకాలు ఎంత అనే విషయాన్ని అమెరికానే అడగాలని విదేశాంగ శాఖ కౌంటర్ ఇచ్చింది. వాణిజ్య యుద్ధంలో విజేతలు ఉండరు. మా దేశం ఇలాంటి యుద్ధాలు చేయాలని కోరుకోవడం లేదు. అలాగే వాటికి భయపడటం లేదు అని తేల్చిచెప్పింది. ఇప్పటికే అమెరికా నుంచి దిగుమతి అవుతోన్న ఉత్పత్తులపై చైనా 125 శాతం సుంకం విధించిన సంగతి తెలిసిందే. ఇకనుంచి యూఎస్ వేసే టారిఫ్‌లను తాము పట్టించుకోబోమని స్పష్టం చేసిన విషయం విదితమే. ఇదంతా ఒకనంబర్ గేమ్‌గా అభి వర్ణించిన చైనా.. ఈ తతంగమంతాఆచరణాత్మక ప్రాముఖ్యత లేనిదని, దీర్ఘకాలంలో రెండు దేశాలపైనా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని చెప్పింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 16:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలతో ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన మన సూచీలు.. తర్వాత రాణించాయి. బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీలను ముందుకు నడిపించాయి. దేశీయంగా రిటైల్ ద్రవ్యోల్బణం ఆరేళ్ల కనిష్ఠానికి చేరడంతో మున్ముందు ఆర్‌బీఐ రెపో రేటును మరింత తగ్గించొచ్చన్న అంచనాలు బ్యాంక్ స్టాక్స్ రాణించడానికి కారణమయ్యాయి. మరో వైపు అమెరికా-చైనా వాణిజ్యంపై అనిశ్చితి నెలకొనడంతో ఇతర ఆసియా మార్కెట్లు మాత్రం నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 76,996.78 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై, తర్వాత ఫ్లాట్‌గానే కదలాడింది. ఇంట్రాడేలో 77,110.23 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచి, చివరికి 309.40 పాయింట్ల లాభంతో 7,044.29 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 119.05 పాయింట్ల లాభంలో 23,447.60 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.67గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, యాక్సిస్



బ్యాంక్, అదానీ పోర్ట్స్, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్ టెల్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. మారుతీ సుజుకీ, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, ఎల్అండ్‌టీ, ఎన్టీపీసీ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ధర మరింత పెరిగింది. ఔన్సు 3,300 ఔన్సు డాలర్లు దాటి 3,317 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## బోయింగ్‌పై చైనా నిర్ణయం భారత్‌కు మేలు?

**ముంబై, ఏప్రిల్ 16:** బోయింగ్ విమానాల డెలివరీలను స్వీకరించకూడదంటూ తమ దేశ సంస్థలను చైనా ఆదేశించడం భారత్‌కు కలిసొచ్చేలా ఉంది. ఇప్పటికే పంపిణీ వ్యవస్థల్లోని ఇబ్బందుల వల్ల భారత్‌లోని వైమానిక రంగ సంస్థలు విమానాల కొరతతో ఇబ్బందిపడుతున్న వేళ.. బీజింగ్ నిర్ణయం సరికొత్త ఆశలు రేపుతోంది. ప్రస్తుతం చైనా సంస్థలు 100 బోయింగ్ బీ737 మ్యాక్స్ విమానాల డెలివరీల కోసం ఎదురుచూస్తున్నాయి. ఇదే మోడల్‌ను భారత్‌కు చెందిన ఎయిర్ ఇండియా, ఆకాశ్ ఎయిర్ సంస్థలు ఇప్పటికే ఆర్డర్లు ఇచ్చాయి. వీటితోపాటు 11 బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్లను కూడా ఎయిర్ ఇండియా ఇప్పటికే ఆర్డర్ పెట్టింది. ఈ నేపథ్యంలో చైనాకు డెలివరీకి సిద్ధమైన వాటిల్లో కొన్ని విమానాలు భారత్‌లోని కస్టమర్లకు మళ్లించవచ్చని వైమానిక రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గతేడాది కూడా బోయింగ్ విషయంలో ఇలానే జరిగింది. ఒకరికని తయారుచేసిన రెండు విమానాలను చివరికి ఎయిర్ ఇండియా, ఆకాశ్‌లకు డెలివరీ చేయాల్సి వచ్చిందన్నారు. ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ సంస్థ మొత్తం గతేడాది 25బోయింగ్ 737 మ్యాక్స్ విమానాలను కొనుగోలు చేసింది. మరో 25 విమానాల కోసం షెడ్యూల్ చేసింది. తాజాగా అమెరికాచైనా ట్రేడ్ వార్ నేపథ్యంలో అదనపు డెలివరీలను భారతీయ సంస్థలు పొందే అవకాశం ఉంది. ఇక ఇప్పటికే చైనా కోసం మ్యాక్స్ విమానాలను ఉత్పత్తి చేసేందుకు సియాటెల్‌లో అసెంబ్లీ యూనిట్‌లో ఏర్పాటుచేసిన అదనపు సామర్థ్యం మొత్తం నిరుపయోగంగా మిగిలిపోనుంది. ఈ నేపథ్యంలో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ్ సంస్థలు చైనా కోసం తయారుచేసిన విమానాలను, ఈ సంస్థలు ప్రత్యేకంగా ఆర్డర్ చేసిన లోహ విహంగాలను అందు కోనున్నాయి. మరోవైపు బోయింగ్‌కు ప్రత్యర్థి అయిన ఎయిర్‌బస్ సంస్థ రెండు అసెంబ్లింగ్ లైన్లను నిర్వహిస్తోంది. వీటిల్లో ఏ320 రకాలను నిర్మిస్తోంది. ఈ నేపథ్యంలో తమకు విమానాల డెలివరీలను పెంచాలని బీజింగ్ ఈ సంస్థను కోరనుంది. ఇంతకాలం బోయింగ్ విమానాల డెలివరీల్లో జాప్యం ఆకాశ్ ఎయిర్‌పై ప్రతికూల ప్రభావం చూపిస్తోంది. ఆ సంస్థ ప్రస్తుతం, తమ సమీప భవిష్యత్తు అవసరాలకు మించి పైలట్లను నియమించుకొంది. దీంతో కొంత మేరకు సిబ్బందికి పని లేకుండా పోతోంది. ఇక ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ్ సంస్థలకు అదనపు విమానాలను కొనుగోలు చేయగల ఆర్థిక సామర్థ్యం ఉంది.




## లగ్జరీ బ్రాండ్ల మోసాన్ని బయటపెట్టిన చైనీయులు..

**చైనా, ఏప్రిల్ 16:** ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం రోజు రోజుకీ తారాస్థాయికి చేరుతోంది. ఒక దేశంపై మరో దేశం భారీగా సుంకాలు విధించుకుంటూ తగ్గేదేలే అంటున్నాయి. అయితే తయారీ రంగానికి పెద్దన్నగా ఉన్న చైనా నుంచి అమెరికన్లకు పెద్ద ఎత్తున వస్తువులు ఎగుమతి అవుతాయి. ఈ క్రమంలో సోషల్ మీడియాలో అమెరికా బ్రాండ్లపై చైనా జోరుగా ట్రోల్స్ చేస్తోంది. ప్రస్తుతం ఈ ట్రోల్స్ నెట్టింట విపరీతంగా వైరల్ అవుతోన్నాయి. టారిఫ్‌లు పెంచడంతో ధరలు కూడా భారీగా పెరుగుతాయి. తక్కువ ధరకు లభించే వస్తువు కూడా రెట్టింపు ధర చెల్లించి కొనాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ నేపథ్యంలోనే చైనీయులు అమెరికన్ బ్రాండ్ల ధరల అసలు మతలబుని బయటపెడుతున్నారు. చైనాలో తక్కువ ధరకే లగ్జరీ వస్తువులు తయారవుతున్నాయని, కానీ అమెరికాలో అవే వస్తువులు ఖరీదైన ధరలకు అమ్ముడవుతున్నాయని వెల్లడిస్తున్నారు. ఉదాహరణకు వెయ్యి డాలర్ల విలువైన వస్తువు అమెరికాలో 38వేల డాలర్లకు అమ్ముడవుతోందని పేర్కొన్నారు. ఈ విషయంపై చైనీయులు పలు విడియోలు రూపొందించారు. అలాగే ట్రంప్ నినాదం 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్'ని వ్యంగ్యంగా చూపిస్తూ విడియోలు చేస్తున్నారు.




## ఎన్‌సిఎస్ పోర్టల్‌తో స్విగ్గీ జోడి..

**ముంబై, ఏప్రిల్ 16:** దేశంలోనే అతి పెద్ద ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫాంలలో ఒకటైన స్విగ్గీతో కేంద్రకార్మిక, ఉపాధిమంత్రిత్వ శాఖ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యాల ద్వారా ఉపాధి అవకాశాలను బలోపేతం చేసే విస్తృత చొరవలో భాగంగా ఈ అవగాహనా ఒప్పందం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా 500కి పైగా నగరాల్లో స్విగ్గీ సేవలు అందిస్తుంది. పలు రంగాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధిని సృష్టించడంలో స్విగ్గీ కీలక పాత్ర పోషిస్తోంది. దాదాపు 5 కోట్ల ఉద్యోగాలు ఈ ప్లాట్‌ఫామ్ అందిస్తుంది. లేబర్ మార్కెట్‌లో డిమాండ్, సరఫరా మధ్య అంతరాన్ని తగ్గించడానికి మంత్రిత్వ శాఖ ప్రైవేట్ ఏజెన్సీలతో కుదుర్చు కుంటున్న ఒప్పందాల శ్రేణిలో భాగంగా ఈ అవగాహన ఒప్పందం చేసుకుంది. దీనిపై కేంద్ర కార్మిక, పర్యావరణ మంత్రి మన్సుఖ్ మాండవీయ మాట్లాడుతూ, నేషనల్ కెరీర్ సర్వీస్ పోర్టల్ ఉద్యోగార్థులకు సింగిల్‌విండో వ్యవస్థగా అభివృద్ధి చెందుతోంది. ప్రస్తుతం శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న 31 కోట్లకుపైగా వ్యక్తుల డేటా ఇందులో ఉంది. కంపెనీల యజమానులు బాహ్యంగా ఉద్యోగ ప్రకటనలు చేయాల్సిన అవసరం లేకుండా లేబర్ కోసం ఇందులో నేరుగా ఎంపికలు చేసుకునే వెసులుబాటు కల్పిస్తుంది. ఎన్‌సిఎస్ పోర్టల్ నియామక ప్రక్రియను క్రమబద్ధీకరిస్తుంది. నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలకు సమగ్ర వేదికగా పనిచేస్తుందని మంత్రి మాండవీయ పేర్కొన్నారు. ఆయా కంపెనీల యజమానులు ఎన్‌సిఎల్ పోర్టల్‌ను యాక్సెస్ చేయవచ్చు. తద్వారా వారికి అవసరమైన అర్హతకలిగిన అభ్యర్థులను తక్షణమే గుర్తించడానికి అవకాశంఉంటుంది. ఇది దేశంలో ఉద్యోగ ఎంపికలు, నియామకాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకువస్తుందని ఆయన అన్నారు. రాబోయే రెండు మూడు సంవత్సరాలలో స్విగ్గీ ఒక్కటే 10నుంచి 12లక్షల కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుందని అంచనా వేశారు. ఇలాంటి అవగాహన ఒప్పందాలపై సంతకం చేయడానికి మరిన్ని సంస్థలు సిద్ధంగా ఉన్నాయన్నారు. దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఎన్‌సిఎస్‌పోర్టల్ ప్రముఖ వేదికగా మారుతుందని, లక్షలాదిమంది యువతకు ఉపాధిని అందిస్తూనే యజమానులు తమ శ్రామికశక్తి అవసరాలను తీర్చడంలో ఈ పోర్టల్ సహాయపడుతుందని మంత్రి మాండవీయ తెలిపారు.




## 'ఎక్స్'కు పోటీగా ఓపెన్‌ఏఐ సోషల్ మీడియా..

**వాషింగ్టన్, ఏప్రిల్ 16:** చాట్‌జీపీటీ మాతృ సంస్థ ఓపెన్‌ఏఐ త్వరలో సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌ను తీసుకురావాలని చూస్తోంది. ఎక్స్ లాంటి సామాజిక మాధ్యమ వేదికను పరిచయం చేయాలని చూస్తోందని సమాచారం. దీనికోసం ఇప్పటికే కసరత్తులు మొదలయ్యాయి. సంబంధిత వ్యక్తులు ఈ విషయాన్ని వెల్లడించినట్లు పలు మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఓపెన్‌ఏఐ కొత్త సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్ ఇంకా అభివృద్ధి దశలోనే ఉందని తెలుస్తోంది. కంపెనీ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ ఈ ప్రాజెక్ట్ కోసం బయటివ్యక్తుల నుంచి అభిప్రాయాల్ని ప్రైవేట్‌గా కోరుతున్నట్లు సమాచారం. అయితే ఈ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌ను స్వతంత్రంగా తీసుకొస్తారా? లేదా చాట్‌జీపీటీలో విలీనం చేస్తారా? అనే విషయం తెలియలేదు. శామ్ ఆల్ట్‌మన్, ఎలాన్ మస్క్‌ల మధ్య గత కొంతకాలంగా విభేదాలు ఉన్న సంగతి తెలిసిందే. లాభాపేక్ష లేని సంస్థను తీర్చిదిద్దుతామని చెప్పి మాట తప్పారంటూ శామ్ ఆల్ట్‌మన్‌పై విమర్శలు చేసిన మస్క్, ఈ వ్యవహారంలో దావా కూడా వేశారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌కు పోటీగా కొత్త వేదికను తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.